Estd 1938

ఆంధ్రప్రభ

www prabhanews com
Journalism first!

సంపుటి: 56 • సంచిక: 120 • గురువారం 10 ఆగస్టు 2017 • హైదరాబాద్ ✻ పేజీలు: 12+12 • వెల: 5.00 Published from: Hyderabad | Vijayawada | Guntur | Rajahmundry | Visakhapatnam | Tirupati | Karimnagar | Kurnool | Suryapet | Anantapur | Nellore | Nizamabad

నీటి పారుదల శాఖ
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము

శ్రీరాం సాగర్‌కు పునరుజ్జీవం
16 లక్షల ఎకరాలకు పచ్చని పంటల వరం





తెలంగాణ వర ప్రదాయిని అయిన శ్రీరాం సాగర్ ప్రాజెక్టును గత పాలకులు వట్టిపోయేలా చేశారు. చివరి ఆయకట్టు దాకా నీరందిన చరిత్ర లేనే లేదు. పంట పండింది లేదు. కడుపు నిండింది లేదు. ప్రాజెక్టు ఉండీ లేని సమానమైంది. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు దార్శనికతతో భవిష్యత్ అవసరాలు తీర్చే విధంగా శ్రీరాంసాగర్ కు తిరిగి పునరుజ్జీవనం ఇచ్చే సృజనాత్మక పథకానికి ఆకృతినిచ్చారు.

గౌరవ ముఖ్యమంత్రి

శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు

గారి చేతుల మీదుగా లక్షలాది మంది రైతుల ఆనందోత్సాహాల నడుమ...

నేడే శ్రీరాం సాగర్ ప్రాజెక్టు పునరుజ్జీవ పథకం శంఖుస్థాపన

స్థలం: ఎస్.ఆర్.ఎస్.పి., పోచంపాడు గ్రామం, నిజామాబాద్ జిల్లా
తేది: 10 ఆగస్టు 2017, **సమయం:** ఉదయం 11 గంటలు,
బహిరంగ సభ: మధ్యాహ్నం 12 గంటలు

ఎస్.ఆర్.ఎస్.పి. పునరుజ్జీవన పథకం

- ప్రధాన గోదావరిలో ఎగువ రాష్ట్రమైన మహారాష్ట్ర నుంచి ఒక్క చుక్క నీరు రాకున్నా సరే.. శ్రీరాం సాగర్ ప్రాజెక్టు, కాలువలు నిత్యం జలకళ ఉట్టిపడేలా రూ.2వేల కోట్లతో ఎస్.ఆర్.ఎస్.పి. పునరుజ్జీవం పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.
- ప్రాణహిత ద్వారా గోదావరికి వచ్చి చేరుతున్న నీటిని మేడిగడ్డ నుంచి తోడి రివర్స్ పంపింగ్ ద్వారా శ్రీరాం సాగర్ ప్రాజెక్టులోకి మళ్లిస్తారు. మేడిగడ్డ నుంచి గోదావరి నీటిని ఎల్లంపల్లి, ఎస్.ఆర్.ఎస్.పి. వరద కాలువ, మిడ్ మానేరు, లోయర్ మానేరుకు తరలిస్తారు.
- వరదకాలువను జలాశయంగా మారుస్తారు. అన్ని కాలువల ప్రవాహ సామర్థ్యాన్ని పెంచుతారు. ఎస్.ఆర్.ఎస్.పి. కాలువల్లో నిరంతరం నీరు పారేలా, అన్ని చెరువులను నింపేలా పథకం.

గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారితో
నీటి పారుదల శాఖామాత్యులు, శ్రీ తన్నీరు హరీష్‌రావు గారు



గోదావరి, కృష్ణా పరీవాహక ప్రాంతంలో ప్రతీ నీటి బొట్టును ఒడిసిపట్టి తెలంగాణ నేలను తడిపేలా ప్రభుత్వం అనేక ప్రాజెక్టులను నిర్మిస్తున్నది. గత పాలకులు తెలంగాణను వంచిస్తూ లోపభూయిష్టంగా చేసిన డిజైన్లను మార్చి తెలంగాణ అవసరాలకు తగినట్టు రీ డిజైన్ చేసిండు మన ముఖ్యమంత్రి కేసీఆర్.

మిషన్ కాకతీయతో మారిన పల్లె వాతావరణం

సమైక్య పాలనలో శిథిలమైన 46వేల చెరువులను పునరుద్ధరించే కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా జోరుగా సాగుతున్నది. చెరువుల్లో నీటి నిల్వ సామర్థ్యం పెరగడంతో రాష్ట్ర వ్యాప్తంగా భూగర్భజలమట్టం పెరిగింది. పూడిక మట్టి పోసుకోవడంతో పొలాల్లో భూసారం పెరిగింది. చెరువుల్లో జలకళ ఉట్టి పడడంతో పల్లెల వాతావరణమే మారిపోయింది. చేపల పెంపకానికీ ఉపయోగపడింది. రెండు దశల్లో అమలు అయిన మిషన్ కాకతీయ ఫలితంగా గత ఖరీఫ్, రబీ పంట కాలంలో రికార్డు స్థాయిలో చెరువుల కింద 15 లక్షల ఎకరాలకు సాగు నీరు అందింది.

తీరుతున్నది మన రైతుల నీటి కల - తెలంగాణ నేలంతా ఇక అపూర్వ జలకళ

ఏడు జిల్లాలకు వర ప్రదాయిని కాళేశ్వరం ఎత్తిపోతల పథకం: పాత కరీంనగర్, వరంగల్,మెదక్, నల్గొండ, నిజామాబాద్, ఆదిలాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోని 18 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటు... శ్రీరాంసాగర్, నిజాంసాగర్, సింగూరు జలాశయాల కింద ఉన్న మరో 18 లక్షల ఎకరాలను స్థిరీకరించడం... దారి పొడుగున ఉన్న వందలాది గ్రామాలకు , హైదరాబాద్ నగరానికి మంచినీరు అందించే బృహత్తర ప్రాజెక్టు కాళేశ్వరం ఎత్తిపోతల పథకం. వచ్చే ఏడాది నుంచే కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి పంట పొలాలకు గోదావరి నీరు అందుతుంది.

వలసలు ఆపే కల్పతరువు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలు: మహబూబ్ నగర్, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల్లోని 12.30 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే పథకం.

శరవేగంగా పూర్తవుతున్న ఆన్ గోయింగ్ ప్రాజెక్టులు : పాలమూరు జిల్లాలోని కల్వకుర్తి, బీమా, నెట్టెంపాడు, కోయిల్ సాగర్ ఎత్తిపోతల పథకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి శరవేగంగా పూర్తి చేయడం వల్ల 8లక్షల ఎకరాలకు సాగునీరు అందించే వెసులుబాటు కలిగింది.

నల్గొండ ఫ్లోరైడ్ బాధలు తీర్చి బతుకునిచ్చే డిండి ఎత్తిపోతలు: పాత నల్గొండ జిల్లాలోని ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలైన దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాల్లో 3.41 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ప్రాజెక్టు.

ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేసే సీతారామ ప్రాజెక్టు : పాత ఖమ్మం జిల్లాలో 3.87 లక్షల ఎకరాలకు కొత్త ఆయకట్టుకు, 6.44 లక్షల ఎకరాల స్థిరీకరణకు ఉద్దేశించిన పథకం.

ఆదిలాబాద్ పొలాలకు ప్రాణం పోసే ప్రాణహిత ఎత్తిపోతల పథకం : ఆదిలాబాద్ జిల్లాలో రెండు లక్షల ఎకరాలకు ప్రాణహిత నది నుంచి సాగునీరు అందించే పథకం

తుపాకుల గూడెం బ్యారేజితో దేవాదులకు నిరంతర నీరు: గోదావరి నదిపై తుపాకుల గూడెం వద్ద బ్యారేజి నిర్మించడం వల్ల దేవాదుల ఎత్తిపోతల పథకం పరిధిలోని ఉమ్మడి వరంగల్ జిల్లాలో 6.5 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు

పాలేరు బతుకులు పండించే భక్త రామదాసు ఎత్తిపోతల పథకం : రికార్డు స్థాయిలో 11 నెలల్లోనే పూర్తయి కరువు పీడిత పాలేరు నియోజకవర్గంలో 59వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్న పథకం.

సాగునీటి రంగంలో మూడేళ్లలో సాధించిన మరిన్ని విజయాలు

• ఎస్.ఆర్.ఎస్.పి. స్టేజ్ 2 పనులు పూర్తి చేయడం ద్వారా 4 లక్షల ఎకరాలకు సాగునీరు • నాగార్జున సాగర్ లో లెవల్ కెనాల్ పనులు పూర్తి చేయడం ద్వారా 50 వేల ఎకరాలకు సాగునీరు • ఉదయ సముద్రం పనులు పూర్తి చేయడంతో లక్ష ఎకరాలకు సాగునీరు • దేవాదుల ప్రాజెక్టు పెండింగ్ పనులు పూర్తి చేయడం ద్వారా లక్షా 50 వేల ఎకరాలకు సాగునీరు • శ్రీపాద సాగర్-ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయడం ద్వారా 1.78 లక్షల ఎకరాలకు కొత్తగా సాగునీరు • కడెం పథకం కింద 30వేల ఎకరాలు, మంథని ఎత్తిపోతల పథకం కింద 7వేల ఎకరాలు స్థిరీకరణ. • లోయర్ పెన్ గంగ ద్వారా 37వేల ఎకరాలకు, చనాఖా-కొరాట బ్యారేజి నిర్మాణం ద్వారా 13,500 ఎకరాలకు సాగునీరు • సింగూరు ప్రాజెక్టు కాల్వల నిర్మాణం ద్వారా 40వేల ఎకరాలకు సాగునీరు • మధ్య తరహా నీటి పారుదల ప్రాజెక్టులైన నీల్వాయి, ర్యాలి వాగు, గొల్లవాగు, పెద్ద వాగు, కొమురంభీమ్, మత్తడి వాగు, గడ్డెన్న-సుద్దవాగు, కిన్నెరసాని కెనాల్, పాలెం వాగు, నిర్మాణాలు శరవేగంగా పూర్తి చేయడం ద్వారా దాదాపు లక్షా 50వేల ఎకరాలకు సాగునీరు అందే పరిస్థితులు ఏర్పడినాయి.

కోటికి పైగా ఎకరాలకు నిరంతరం సాగునీరు
ఇక ఏ రైతు కంట పొంగదు కన్నీరు

కృషీవలుడికి వరుణుడి తోడు!



ఎస్సారెస్పీ గెస్ట్ హౌస్‌లో సీఎం కేసీఆర్‌ను సన్మానిస్తున్న ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి వేణుగోపాలచారి.

(మొదటిపేజీ తరువాయి)

చేపట్టారు. తరాల క్రితం పూడుకుపోయిన చెరువుల్ని పునరుద్ధరిస్తున్నారు. కొత్తగా అనేక చెరువుల నిర్మాణం చేపట్టారు. రైతుకు రుణం కాకుండా పెట్టుబడి సాయం చేయాలని నిర్ణయించారు. తద్వారా తెలంగాణలోని ప్రతి అంగుళాన్ని సాగుపరిధిలోకి తేవాలని నిర్ణయించారు. వ్యవసాయానికి అనుబంధంగా పాడిపరిశ్రమను ప్రోత్సహిస్తున్నారు. మరోవైపు సముద్రంలేని తెలంగాణలో మత్స్యపరిశ్రమకు ఊతమిస్తున్నారు. అయితే గతేడాదిగా ప్రకృతి సహకరించకపోవడంతో ఆశించిన బంగారు తెలంగాణ నిర్మాణం సాధ్యంకాదంటూ విపక్షాలు విమర్శలు మొదలెట్టాయి. దీనిపై కేసీఆర్ ఏ విధంగానూ స్పందించలేదు. భగవత్ అనుగ్రహం కోసం ప్రయత్నించారు. యాగాలు, యజ్ఞాలు చేశారు. తెలంగాణను సస్యశ్యామలం చేయమంటూ ప్రార్థించారు. అదిప్పుడు ఫలితం చూపడం మొదలెట్టింది.

వాస్తవానికి తెలంగాణలో ఈసారి సాగు విస్తీర్ణం 30 నుంచి 35శాతం తగ్గిపోతుందని అంచనాలేశారు. అలాగే సాగు ప్రారంభం కూడా దాదాపు నెలరోజులు జాప్యమైంది. జులై నెలాఖరుకే శ్రీశైలంలోకి నికర జలాలు చేరాల్సింది. కానీ ఆగస్టు తొలివారం చివరకు కూడా ఈ అవకాశం కనిపించలేదు. పక్కనున్న కర్ణాటకలో కృష్ణానది పరిధిలోని జలాశయాలన్నీ నిండుకుండలా ఉన్నాయి. కానీ తెలంగాణలో మాత్రం ఇవి వెలవెల బోతున్నాయి. సుమారు 30లక్షల ఎకరాల విస్తీర్ణంలో సాగుకు అడ్డంకులు ఏర్పడ్డాయి. కృష్ణా, గోదావరి బేసిన్ నుంచి గతంతో పోలిస్తే 534టీఎంసీల నీటికొరత నెలకొంది. దీంతో ఈ సారి వ్యవసాయోత్పత్తులు అనూహ్యంగా తగ్గిపోతాయని ఇంతవరకు భయపడ్డారు. తెలంగాణలో 1.08కోట్ల ఎకరాలు సాగుకు వీలుగా ఉంది. ఇందులో 30లక్షల ఎకరాల్లో సాగు నిల్చిపోతే ఉత్పత్తిలో మూడోవంతు తగ్గిపోయి ఉండేది. ముఖ్యంగా వరి, జొన్న, పత్తి, ఉత్పత్తులపై ఈ ప్రభావం పడేది. శ్రీశైలం, నాగార్జున సాగర్, ఎస్ఆర్ఎస్పీ, జూరాల, నిజాంసాగర్, సింగూరు, ఎల్లంపల్లి రిజర్వాయర్లలో మొత్తం 534 టీఎంసీల నీటిలోటు నమోదైంది. ఒక్క కృష్ణాబేసిన్ పరిధిలోనే 395 టీఎంసీల కొరత నెలకొంది. ఈ నెల 9వ తేదీ రాత్రి 9గంటల వరకున్న సమాచారం మేరకు తెలంగాణ పరిధిలోని ఉస్మాన్‌సాగర్ జలాశయ సామర్థ్యం 3.90 టీఎంసీలకు గాను 1.495 టీఎంసీలు మాత్రమే ఇందులో అందుబాటులో ఉన్నాయి. అలాగే హిమాయత్‌సాగర్‌లో 2.967 టీఎంసీలకు గాను 0.664 టీఎంసీలున్నాయి. సింగూరులో 29.917టీఎంసీల సామర్థ్యానికి 17.730టీఎంసీలనీరే ఉంది. మంజీరా రిజర్వాయర్‌లో 1.500టీఎంసీలకు గాను 0.772టీఎంసీలున్నాయి. అక్కంపల్లిలో 1.499టీఎంసీల సామర్థ్యానికి 0.166టీఎంసీలే అందుబాటులో ఉన్నాయి. నాగార్జున సాగర్‌లో 312.045 టీఎంసీలకు గాను 115.940టీఎంసీలుంటే శ్రీశైలంలో 215.907టీఎంసీలకు గాను 19.650 టీఎంసీల నీళ్లు ఉన్నాయి. శ్రీపాదయల్లంపల్లిలో 20.175టీఎంసీలకు గాను 10.330టీఎంసీలే నీళ్ళున్నాయి. తెలంగాణ రాష్ట్ర భూగర్భ జలశాఖ అంచనాల మేరకు గతేడాది జులైతో పోలిస్తే మేడ్చల్, నిర్మల్, ఆసిఫాబాద్, భూపాలపల్లి, అదిలాబాద్, జిల్లాల్లో భూగర్భజలాలు అడుగంటి. ఆచార్య జయశంకర్ భూపాలపల్లి, ఆదిలాబాద్, నిర్మల్, జగిత్యాల, కొమరంభీమ్, మంచిర్యాల జిల్లాల్లో సగటు వర్షపాతంతో పోలిస్తే 30నుంచి 34శాతం వరకు తక్కువ నమోదైంది. ఈ జిల్లాల్లో సగటున 372మిల్లీమీటర్ల వర్షపాతం జులైలో పడేది. అలాంటిది అధికంగా వర్షాలు పడే జులైలో ఈసారి 336 మిల్లీమీటర్లు మాత్రమే నమోదైంది.

ప్రస్తుత పరిస్థితుల్లో తాగునీటి కొరతను ఎదుర్కొనేందుకు కనీసం 15టీఎంసీల నీటిని ఆల్మట్టి లేదా నారాయణపూర్‌ల నుంచి విడుదల చేయాలంటూ కర్ణాటక నీటిపారుదల శాఖ మంత్రికి హరీష్‌రావు విజ్ఞప్తి చేశారు. అయితే ఆ అవసరం కూడా లేకుండానే వరుణదేవుడు తెలంగాణపై కరుణచూపాడు. మూడు రోజులుగా తెలంగాణలో విస్తారంగా వర్షాలు పడుతున్నాయి. మరో వారం రోజుల పాటు ఇవి కొనసాగుతాయని వాతావరణ శాఖాధికారులు వెల్లడించారు. దీంతో మిషన్ భగీరథ, మిషన్‌కాకతీయ పథకాల క్రింద నిర్మించిన చెరువులన్నీ జలకళ సంతరించుకోబోతున్నాయి. తెలంగాణలోని రిజర్వాయర్లన్నీ నీటితో నిండిపోనున్నాయి. దీంతో సాగునీటి కొరత తీరిపోతుంది. తాగునీటి ఎద్దడి తీరుతుంది. మొత్తం ఆయకట్టంతా సాగులోకొస్తుంది. మరోవైపు చెరువులపై ఆధారపడ్డ మత్స్యసాగు జోరందుకుంటుంది. ఇది బంగారు తెలంగాణ నిర్మాణానికి, కేసీఆర్‌కు దోహదపడుతుంది. పాలకుడు సమర్థుడు, ప్రజారంజకుడు, దైవభక్తుడైతే ప్రకృతి కూడా కరుణిస్తుంది. అతని ఆశయాలకు కూడా సహకరిస్తుందనడానికి ఇదొక ఉదాహరణగా విశ్లేషిస్తున్నారు.

ఎస్సారెస్పీకి నేడే పునరుజ్జీవం

పంటకిక భరోసా!



సీఎం కేసీఆర్‌కు ఎస్సారెస్పీ అతిథిగృహంలో స్వాగతం పలుకుతున్న మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, పోచారం శ్రీనివాసరెడ్డిలు.

(మొదటిపేజీ తరువాయి)

తాగడానికి కూడా నీరు లేని పరిస్థితి ఏర్పడింది. కాళేశ్వరం వరద కాలువతో ఈ ప్రాజెక్టును నింపడం వల్ల సాగు, తాగునీటికి కొరత ఉండదని.. రెండు పంటలకు నీళ్లు ఇచ్చే అవకాశం ఉంటుందని ప్రభుత్వం ఈ పథకాన్ని చేపడుతోంది. ఎస్సారెస్పీ నుండి మొదటి ఫేజ్ నుంచి 9.60 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు ఇచ్చేందుకు ప్రతిపాదనలు ఉన్నా అందులో సగం ఆయకట్టుకు కూడా నీరు ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. పాత వరంగల్‌లోని భూపాలపల్లి, డోర్నకల్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఒక ఎకరానికి కూడా నీరు ఇవ్వని దుస్థితి నెలకొందని మంత్రి హరీష్‌రావు స్వయంగా చెప్పారు. భూపాలపల్లి నియోజకవర్గంలో 85వేల ఎకరాలకు నీరివ్వాల్సి ఉండగా, ఒక్క ఎకరాకు నీరివ్వడం లేదు. నీళ్ళు రావడం లేదని రైతులు కాల్వలు తవ్వి పొలాలుగా కూడా పలు చోట్ల మార్చుకున్న పరిస్థితి. డోర్నకల్ నియోజకవర్గంలో 58వేల ఎకరాలకు నీరివ్వాలి కానీ ఒక్క ఎకరాకు నీరు ఇచ్చిన సందర్భం లేదు. ఎస్సారెస్పీ ప్రధాన కాల్వలు 8500క్యూసెక్కులు ఉండాల్సి ఉండగా, ఆరు వేల క్యూసెక్కులను మించి పారవు. ఈ నేపథ్యంలో వీటిని మెరుగుపరిచే ప్రణాళిక రూపొందించారు. ఎస్సారెస్పీలో నీళ్లు నింపడం, కాలువల ఆధునీకరణ చేశాక 14 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీళ్లు అందించేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. మేడిగడ్డ వద్ద గోదావరిలో 3 లక్షల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తున్నా, శ్రీరాం సాగర్‌కు ప్రస్తుతం చుక్క నీరు రావడం లేదు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకునే ముఖ్యమంత్రి కెసిఆర్ అనేక చర్చలు చేసి, దీనిని జీవనాడిగా మార్చేందుకు ఒకేసారి రూ.2వేల కోట్లు కేటాయించారు. ఎస్సారెస్పీ ఆధునీకరణ పనులకు ప్రభుత్వం ఇప్పటికీ రూ.1000కోట్లను మంజూరు చేయగా, టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయింది. ఎస్సారెస్పీ పునరుజ్జీవం పథకానికి సంబంధించి కూడా ఇప్పటికే రూ.200కోట్లు మంజూరుచేయగా, మిగిలిన రూ.800కోట్లు కూడా ప్రభుత్వం త్వరలోనే మంజూరుచేయనుంది. గురువారం ముఖ్యమంత్రి కెసిఆర్ పునరుజ్జీవ పథకానికి అంకురార్పణ చేయనుండగా, ఏడాదిలోనే ఈ పనులన్నీ పూర్తిచేయాలని నిర్ణయించారు. వచ్చే ఏడాది జూన్, జూలైలోనే ఈ పథకం ద్వారా ఎస్సారెస్పీని నింపాలనే పకడ్బందీ వ్యూహరచనతో సర్కారు ఈ ప్రాజెక్టుకు సిద్దమైంది.

రివర్స్‌పంపింగ్..

కాళేశ్వరం ప్రాజెక్టు నుండి రివర్స్ పంపింగ్ ద్వారా ఎస్సారెస్పీలోకి నీరు రానుంది. ప్రస్తుతం తెలంగాణలోని అన్ని ప్రాజెక్టులు నిండుకున్నా.. కాళేశ్వరం ప్రాజెక్టు పునాదిస్థలం మేడిగడ్డ వద్ద పుష్కలంగా నీరుంది. ఈ ఏడాది ఇప్పటికే 217టిఎంసిల నీరు వృధాగా సముద్రంలో కలిసింది. ఇంత కరువులోనూ సముద్రం పాలయ్యే గోదావరి జలాలు సద్వినియోగం.. ఆయకట్టు రక్షణ, కాల్వల సజీవం లక్ష్యంగా పథకాన్ని రూపొందించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళబ్యారేజీల తర్వాత నీరు ఎల్లంపల్లికి లిఫ్ట్ చేస్తారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా జరిగే ప్రక్రియ ఇది. ఎల్లంపల్లి నుండి మిడ్‌మానేరుకు నీటిని తీసుకెళ్ళే పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. అయితే ఎల్లంపల్లి నుండి వచ్చే నీటిని ఎస్సారెస్పీ వరదకాల్వలో 102వ కిలోమీటర్ వద్ద కలుపుతారు. దీని నుండి మిడ్‌మానేరుకు గ్రావిటీ ద్వారా నీరు వెళ్తుంది. దీనిపైన 99వ కిలోమీటర్ వద్ద పంపుహౌజ్‌ను నిర్మించి 250క్యూమెక్స్ నీటిని 10కిమీ లిఫ్ట్ చేస్తారు. ఆ తర్వాత మరో రెండు చిన్న ఎత్తిపోతల పథకాలు చేపట్టి నీటిని శ్రీరాంసాగర్ లోకి డంప్ చేస్తారు. రోజుకు ఒక టిఎంసి చొప్పున 60రోజుల పాటు 60టిఎంసిల నీటిని వరద కాల్వ ద్వారా రివర్స్ పంపింగ్‌లో తీసుకెళ్ళనున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూడా వచ్చే ఖరీఫ్‌కు అందుబాటులోకి రానుండగా, అదే సమయానికి ఈ ఎస్సారెస్పీ పునరుజ్జీవ ప్రాజెక్టు కూడా అందుబాటులోకి రానుంది.

కాకతీయ కాల్వకు కొత్తరూపు



శ్రీరాంసాగర్ కాల్వలను ఆధునీకరించే పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. సమైక్య పాలకుల నిర్లక్ష్యంలో సగం కుచించుకుపోయిన కాలువకు తెలంగాణ ప్రభుత్వం మళ్ళీ జీవం పోసింది. నీళ్ళు వస్తాయని ఇన్నాళ్ళు ఎదురు చూసి కన్నీళ్ళతో కడుపు నింపుకున్న రైతుల కష్టాలు తొలగిపోతున్నాయి. కాకతీయ కాలువను బతించుకోవాలని, 9 జిల్లాల రైతులకు సాగునీరు అందించి తీరాలన్న సీఎం ఆదేశాల మేరకు కాలువ అభివృద్ధి, మరమ్మతులు, లైనింగ్ సహా ఇతర పనుల కోసం ఏకంగా వివిధ దశలలో ఇప్పటి వరకు 630 కోట్లకుపైగా కేటాయించారు. గత సంవత్సరం ఎల్ఎండి దిగువ ప్రాంతాల్లో మరమ్మతులు, ఇతర పనుల కోసం 61.54 కోట్లు మంజూరు చేయగా, ఎల్ఎండి దిగువన 124 కోట్ల 50 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసింది. ఇక ఈ ఏడాది ఎల్ఎండి ఎగువన పనులకు 66 కోట్లు దిగువన 350 కోట్లు కేటాయించడం విశేషం. మానాల దగ్గర దెబ్బతిన్న కట్ట మరమ్మతు పనులకు 21 కోట్ల వ్యయంతో జరుగుతున్నాయి. గత సంవత్సరం జరిగిన పనులవల్ల ఎల్ఎండి ఎగువల కాలువ సామర్థ్యం 7వేల క్యూసెక్కులకు పెరిగింది. అలాగే దిగువన కూడా 5వేల క్యూసెక్కులకు పెరుగుతున్నది. అధికారులతో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా పనుల్లో భాగస్వామ్యం అవుతున్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో రంగంలోకి దిగిన నీటి పారుదలశాఖ మంత్రి హరీష్‌రావు కాకతీయ కాలువ పనులపై గత ఏడాది వరుస సమీక్షలు నిర్వహించారు. కాకతీయ కాలువ పొడవునా పర్యటించారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన కాకతీయ కాలువ సామర్థ్యం 8,509 క్యూసెక్కులు. కానీ దశాబ్దాల తరబడి మరమ్మతులకు నోచుకోక ఎప్పుడు 4వేల క్యూసెక్కులకు మించి నీళ్ళు పారలేదు. గత ప్రభుత్వాలు కాకతీయ కాలువ దుస్థితి చూసి కూడా పట్టించుకోలేదు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుండి సాగునీరు కాకతీయ కాలువ ద్వారా లోయర్ మానేరు డ్యామ్‌లోకి వస్తోంది. స్టేజ్ - 1 కింద 9,68,600 ఎకరాల ఆయకట్టు ఉంది. స్టేజ్ - 2 కింద వరంగల్, నల్గొండ జిల్లాల్లో మరో 4.40 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. ఎల్ఎండి రిజర్వాయర్ నుంచి కాకతీయ కాలువ ద్వారా నీటిని విడుదల చేసిన ప్రతిసారీ చివరి ఆయకట్టుకు నీరు వెళ్ళలేని దుస్థితి నెలకొంది. శ్రీరాంసాగర్ ఎగువన బాబ్లీతో పాటు మరో 50కి పైగా ఆనకట్టలు నిర్మించడంతో ప్రతి ఏటా 30నుండి 40టిఎంసిలకు మించి నీరు చేరడం లేదు. దీంతో ప్రతి ఏటా నిర్దేశిత ఎస్సారెస్పీ ఆయకట్టులో సగం కూడా సాగులోకి రావడం లేదు. ఈ నేపథ్యంలో రూపొందించిన రివర్స్ పంపింగ్ పథకం రైతాంగానికి సరికొత్త భరోసాగా నిలుస్తోంది.

ఎస్సారెస్పీ కాల్వల ఆధునీకరణకు రూ.863 కోట్లు మంజూరు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: శ్రీరాంసాగర్ ఆధునీకరణకు రూ.863కోట్లను మంజూరుచేస్తూ బుధవారం ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ఎస్సారెస్పీ ఆధునీకరణ పథకం కింద రూ.1000కోట్లు కేటాయించాలని ప్రభుత్వం ఇదివరకే సంకల్పించింది. ఇందులో బాగంగా రూ.200కోట్లతో ఇప్పటికే పనులు ముమ్మ రంగా సాగుతున్నాయి. బుధవారం మంజూరైన రూ.863కోట్లతో 8జిల్లాల ఆయకట్టు రైతాంగానికి ప్రయోజనం కలుగుతున్నది. బుధవారం విడుదలైన ఉత్తర్వుల ప్రకారం రూ.863కోట్లలో కాకతీయ ప్రధాన కాల్వ మరమ్మత్తుల కోసం రూ.385.56కోట్లు, డిస్ట్రిబ్యూటరీల మరమ్మత్తుల కోసం రూ.356.13కోట్లు ప్రభుత్వం మంజూరుచేసింది. నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గంలో ఆయకట్టుకు నీరందించేందుకు లక్ష్మికెనాల్ మరమ్మత్తుల కోసం రూ.20కోట్ల 44లక్షలు మంజూరయ్యాయి. నిర్మల్ జిల్లా నిర్మల్, ఖానాపూర్ అసెంబ్లీ నియోజకవర్గాలకు సాగునీరందించే సరస్వతికెనాల్‌కు రూ.49కోట్ల 30లక్షలు మంజూరయ్యాయి. ఎల్ఎండి మరమ్మత్తుల కోసం రూ.31.32కోట్లు మంజూరయ్యాయి.

ఖతర్‌కు వీసాతో పనిలేదు!



దోహా : అరబ్ దేశాల నిషేధం వేటుకు గురైన ఖతర్ ఇప్పుడు ఆర్థిక పరమైన సమస్యలను ఎదుర్కొంటోంది. ఖతర్‌కి భూ మార్గం ద్వారా నిత్యా వసరాలు సౌదీ అరేబియా నుంచి వచ్చేవి. ఖతర్ ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదులకు ఆశ్రయం ఇస్తోందన్న ఆరోపణపై ఆ దేశంపై సౌదీ నేతృత్వంలో అరబ్‌దేశాలు ఆంక్షలు విధించాయి. నిత్యావసరాలతో పాటు పళ్ళు, కూరగాయలు,మాంసం తదితరాల దిగుమతులు ఆగిపోయాయి. ఈ నేపథ్యం లో తన ఆర్థిక వ్యవస్థను తిరిగి బలోపేతం చేయడానికి ఖతర్ ప్రభుత్వం వరుస గా చర్యలు తీసుకుంటోంది.ఇందులో భాగంగానే తమ దేశాన్ని సందర్శి ంచాలనుకుంటున్న 89 దేశాల వారికి వీసాలు అవసరం లేకుండానే స్వాగతం పలుకుతోంది.ఈ 89 దేశాల్లో అమెరికా,మన దేశమూ కూడా ఉన్నాయి. ఖతర్‌లో ఎంత కాలం ఉండవచ్చనేది ఆయా దేశాలతో ఖతర్‌కి గల దౌత్యపరమైన సంబంధాలు,వాణిజ్య,తదితర రంగాల్లో సంబంధాలు వంటి వాటిపై ఆధార పడి ఉంటుంది.ఖతర్‌లో భారతీయులు వేల సంఖ్యలో ఉన్నారు. వారిలో తెలుగువారు కూడా ఉన్నారు. చమురు,సహజవాయు నిక్షేపాలు పుష్క లంగా కలిగిన ఖతర్ ఆంక్షల వేటు పడకముందు అన్ని దేశాలకూ ఆప్త దేశంగా, చమురు ఎగుమతి దేశంగా ప్రసిద్ధి చెందింది. ఆరు నెలలు,ఆ పైన కాలపరిమితి కలిగిన పాస్ పోర్టుతోపాటు ప్రయాణం టికెట్ చూపిస్తే ఖతర్‌లో ప్రవేశించేందుకు అనుమతిస్తారు. టూరిస్టు,బిజినెస్ వీసాలను ఖతర్ చేరుకోగానే ఇప్పటికే ఇస్తున్నారు.

వానల జోరు..పంటలకు ప్రాణం

- రెట్టింపు ఉత్సాహంతో పొలం పనుల్లో నిమగ్నమైన రైతన్నలు
- 37శాతం వద్దే స్తంభించిన వరిసాగుకు పునరుజ్జీవనం
- ఆయకట్టు రైతుల్లోనూ ఆనందోత్సహాలు



హైదరాబాద్, ఆంధ్రప్రభ: తెలంగాణ వ్యాప్తంగా విస్తరించిన ఉపరితల ఆవర్తనం, ఫలితంగా కురు స్తున్న వానలు పంటలకు ప్రాణం పోస్తున్నాయి. ఈ ఏడాది కూడా వ్యవసాయం దండగేనన్న భావన పెరుగుతున్న నేపథ్యంలో అన్నదాతలు రెట్టింపు ఉత్సాహం ముందడుగు వేస్తున్నారు. తుపాను కారణంగా కురుస్తున్న ఈ వానలు అటు రైతాంగానికి, ఇటు ప్రభుత్వ యంత్రాంగానికి శుభసూచికం గా మారాయి. మరో నాలుగు రోజుల పాటు తుపాను ప్రభావం కొనసాగుతుందని వాతావరణ శాఖ స్పష్టం చేయడంతో రైతన్నలు ఆనందంతో పొలం పనుల్లో నిమగ్న మయ్యారు. అడపా, దడపా నిండిన చెరువులు, కుంటల్లో మరింత నీరు చేరుతుండడంతో ఆయకట్టు రైతుల్లోనూ ఆనందోత్సాహాలు వ్యక్తమవుతున్నాయి. మొన్నటివరకూ తడారిన భూముల్లో వాడుముఖం పట్టిన పత్తి, మొక్కజొన్న, జొన్న తదితర పప్పు దినుసులు, తృణ ధాన్యాల పంటలు ప్రస్తుతం వికసిస్తున్నాయి. అదే సమయంలో ప్రభుత్వ పథకాల్లో లక్ష్యాల సాధనకు ఈ వానలు ఎంత గానో దోహద పడుతున్నాయి. వ్యవసాయ అనుబంధ రంగాల్లోనూ ఉపాధి మార్గాలు పెంపొందేందుకు వాతావరణం సాను కూలంగా మారింది. ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో కొంతకాలం మురిపించిన వర్షాలు, ఆ తర్వాత కనిపించకుండా పోవడంతో అధికార యంత్రాంగానికి కూడా ఎటూ పాలుపోని పరిస్థితి నెలకొంది. సుమారు నెల రోజుల కాలంగా రాష్ట్ర వ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు ఆందోళన కలిగించాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి బలపడి విస్తరించడంతో వ్యవసాయ రంగంలో దాదాపు ప్రధాన సమస్యలన్నింటికీ పరిష్కారం దొరికినట్లైంది.

లక్ష్యాల సాధనకు మార్గం సుగమం

క్షేత్రస్థాయిలో లక్షలాది రైతు కుటుంబాలతో ముడిపెట్టుకుని వ్యవసాయ రంగం ఈ ఏడాది సమస్యల నుంచి గట్టెక్కుతుందన్న నమ్మకం బలపడుతోంది. ఇక లక్ష్యాన్ని చేరుకోవడం కష్టసాధ్యమేనన్న ప్రభుత్వ యంత్రాంగానికి మార్గం సుగమమైంది. మరో నెలరోజులు పరిస్థితులు ఇదే విధంగా ఉంటే లక్షల హెక్టార్లలో పంటల సాగు తగ్గే ప్రమాద ముందన్న ఆందోళనకు తెరపడింది. ప్రస్తు త ఖరీఫ్ సీజన్‌లో సాధారణ సాగు విస్తీర్ణం 43.24 లక్షల హెక్టార్లు. ఇప్పటివరకు దాదాపు 40శాతం విస్తీర్ణంలో మాత్రమే పంటలు సాగైనట్లు అధికారిక సర్వేలు వెల్లడిస్తున్నాయి. వ్యవసాయశాఖ అంచనాల ప్రకారం ఇప్పటివరకు అన్ని పంటలు కలుపుకొని 32.17 లక్షల హెక్టార్లు సాగు కావాల్సి ఉంది. కానీ గ్రామాల్లో నెలకొన్న ప్రతికూల పరిస్థితుల కారణంగా ఈ విస్తీర్ణం ఆశించిన మేరకు విస్తరించలేదు. కానీ ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలకు అన్ని పంటల సాగు లక్ష్యాలు 100శాతం దాటే అవకాశాలు న్నా యని వ్యవసాయశాఖ అధికారులు, వ్యవసాయ వర్సిటీ శాస్త్రవేత్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

సాగు విస్తీర్ణం పెరిగేందుకు దోహదం

రాష్ట్రంలో ప్రధాన పంట అయిన వరి సీజన్ పూర్తికాలానికి 9.34 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో సాగు కావాల్సి ఉండగా, ఇప్పటివరకు 3.45 లక్షల హెక్టార్లు సాగైంది. జొన్న, మొక్కజొన్న, సజ్జలు, రాగులు ఇతర తృణధాన్యాలు కలుపుకొని 5.92 లక్షల హెక్టార్ల సీజన్ లక్ష్యంలో సాగైన విస్తీర్ణం 4.70 లక్షల హెక్టార్లు అని అధి కారిక నివేదికలు వెల్లడిస్తున్నాయి. కంది, పెసర, మినుము, శనగ, ఉలవ తదితర పప్పు దినుసుల విస్తీర్ణం 4.48 లక్షల హెక్టార్ల ఖరీఫ్ లక్ష్యంలో 3.42 లక్షల హెక్టార్లకు చేరుకుంది.

వేరుశనగ, ఆముదం, నువ్వులు, పొద్దుతిరుగుడు, సోయాబిన్ తదితర నూనెగింజల సంబంధిత పంటల విస్తీర్ణం 3.25 లక్షల హెక్టార్లు. ఇప్పటివరకు కేవలం 1.95 లక్షల హెక్టార్లు సాగైంది. వాణిజ్య పంటల్లో పత్తి మినహా మిగతా అన్ని పంటల సాగు పరిస్థితి పూర్తిగా వెనుకబడింది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు ఈ పంటల విస్తీర్ణం పెరుగడానికి ఎంతగానో దోహదపడు తున్నాయి. ఈ యేడాది పత్తి పంట లక్ష్యం 16.76 లక్షల హెక్టార్లు కాగా ఇప్పటికే 17.47 లక్షల హెక్టార్లకు గణనీయంగా పెరిగింది. 70వేల హెక్టార్ల మిరప పంట లక్ష్యంలో రెండు వేల హెక్టార్లు సాగైంది. 41వేల హెక్టార్ల చెరుకు పంట విస్తీర్ణంలో 16వేల హెక్టార్లు దాటింది.

18 జిల్లాల్లో సాధారణ వర్షపాతం

అల్పపీడనం కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా విస్తారంగా కురుస్తున్న వర్షాలకు 18 జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. నాలుగు జిల్లాల్లో సాధారణం కన్నా అధిక వర్షాలు కురిశాయి. హైదరాబాద్ ప్రాంతీయ వాతావరణ కేంద్రం తెలిపిన సమాచారం మేరకు గడిచిన 24 గంటల్లో అనేక చోట్ల ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా అశ్వరావుపేటలో 10 సెంటిమీటర్లు, గార్ల, పాల్వంచ, చంద్రుగొండ, పాలకుర్తి, కొత్తగూడెం, పర్వతగిరి తదితర ప్రాంతాల్లో 6 సెంటిమీటర్ల వర్షం పడింది. ములకలపల్లి, దుమ్ముగూడెం, బయ్యారం, అశ్వరావుపేటల్లో 5 సెంటిమీటర్ల వర్షపాతం నమోదైంది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు లోటు వర్షపాతం ఉన్న తొమ్మిది జిల్లాల్లోనూ సాధారణం కన్నా మించి వర్షాలు కురుస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు.

పోచంపాడ్‌లో సీఎం కేసీఆర్

- నేడు పునరుజ్జీవ పథకానికి శంకుస్థాపన
- అనంతరం భారీ బహిరంగసభ



సీఎం కాన్వాయ్

నిజామాబాద్, కెఎన్ఎన్ బ్యూరో : ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు ఉత్తర తెలంగాణ వరప్రదాయిని పోచంపాడ్ ప్రాజెక్టుకు సంబంధించి పునరుజ్జీవ పథకానికి గురువారం శంకుస్థాపన చేయనున్నారు. ఇందుకోసం ఆయన బుధవారం సాయంత్రం 7 గంటలకు పోచంపాడ్‌కు చేరుకున్నారు. ఈ పథకానికి సంబంధించి ఆయన ఇరిగేషన్ అధికారులతో రాత్రి పొద్దుపోయేదాకా సమీక్షించారు. గురువారం ఉదయం 10:30 గంటలకు వరద కాలువ హెడ్‌రెగ్యులేటరి వద్ద పైలాన్‌ను ఆవిష్కరించి ఈ పథకానికి శిలాఫలకం వేయనున్నారు. అనంతరం పోచంపాడ్ గెస్ట్‌హౌజ్‌కు చేరుకుని భోజనం చేస్తారు. ఆ తర్వాత మధ్యాహ్నం 1 గంటకు ముప్కాల్ మండల కేంద్రం సమీపంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో పాల్గొంటారు. అక్కడి నుంచే నేరుగా హైదరాబాద్‌కు బయలుదేరుతారు. బుధవారం సాయంత్రం 7 గంటలకు రోడ్డు మార్గానా పోచంపాడ్‌కు చేరుకున్న కేసీఆర్‌కు జిల్లా మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఆర్థిక శాఖ మంత్రి ఈటెల రాజేందర్, దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ప్రశాంత్‌రెడ్డిలు ఘన స్వాగతం పలికారు. కానీ గురువారం తిరుగు ప్రయాణంలో డిచ్‌పల్లి సమీపంలోని ఏడో బెటాలియన్‌కు చేరుకుని అక్కడి నుంచి హెలిక్యాప్టర్ ద్వారా హైదరాబాద్ వెళ్తారని అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వం చాలా కాలం తర్వాత ఈ పథకం ప్రయోజనం చేకూర్చే నాలుగు జిల్లాల రైతులను ముఖ్యమంత్రి సభకు సమీకరించడానికి సిద్దమైంది. సుమారు 5 లక్షల మందిని ఈ సభకు తరలించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. ఈ మేరకు ఆర్థిక శాఖ మంత్రి ఈటెల రాజేంధర్‌కు సభా నిర్వాహణ బాధ్యతను అప్పగించారు. మరో వైపు మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, పోచారం శ్రీనివాస్‌రెడ్డితో పాటు మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డిలు రైతులను తరలించే బాధ్యతను తమ భుజాలపై వేసుకున్నారు. ఈపాటికే ఆయా నియోజకవర్గాల్లో సభకు సంబంధించి గ్రామ స్థాయిల్లోనూ ప్రచారం చేశారు. రైతులు ఈ సభకు తరలిరావాలని అధికార పార్టీ నేతలు కింది స్థాయిలోనూ పిలుపునివ్వడం గమనార్హం. దీంతో సహజంగానే ఈ సభ సక్సెస్‌పై అంచనాలు పెరిగిపోయాయి. సుమారు 3 లక్షల మంది రైతులు సభకు వస్తారని ఇంటెలిజెన్స్ వర్గాలు అంచనాకు వచ్చాయి. అందుకే గతంలో ఎన్నడూ లేనంతగా ముఖ్యమంత్రి సభకు పోలీసు శాఖ బందోబస్తును ఏర్పాటు చేసింది. సుమారు 2 వేల మంది బందోబస్తు కోసం రంగంలోకి దిగారు. నిజామాబాద్ రేంజ్ డిఐజి శివశంకర్‌రెడ్డి రెండ్రోజులుగా పోచంపాడ్‌లో మకాం వేసి బందోబస్తును స్వయంగా పరిశీలిస్తున్నారు. బుధవారం ముఖ్యమంత్రి రోడ్డు మార్గానా హైదరాబాద్ నుంచి పోచంపాడ్‌కు వచ్చారు.

భూ వివాదాల నివారణకు ప్రత్యేక వెబ్‌సైట్

- రెవెన్యూశాఖ వినూత్న ప్రయోగం

హైదరాబాద్, ఆంధ్రప్రభ : భూ వివాదాల నివారణకు ప్రభుత్వం పటిష్టమైన వ్యవస్థతో ముందుకు వస్తోంది. ఈ మేరకు జిల్లాలవారీగా కట్టుదిట్టమైన విధానాలకు శ్రీకారం చుడుతోంది. భవిష్యత్‌లో భూ కొనుగోలుదారుల సందేహాల ను నివారించే దిశగా సర్కార్ పావులు కదుపుతోంది. భూముల ధరలు భారీగా పెరగడంతో లిటిగేషన్లు కూడా అదే స్థాయిలో పెరుగుతున్నాయి. ప్రభుత్వ, ప్రైవేటు భూముల్లో అక్రమార్కులు కబ్జాలు చేయడం కూడా రివాజుగా మారింది. ప్రభుత్వ భూములు ప్రైవేటు వ్యక్తుల పేర్లతో రిజిస్ట్రేషన్లు అయిన ఘటనలు కోకొల్లలుగా చూస్తూనే ఉన్నాం. వ్యవసాయ భూముల్లోనయితే నకిలీ పాస్ పుస్తకాలు, పహాణీల తతంగం తెలిసిందే. ఈ నేపథ్యంలో మ్యుటేషన్ల విధానంలో మార్పులతోపాటు, భూ రికార్డుల ప్రక్షాళనకు సర్కార్ నడుం భిగించిన సంగతి తెలిసిందే. అయితే అసలు భూముల గురించి సరైన అవగాహన, సమాచారం తెలుసుకోకుండా మోసపోయిన వారు రాష్ట్రమంతటా ఉన్నారు. కేసులు, వివాదాల్లో ఉన్న భూముల గురించి తెలుసుకోకుండానే కొనుగోలు చేసి తిప్పలు పడుతున్నవారు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. వీటన్నింటికి దివ్యౌషదంగా కొత్త ప్రయోగానికి ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది.

జిల్లాల వారీగా తొలుత ప్రభుత్వ భూముల వివరాల నివేదికను తెప్పించుకుంటున్న ప్రభుత్వం ఆ తర్వాత వాటిని 22ఏ (నిషేదిత భూముల జాబితా)లో గెజిట్ నోటిఫై చేయాలని చూస్తోంది. అయితే ప్రైవేటు భూములు, వివాదాలున్న భూములు, కోర్టుల్లో న్యాయవివాదాలు నడుస్తున్న భూములపై ప్రభుత్వం ఎలాంటి సమాచారం అందించడంలేదు. దీంతో సాధారణ ప్రజానీకం అనేక ఇబ్బందుల నెదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో అన్ని జిల్లాల్లో రకరకాల కేసుల్లో ఉన్న వివాదాస్పద భూముల వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపర్చాలని ప్రభుత్వం యోచిస్తోంది. సర్వే నెంబర్ల వారీగా భూముల వివరాలు, ఆయా భూముల్లో వివాదరహితంగా ఉన్న భూములు, కేసులుంటే అవి ఏ తరహా కేసులు, వాటి సర్వే నెంబర్లు, వాటి విస్తీర్ణాలు, ఇంతకు ముందటి తీర్పులు, ప్రస్తుత పరిస్థితికి ఎదురవుతున్న వివరాల వంటివి ప్రత్యేక వెబ్‌సైట్‌లో పొందుపర్చాలని చూస్తోంది. జాయింట్ కలెక్టర్ల పరిధిలో, ఆర్డీవోల దగ్గర, తహశీల్దార్‌ల వద్ద ఉన్న పెండింగ్ కేసులు, న్యాయస్థానాల్లో ఉన్న కేసుల వివరాలు వంటివి వెబ్‌సైట్‌లో పొందుపర్చాలనే కసరత్తు జరుగుతోంది.

ప్రధానంగా రాష్ట్ర రాజధానికి సమీపంలోని భూములతోపాటు, జిల్లా కేంద్రాలు, పారిశ్రామిక ప్రాంతాలు, జాతీయ రహదారులు ఉన్న ప్రాంతాల్లోని భూముల వివరాలను ఆన్‌లైన్‌లో పెట్టే కోణంలో ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రభుత్వ, చెరువు శిఖం, అసైన్డ్ భూములలో అక్రమార్కులు పాగా వేయడం, రిజిస్ట్రేషన్‌లు జరగడం వంటి అనేక సంఘటనలు బైటపడుతున్న తరుణంలో తరుణోపాయంగా ఈ ప్రక్రియను వెలుగులోకి తెచ్చే ప్రయత్నాలు జరగుతున్నాయి. ఎక్కడైనా భూములు కొనుగోలు చేయాలనుకునే వాళ్లు రెవెన్యూ అధికారుల పరిధిలోని ప్రత్యేక వెబ్‌సైట్‌ను సందర్శించి పూర్తి వివరాలు తెలుసుకునే సౌకర్యం అందుబాటులోకి రానుంది. వివాదాస్పద భూముల వివరాలను వెడ్‌సైట్‌లో పెట్టడమే కాకుండా ఆయా వివరాలను సబ్ రిజిస్ట్రార్లకు పంపి రిజిస్ట్రేషన్లు కాకుండా చూడనున్నారు. తద్వారా మోసాలకు తెరపడనుందని రెవెన్యూ శాఖ భావిస్తోంది. ఈ విధానంపై కొన్ని జిల్లాల్లో ప్రయోగాత్మక పరిశీలన జరుగుతున్నట్లుగా తెలిసింది.

Estd 1938

ఆంధ్రప్రభ


www.prabhanews.com
Journalism first!

సంపుటి: 56 • సంచిక: 120 • గురువారం 10 ఆగస్టు 2017 • హైదరాబాద్ ❋ పేజీలు: 12+12 • వెల: 5.00 Published from: Hyderabad | Vijayawada | Guntur | Rajahmundry | Visakhapatnam | Tirupati | Karimnagar | Kurnool | Suryapet | Anantapur | Nellore | Nizamabad

ముహూర్తం | శ్రీ హేవళంబినామ సంవత్సరం, దక్షిణాయణం, వర్ష ఋతువు, శ్రావణ మాసం, తిథి: బహుళ తదియ రా. 11.33 వరకు; అనంతరం చవితి; నక్షత్రం: శతభిషం ఉ. 6.06 వరకు; అనంతరం పూర్వాభాద్ర; అమృతకాలం: రా. 10.15 నుండి 11.55 వరకు; వర్జ్యం: మ. 12.32 నుండి 2.08 వరకు; దుర్ముహూర్తం: ఉ. 9.59 నుండి 10.50 వరకు; మ. 3.05 నుండి 3.57 వరకు; రాహుకాలం: మ. 1.30 నుండి 3.00 వరకు; యమగండం: ఉ. 6.00 నుండి 7.30 వరకు

ఎస్సారెస్పీకి నేడే పునరుజ్జీవం

పంటకిక భరోసా!



- సాగునీటి రంగంలో సరికొత్త చరిత్ర
- సీఎం ఆలోచనతో ఇక గోదావరి సజీవం
- జలాశయంగా మారుతున్న వరద కాల్వ
- ఒక్క ఎకరా భూసేకరణ లేకుండానే.. ఐదు లక్షల ఎకరాల అదనపు ఆయకట్టు
- 14.2 లక్షల ఎకరాలకు 2 పంటల ధీమా
- వర్షాలు పడకున్నా ఆయకట్టుకు నో డౌట్
- స్వల్ప ఖర్చుతో బృహత్తర పునరుజ్జీవ పథకం
- నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ అంకురార్పణ



హైదరాబాద్, ఆంధ్రప్రభ: నదుల నాడి పట్టిన ముఖ్యమంత్రి కెసిఆర్ గోదావరిని సజీవంగా ఉంచే బృహత్తర పథకానికి గురువారం శ్రీకారం చుట్టబోతున్నారు. సుప్రసిద్ధ శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కింద ఒక్క ఎకరం కూడా ఎండిపోకుండా.. ఇప్పటికే పడావు పడ్డ భూములన్నీ సాగులోకి తెచ్చేవిధంగా ఎస్సారెస్పీ పునరుజ్జీవపథకానికి సిఎం రూపకల్పన చేయించగా, సాగునీటి రంగంలో ఇది సరికొత్తచరిత్ర సృష్టించే పథకంగా నిపుణులు చెబుతున్నారు. ఒక్క ఎకరా భూసేకరణ లేకుండా.. వానలు వచ్చినా రాకున్నా పంటకు భరోసానిచ్చే అత్యద్భుత పథకంగా ఇది చరిత్రలో నిలిచిపోనుంది. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంతో అనుసంధానించబడ్డ ఈ పథకం.. రానున్న రోజుల్లో ఉత్తర తెలంగాణ జీవనాడిగా.. ప్రగతిరేఖగా భాసిల్లనుంది. కాళేశ్వరం నుండి రివర్స్ పంపింగ్ ద్వారా ఇప్పటికే ఉన్న వరదకాల్వను మరింత బలోపేతం చేసి.. దానిని జలాశయంగా మార్చి మొత్తం శ్రీరాంసాగర్ ఆయకట్టును, ఆరు జిల్లాలను సస్యశ్యామలం చేసేందుకు ఈ పథకాన్ని రూపకల్పన చేశారు. ఈ ప్రాజెక్టుకు ఒకేసారి రూ.2వేల కోట్లు కేటాయించి రైతుల్లో సంతోషాన్ని నింపారు. ఎస్సారెస్పీ పునర్జీవన పథకానికి రూ. 1, 000 కోట్లు, కాలువల ఆధునీకరణకు రూ. 1,000 కోట్లు ఖర్చు చేయనుండగా, ఎస్సారెస్పీ వద్దే పునర్జీవన పథకానికి సీఎం చంద్రశేఖర్‌రావు గురువారం ఉదయం శంఖుస్థాపన చేయనున్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టును 9.6 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించేందుకు 112 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించగా, ఇప్పుడు 80 టీఎంసీల వరకు దాని సామర్థ్యం పడిపోయింది. గత ఏడాది ➪ 2వ పేజీలో...



సీఎం ఆవిష్కరించనున్న పైలాన్ ఇదే

పురాతన భారతీయ చరిత్రను పరికిస్తే మౌర్యులు, గుప్తరాజుల కాలాన్ని స్వర్ణయుగంగా భావిస్తారు. ఇందుక్కారణం వారి పాలనాకాలంలో దేశం మొత్తం సుభిక్షంగా ఉంది. ఏడాదికి మూడు మాసాలు ఖచ్చితంగా వర్షాలుపడ్డాయి. నదులన్నీ పొంగిప్రవహించాయి. చెరువులన్నీ నీటితో కళకళ్ళాడాయి. సాగుకు నీరు సమృద్ధిగా అందింది. జలచరాలు లభించాయి. ఇదే ప్రజల జీవన ప్రమాణాల పెంపునకు దారితీసింది. చరిత్రలో అతిగొప్ప నాగరికతలు వెల్లివిరిసిన ప్రాంతాలన్నీ సస్యశ్యామలంగా వర్ధిల్లడానికి అక్కడ సకాలంలో కురిసిన వర్షాలే కారణమయ్యాయి. ఏ దేశం, ఏ ప్రాంతంలోనైనా ప్రజారంజకంగా వ్యవహరిస్తూ నిత్యం దైవకృపకోసం ఆరాటపడుతూ ప్రజాసంక్షేమానికి అహర్నిశలు పాటుపడ్డ పాలకులున్న ప్రాంతంలోనే వరుణుడు కరుణించాడు. సమృద్ధిగా వర్షాలు కురిపించాడు. ఇదే పరిస్థితి తెలంగాణలోనూ పునరావృతమౌతోంది.

కృషీవలుడికి వరుణుడి తోడు!

(హైదరాబాద్, ఆంధ్రప్రభ ప్రత్యేక ప్రతినిధి)

కొంతకాలంగా తెలంగాణలో వర్షాలు సకాలంలో పడటం లేదు. చెరువులు ఎండిపోవడం మొదలెట్టాయి. సాగుకు తగినంత నీరు అందుబాటులో లేదు. ఈ దశలో ఆశించిన ఫలితాల్ని ఎలా సాధించాలోనన్న తపన ముఖ్యమంత్రి కేసీఆర్‌లో పెరిగింది. ప్రయత్నలోపం లేకుండా ఆయన చేసిన కృషి ఇన్నాళ్ళకు ఫలిస్తోంది. ఆయన నిత్యం ప్రజాసంక్షేమాన్ని కోరి చేసిన యజ్ఞయాగాదులు ఫలితాలు ఇస్తున్నాయి. రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు ఇప్పుడు కురుస్తున్నాయి. వారం రోజుల పాటు ఇవి కొనసాగుతాయని వాతావరణ శాఖ ప్రకటించింది. దీంతో తెలంగాణలోని నదులన్నింటిలో నీరు పొంగిపారుతాయి. కాలువలు, సెలయేళ్ళకు జలకళ అబ్బుతుంది. చెరువులన్నీ నీటితో కళకళ్ళాడతాయి. ఆయకట్టు మొత్తం సాగుచేసే వీలేర్పడుతుంది. చెరువుల్లో చేపలు, రొయ్యల పెంపకం మరింత విస్తారమౌతుంది. ప్రజలకు ఉపాధి అవకాశాలు వృద్ధి చెందుతాయి. జీవన ప్రమాణాలు మరింత మెరుగౌతాయి. కేసీఆర్ కన్న కలల్ని నెరవేర్చేందుకు ఇప్పుడు సాక్షాత్తు వరుణుడే నడుంకట్టాడు.

ప్రత్యేక రాష్ట్రం కోసం రాజీలేని ఉద్యమాన్ని నిర్వహించిన కేసీఆర్ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించాక బంగారు తెలంగాణ సాధనకు నడుంకట్టారు. దీర్ఘకాలం పరాయిపాలకుల పక్షపాతానికి గురైన తెలంగాణను అన్నింటా సమగ్రాభివృద్ధి చేయాలని కంకణం కట్టుకున్నారు. బంగారు తెలంగాణ అంటే మట్టిని బంగారంగా మార్చడం కాదు. బంగారంలాంటి పంటలు పండేరీతిలో భూమిని సారవంతంగా చేయడం. భూమిని నమ్ముకున్న రైతును మరింత బలపర్చడం. ఇందుకోసమే ఆయన రైతుకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నారు. తెలంగాణలో అవకాశమున్న ప్రతిచోట నీటిపారుదల ప్రాజెక్టులు నిర్మిస్తున్నారు. భారీ ఎత్తిపోతల పథకాల నిర్మాణం ➪ 2వ పేజీలో...

మళ్లీ మాదే పవర్

- వ్యక్తిగత ఆరోపణలతో మనస్తాపం చెందా
- రాజకీయాల్లోకి ఎందుకొచ్చానా అనిపిస్తోంది
- హిమాన్షు వ్యాపారం ఎప్పుడో ఆపేశాం
- నేరెళ్ల ఘటనపై నివేదిక వచ్చాక చర్యలు
- ముఖ్యమంత్రి కేసీఆర్ ఎవ్వరికీ భయపడరు
- బీజేపీతో మిత్రుత్వం, శత్రుత్వం లేదు
- మీడియాతో ఇష్టాగోష్టిలో మంత్రి కేటీఆర్



హరీష్‌రావుకు తనకు ఎలాంటి విభేదాలు లేవు. భవిష్యత్తులో ఇలాంటి వాటికి తావు లేదు. ప్రతి అంశంలోనూ తమ మధ్య సఖ్యత ఉంది. క్లారిటీతో ఉన్నాం. తాము అభివృద్ధిలో పోటీ పడుతున్నామని, ఎలాంటి విభేదాలకు అవకాశం లేదు.
\- మంత్రి కేటీఆర్

హైదరాబాద్, ఆంధ్రప్రభ: తనను, తన కుటుంబ సభ్యులపై వ్యక్తిగత ఆరోపణలు చేయడం బాధాకరమని రాష్ట్ర పరిశ్రమల, ఐటిశాఖ మంత్రి కేటీ రామారావు అన్నారు. తన కుమారుడు హిమాన్ష్ లావుగా ఉన్నాడని వ్యాఖ్యానించడం తనను ఎంతో కలచివేస్తోందని, లావుగా ఉన్నప్పటికీ ఎంతో ఆరోగ్యంగా ఉన్నాడని చెప్పారు. బుధవారం సచివాలయంలో కొందరు మీడియా ప్రతినిధులతో ఆయన ఇష్టాగోష్టిగా మాట్లాడారు. రాజకీయంగా విమర్శలు చేయడం సహజమేనని, కానీ కుటుంబ వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటూ వ్యక్తిగత విమర్శలకు దిగడం దుర్మార్గమని అన్నారు. ప్రతిపక్షాలు ప్రతి అంశాన్ని రాజకీయం చేస్తూ లబ్ధిపొందేందుకు ప్రయత్నిస్తున్నాయని, ఏ కార్యక్రమం చేసినా అవాస్తవాలతో నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కొన్ని సందర్భాల్లో రాజకీయాలకు ఎందుకు వచ్చానని బాధ పడుతున్నానని కేటీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు. హిమాన్ష్ మోటార్స్ 2011 నుంచే వ్యాపార లావాదేవీలు నిర్వహించడం లేదని, కేవలం సాంకేతికపరంగానే ఆ సంస్థ ఉన్నదని ఆయన స్పష్టంచేశారు. హిమాన్ష్ మోటార్ అనేది ట్రాక్టర్స్ మార్కెట్ చేసే సంస్థ మాత్రమేనని, దానికి ఎన్నో కార్లు, బైక్‌లకు సంబంధం ఏంటని ఆయన ప్రశ్నించారు. హిమాన్ష్ వ్యవహారాన్ని రాజకీయానికి వాడుకుంటూ తన వ్యక్తిగత అంశంపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ఆయన ➪ 9వ పేజీలో...

కృష్ణా జలాల విడుదలకు

కర్ణాటక ఓకే

మంత్రి హరీష్ లేఖకు పాటిల్ ఆమోదం



హైదరాబాద్, ఆంధ్రప్రభ: రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి హరీష్‌రావు వినతిపట్ల కర్ణాటక నీటి పారుదల శాఖ మంత్రి పాటిల్ సానుకూలంగా స్పందించారు. హైదరాబాద్ జంట నగరాల ప్రజలకు, నల్లొండ జిల్లా ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలకు తాగునీటి కోసం 15 టీఎంసీల నీటిని విడుదల చేయాలని కర్ణాటక ఇరిగేషన్ మంత్రికి హరీష్‌రావు లేఖ రాసిన విషయం విదితమే. నాగార్జునసాగర్ ప్రాజెక్టు సీఈ ఎస్ సునీల్ బుధవారం బెంగుళూరులో మంత్రి పాటిల్‌ను కలిసి లేఖ అందజేశారు. అయితే కర్ణాటకకు చెందిన కృష్ణా భాగ్య జలనిగమ్ ఎండీతో చర్చించాలని సీఈ సునీల్‌కు ➪ 9వ పేజీలో...



పేదల జీవన ప్రమాణాలతో ముడిపడి ఉన్న డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్దేశిత గడువు లోగా పూర్తిచేసి లబ్ధిదారులకు అప్పగిస్తే బంగారు తెలంగాణ నిర్మాణంలో కొంతమేరకు సఫలీకృతమైనట్టే.

డబుల్ స్పీడ్‌తో

డబుల్ బెడ్‌రూం ఇళ్లు

- 10 జిల్లాల్లో శరవేగంగా నిర్మాణం
- అదే స్ఫూర్తితో మిగతా జిల్లాల్లోనూ
- పాత జిల్లా కేంద్రాల్లో పురోగతి
- కొత్త జిల్లాల్లో వెనుకబాటు...
- ప్రగతి నివేదికపై సీఎం దృష్టి
- 2018 నాటికి రెండు లక్షల ఇళ్లు
- క్షేత్రస్థాయి స్థితిగతులపై కేసీఆర్ సర్వే
- ఎమ్మెల్యేలకు పర్యవేక్షణ బాధ్యత
- పకడ్బందీగా కార్యాచరణ అమలు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ప్రతిష్టాత్మక పథకం డబుల్ బెడ్‌రూం స్కీం డబుల్ స్పీడ్‌తో ముందుకెళ్తోంది. ఈ పథకంలో తలపెట్టిన 2లక్షల ఇళ్ళ నిర్మాణ పురోగతిపై స్వయంగా సీఎం కేసీఆర్ దృష్టి కేంద్రీకరించడంతో అధికార యంత్రాంగం నిబద్ధతను చాటుకుంటోంది. గడిచిన మూడు నెలల కాలంలో నిర్మాణ ప్రక్రియలో వేగం పుంజుకుంది. క్షేత్రస్థాయి స్థితిగతులపై ఎప్పటికప్పుడు సీఎం సర్వే నిర్వహిస్తున్నారు. తాజా సమాచారం మేరకు రాజధాని నగరంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా పది జిల్లాలు డబుల్ బెడ్‌రూం ఇళ్ళ నిర్మాణంలో దూసుకుపోతున్నాయి. సిద్ధిపేట, మేడ్చల్, సిరిసిల్ల, కామారెడ్డి, ఖమ్మం, వరంగల్ అర్బన్, నిజామాబాద్, జనగామ, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఎక్కువ ప్రాజెక్టులు పురోగమనం వైపు కొనసాగుతున్నాయి. మహబూబాబాద్, మెదక్, సంగారెడ్డి, సూర్యాపేట, ఆదిలాబాద్, భద్రాద్రి, జయశంకర్, పెద్దపల్లి, యాదాద్రి, వరంగల్ రూరల్ జిల్లాల్లో డబుల్ బెడ్‌రూం ఇళ్ళ నిర్మాణం ఇప్పుడిప్పుడే వేగం పుంజుకుంటోంది. కొత్త జిల్లాల్లో ప్రధానంగా జగిత్యాల, నాగర్‌కర్నూల్, ➪ 9వ పేజీలో...



ట్రాఫిక్ రూల్స్...

కాస్త ఊరట

7 రకాల ఉల్లంఘనలకు నో పాయింట్స్

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ట్రాఫిక్ ఉల్లంఘనలో పాయింట్ల విధానంపై ఆర్టీఏ అధికారులు పునరాలోచనలో పడ్డారు. కొన్ని రకాల ఉల్లంఘనలకు పాయింట్లు విధించరాదని నిర్ణయించారు. మరి కొన్ని ఉల్లంఘనలకు విధిస్తున్న పాయింట్లను తగ్గించాలని భావించారు. సవరించిన పాయింట్ల విధానాన్ని త్వరలోనే అమలు పర్చడానికి చర్యలు తీసుకుంటున్నారు. తనిఖీల్లో ➪ 10వ పేజీలో...



అమెజాన్‌లో

చేనేత వస్త్రాలు

తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం

హైదరాబాద్, ఆంధ్రప్రభ: రాష్ట్రంలో చేనేత వస్త్రాల మార్కెట్‌ను పెంచేందుకు అమేజాన్ సంస్థ ప్రభుత్వానికి సహకరించనుంది. రాష్ట్రంలో ఉత్పత్తయ్యే చేనేత వస్త్రాలను ఆన్‌లైన్ ద్వారా విక్రయించేందుకు తెలంగాణ ప్రభుత్వ చేనేత, టెక్స్‌టైల్ శాఖతో భాగస్వామ్య అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. రాష్ట్రంలో చేనేత వస్త్రాల ➪ 8వ పేజీలో...

ఔరా..!



స్వేచ్ఛకు సంకెళ్లా..?

- ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం దూరం చేసే శక్తుల ఆటకట్టిస్తాం
- చట్ట వ్యతిరేక శక్తులపై పోరాటం ఆగదు
- కాంగ్రెస్ అధినేత్రి సోనియా



న్యూఢిల్లీ: కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఎన్డీఏ సర్కారుపై మరోసారి నిప్పులు చెరిగారు. క్విట్ ఇండియా ఉద్యమ 75వ వార్షికోత్సవం సందర్భంగా లోక్‌సభలో ప్రసంగించిన సోనియా... దేశంలో ప్రస్తుత పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయని అన్నారు. దేశంలో చట్ట వ్యతిరేక శక్తులు రాజ్యమేలుతున్నాయని ఆరోపించారు. ఇలాంటి శక్తులకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరముందన్నారు. స్వాతంత్ర్య సమర యోధులు కలలుగన్న భారత్ ఇది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని శక్తుల కారణంగా స్వేచ్ఛగా జీవించాల్సిన ప్రజలు భయపడుతూ బతుకుతున్నారనిపరోక్షంగా ➪ 9వ పేజీలో...

2022 నాటికి

నయా భారత్



సృష్టించేందుకు కష్టపడండి • దేశ ప్రజలకు మోడీ పిలుపు

న్యూఢిల్లీ: కులం,మతం,అవినీతి రహితంగా 2022 నాటికి నయా భారత్‌ను సృష్టించేలా దేశ ప్రజలు కష్టపడాలని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చారు. ఆమేరకు ప్రతిజ్ఞ చేయాలని బుధవారం క్విట్ ఇండియా ఉద్యమం 75వ వార్షికోత్సవం సందర్భంగా సూచించారు. 1942లో మహాత్మా గాంధీతో పాటు చారిత్రక క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న వారందరికీ సెల్యూట్ చేశారు. ప్రజలు దీని నుంచి స్ఫూర్తి పొందాలని మోదీ అన్నారు. గాంధీ నేతృత్వంలో స్వాతంత్ర్యం కోసం దేశ ప్రజలంతా ఒక్కతాటిపైకి వచ్చారంటూ ప్రధాని ట్వీట్ చేశారు. 1942లో వలసవాదం నుంచి భారత్ స్వాతంత్ర్యం ఆవశ్యకత ఏర్పడిందని, 75 ఏళ్ళ తర్వాత సమస్యలు , పరిస్థితులు వేరుగా ➪ 9వ పేజీలో...

సత్యం బ్రూయాత్, ప్రియం బ్రూయాత్
నబ్రూయాత్ సత్యమప్రియం, ప్రియంచ నానృతం బ్రూయాత్

ఆంధ్రప్రభ

గురువారం 10 ఆగస్టు 2017

మంచిమాట సహనం అన్నది అసహనాన్ని దాచే కళ. ● ఫ్రాంక్లిన్ జోన్స్

నిరంతర వార్తా స్రవంతుల్లో గోష్ఠులు, చర్చల్లో ఈ అంశం ప్రధానాంశంగా మారింది. దాంతో ప్రభుత్వం వేరే మార్గం లేక నాలుగు రోజుల తర్వాత అరెస్టు చేసి ఛార్జిషీట్ దాఖలు చేశారు. అతడు అధికార పార్టీ నాయకుని కుమారుడు కావడం వల్ల అతడిని చాలా మంది వెనకేసుకొచ్చారు. బీజేపీ హర్యానా శాఖ ఉపాధ్యక్షుడు రామ్‌వీర్ భట్టి అయితే, తప్పంతా ఆమెదే అన్నట్టుగా మాట్లాడారు. కారులో అయితే మాత్రం ఏం అర్ధరాత్రి వరకూ ఆమె అలా తిరగడం తప్పు కాదా?అని ప్రశ్నించారు.అర్ధరాత్రి వేళ ఆడది ఒంటరిగా నడిరోడ్డుపై నడిచి వెళ్ళగలిగినప్పుడు మాత్రమే ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చినట్టు అని ఏనాడో జాతిపిత గాంధీజీ అన్న మాటలు ఆయనకు ఎవరూ చెప్పి ఉండరు.

మృగాళ్ళ వేధింపులకు అంతం ఎప్పుడు?

నేరాలూ, ఘోరాలకు దేశ రాజధాని ఢిల్లీ చిరునామాగా మారి చాలా కాలమైంది. ఇప్పుడు ఇతర నగరాలు కూడా ఆ జాబితాలో చేరుతున్నాయి. ఢిల్లీలో ఐదేళ్ళ క్రితం ఫిజియో థెరపీ కాలేజీ విద్యార్థినిపై జరిగిన లైంగిక దాడి సంఘటన దేశాన్ని కుదిపేసింది. దేశవ్యాప్తంగా మహిళా సంఘాలు ఉద్యమాలు జరపడంతో ప్రభుత్వం దిగివచ్చి నిర్భయ చట్టాన్ని తీసుకుని వచ్చింది. అయినా ఆ చట్టాన్ని ఎవరూ ఖాతరు చేయడం లేదు. మహిళలపై ఢిల్లీలోనే కాక, ముంబాయి, చండీగఢ్ వంటి మహానగరాల్లో నిర్భయంగా దాడులు చేస్తూనే ఉన్నారు. వేధింపులకు పాల్పడుతూనే ఉన్నారు. ఈ క్రమంలోనే ఇప్పుడు చండీగఢ్‌లో వర్ణికా కుందు అనే మహిళను అర్ధరాత్రి వేళ వికాశ్ బరాలా అనే యువకుడు కారులో వేటాడి వేధించాడు. అతడు బీజేపీ హర్యానా శాఖ అధ్యక్షుడు సుభాష్ బరాలా కుమారుడు కావడం వల్ల అతడిని పోలీసులు అరెస్టు చేయడానికి నాలుగు రోజుల పాటు తాత్సారం చేశారు. నిరంతర వార్తా స్రవంతుల్లో గోష్ఠులు, చర్చల్లో ఈ అంశం ప్రధానాంశంగా మారింది. దాంతో ప్రభుత్వం వేరే మార్గం లేకనాలుగు రోజుల తర్వాత అరెస్టు చేసి ఛార్జిషీట్ దాఖలు చేశారు. అతడు అధికార పార్టీ నాయకుని కుమారుడు కావడం వల్ల అతడిని చాలా మంది వెనకేసుకొచ్చారు. బీజేపీ హర్యానా శాఖ ఉపాధ్యక్షుడు రామ్‌వీర్ భట్టి అయితే, తప్పంతా ఆమెదే అన్నట్టుగా మాట్లాడారు. కారులో అయితే మాత్రం ఏం అర్ధరాత్రి వరకూ ఆమె అలా తిరగడం తప్పు కాదా?అని ప్రశ్నించారు.అర్ధరాత్రి వేళ ఆడది ఒంటరిగా నడిరోడ్డుపై నడిచి వెళ్ళగలిగినప్పుడు మాత్రమే ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చినట్టు అని ఏనాడో జాతిపిత గాంధీజీ అన్న మాటలు ఆయనకు ఎవరూ చెప్పి ఉండరు. ఇలాంటి వాళ్ళు అసలు గాంధీజీ అంటే ఎవరని ప్రశ్నించినా ఆశ్చర్యం లేదు. అధికారంలో ఉన్న రాజకీయ నాయకుల అండ వల్లే మహిళలపై లైంగిక దాడులు జరుగుతున్నాయన్నది తిరుగులేని వాస్తవం. నిర్భయ చట్టం కింద నమోదైన కేసులన్నీ నీరు గారిపోవడానికి రాజకీయ జోక్యమే కారణమన్నది బహిరంగ రహస్యం. తన కారును వెంబడించి డోర్ మీద బాదిన వ్యక్తుల గురించి ఆమె అందరిలాగా సరిపెట్టుకోకుండా, పోలీసులకు ఫిర్యాదు చేసింది.ఆకతాయిల వేధింపులకు వణికిపోవడం, ఒంటరిగా కూర్చుని విలపించడం వంటి పాతకాలపు పద్ధతులకు స్వస్తిచెప్పి ఆమె ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేసింది. అయితే, ఆమె ఫిర్యాదును నమోదు చేయడానికి పోలీసులు చాలా సేపు తటపటాయించారు. నిరంతర వార్తాస్రవంతుల్లో ఈ సంఘటన గురించిన కథనాలు నిర్విరామంగా కొనసాగి ఉండకపోతే కేసును చప్పగా చల్లార్చేవారు. ఇప్పటికే నిందితునిపై నమోదు చేసిన కేసు సెక్షన్లు బలహీనంగా ఉన్నాయని ఆమె తరఫు బంధుమిత్రులు ఆరోపించిన దాంట్లో అసత్యం లేకపోవచ్చు. ఆమె కారును అటకాయించిన నిందితులు డోర్ తెరిచేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో పోలీసులు రావడంతో ఆమె వారికి చిక్కలేదు. నేరానికి పాల్పడిన వికాశ్, అతడి మిత్రుడు ఆశిస్ కుమార్‌లు ఇద్దరూ తాగి ఉన్నారన్న అభియోగాలు మాత్రం నమోదు చేయడాన్ని బట్టి ఈ అనుమానం కలుగుతోంది. మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం నేరమే కానీ, ఆ నేరం చేసిన వారెంతో మంది తమ పలుకుబడి, అధికారంతో బయటపడుతున్నారు. అందుకే వారికి చట్టాలన్నా, పోలీసులన్నా రవ్వంతైనా భయం లేకుండా పోతోంది. పోలీసుల్లో నిబద్ధతతో పని చేసేవారు కూడా నిక్కచ్చిగావ్యవహరించి చిక్కుల్లో పడిన సందర్భాలు కోకొల్లలు. చట్టాన్ని అతిక్రమించేవారిలో విఐపి కుటుంబాలకు చెందిన వారు మాత్రమే కాకుండా, ఆటో, క్యాబ్ డ్రైవర్లు, తదితరులు కూడా ఉంటున్నారు. అలాంటి వారి గురించిన కథనాలు క్రైమ్ స్టోరీలు, పోలీసు డైరీల పేరిట మళ్ళీ టెలివిజన్ చానల్స్‌లోనే వీక్షకులకు కల్పిత పాత్రలంటూ చూపుతున్నారు. సమాజంలో జరుగుతున్నవే చూపుతున్నామనీ, ఎవరినీ ఉద్దేశించినవి కావని ముందుగా ఓ ప్రకటన విడుదల చేస్తుంటారు. ఇదంతా చక్రభ్రమణంలా సాగిపోతోంది. ఇలాంటి వాతావరణంలో ఉద్యోగినులు, ఉన్నత విద్యను అభ్యసించే యువతులకు రక్షణ ఎక్కడ? ఇలాంటి వారి కోసమే తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ మహానగరంలో షీ-టీమ్స్ అనే బృందాలను ఏర్పాటు చేసింది. ఆడవారికి భరోసా కల్పించే ఈ బృందాల పని తీరు ఇప్పటికే చాలా మంది ప్రశంసలను అందుకుంది. మహిళలను వెంబడించడం, వేధించడం వంటి ఆకతాయి పనులకు పాల్పడే వారిని కనుగొని వారిని చట్టానికి పట్టి ఇవ్వడమే ఈ బృందాల పని.వర్ణికా కుందు తన కుమార్తె వంటిదంటూ నిందితుడు వికాశ్ తండ్రి సుభాష్ బరాలా పేర్కొంటూనే ఆమె తండ్రి హర్యానా మాజీ ముఖ్యమంత్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు హోడా సన్నిహితుడంటూ రాజకీయ రంగు పులిమేందుకు ప్రయత్నిస్తున్నారు. నిజానికి బాధితురాలు రాజకీయనాయకుని కుమార్తె కాదు. సీనియర్ ఐఏఎస్ అధికారి కుమార్తె. ఆమె ఫిర్యాదుకే పోలీసుల నుంచి సరైన స్పందన లేనప్పుడు ఇక సామాన్య కుటుంబం నుంచి వచ్చిన మహిళలకు దిక్కెవరు? చండీగఢ్, ఢిల్లీ, బెంగళూరు, ముంబాయి వంటి మహానగరాల్లో ఉద్యోగాలు చేసే మహిళలకు రక్షణ కోసం హైదరాబాద్ మాదిరిగా షీ-టీమ్స్ చురుకుగా పని చేసేట్టు చర్యలు తీసుకోవాలి. వేధింపుల కేసులో నిందితులు ఎంతటి పెద్దవారైనా వారికి చట్టప్రకారం శిక్ష పడేట్టు చూడాలి. వర్ణిక జరుపుతున్న పోరాటానికి ఇప్పటికే ప్రధాన నగరాల్లో మహిళా సంఘాలు మద్దతు ప్రకటించాయి. నిర్భయ కేసులో మాదిరిగా ఈ కేసులోనూ నిందితులకు కఠినశిక్ష పడేట్టు చూడాలి. నిందితులు ఎంత పెద్దల కుమారులైనా వారికి వ్యతిరేకంగా వర్ణిక జరుపుతున్న పోరాటానికి అన్ని వర్గాల వారూ మద్దతు ఇచ్చినప్పుడే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నివారించడం సాధ్యమవుతుంది.

ప్రతిపక్షాలకు సమాధానం

కేసీఆర్ జలకవచం

విజయం ప్రయాణమే తప్ప గమ్యం కాదనే స్పృహ కేసీఆర్‌కు మెండు. తరతరాలుగా తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దడానికి ప్రత్యేక రాష్ట్రం ఒక మజిలీ మాత్రమే. ఇంకా సంపూర్ణ తెలంగాణ ఏర్పడలేదు. ఆకలి, ఆత్మహత్యలు లేని తెలంగాణను ఏర్పరచుకోవలసి ఉన్నది. ఆకుపచ్చని తెలంగాణా కోసం పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ తోనూ, ఢిల్లీతోనూ మడమ తిప్పని పోరాటం సాగించాల్సుంది. తెలంగాణ రాష్ట్ర అవతరణొక్కటే సర్వరోగ నివారిణి కాదన్న అవగాహన కూడా ప్రాంతీయ ఆత్మాభిమాన ఉద్యమ నాయకుడు కేసీఆర్ కు ఉన్నది. తెలంగాణ చుట్టూ దుర్భేద్యమైన 'జలకవచం' నిర్మాణానికి ఆయన పూనుకున్నారు. అటు కాళేశ్వరం, ఇటు పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టులు పూర్తయితే ఉత్తర, దక్షిణ తెలంగాణ ప్రాంతాలను కలిపే జలకవచమే రూపొందుతుంది. ఈ జలకవచం కాంగ్రెస్‌తో సహా ఎలాంటి రాజకీయ శక్తుల దండ యాత్ర నుంచైనా టి.ఆర్. ఎస్. ను సునాయాసంగా రక్షించగలదని ముఖ్యమంత్రి కెసిఆర్, ఇరిగేషన్ మంత్రి హరీశ్ రావు బలంగా నమ్ముతున్నారు.

సాగునీటి రంగంలో కనిపిస్తున్న యుద్ధవాతావరణం సహజంగానే ప్రతిపక్షాలకు నచ్చని వ్యవహారం. మింగుడుపడని సంగతి. కేసీఆర్ 'జలకవచం' వచ్చే ఎన్నికల్లో తమ పాలిట 'యమపాశం' కావచ్చునన్న బెంగ వారికి పట్టుకుంది. తెలంగాణ ఏర్పడక ముందు ఈ ప్రాంతం నెర్రెలు బారిన నేల. ఒక పథకం ప్రకారమే తెలంగాణ ప్రకృతి వనరులను ధ్వంసం చేస్తూ వచ్చారు. నీళ్ల మీద, నిధుల మీద, నియామకాల మీద పరాయి పెత్తనం సాగింది. తెలంగాణ సంస్కృతిని దెబ్బతీశారు. వందలాది ఏళ్లుగా తెలంగాణ పల్లెలకు ఆహారాన్ని ఖాయ పరచిన గొలుసు కట్టు చెరువులు ఒక సాంస్కృతిక చిహ్నం. మిషన్ కాకతీయతో ఒక కొత్త ఆశను కేసీఆర్



నిర్మిస్తున్నారు.

కోటి ఎకరాలకు సాగు నీరిచ్చే లక్ష్యంతో ఇరిగేషన్ ప్రాజెక్టులు కడుతుంటే కాంగ్రెస్ నాయకులు అడ్డుపడుతున్నారు. రైతుల పక్షపాతి ఎవరో? రైతు వ్యతిరేక 'పక్షులు'ఎవరో తేలాలి. మరి కాంగ్రెస్ పార్టీ ఏమి కోరుకుంటున్నది? రైతుల మేలా? కీడా? ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో శ్రీరాం సాగర్ ఉత్తర తెలంగాణ వ్యవసాయానికి పెద్ద దిక్కు.. ఏకైక సాగునీటి వనరు. శ్రీరాంసాగర్ రిజర్వాయర్లో పూడిక వల్ల నిల్వ సామర్థ్యం పతనమైంది. దీనివల్ల శ్రీ రాం సాగర్ లక్ష్యం నెరవేరలేదు. కేసీఆర్ ముందు చూపుతో అటు భారీ, మధ్య తరహా ప్రాజెక్టుల నిర్మాణంతో పాటు ఇటు చిన్న తరహా నీటి పారుదల వ్యవస్థను పటిష్టం చేసే యజ్ఞాన్ని ప్రారంభించారు. వేలాది చిన్నతరహా జలాశయాలు, నిర్మాణాలు, వందలాది ఏళ్ళుగా ఉనికిలో ఉన్నాయి. ఆ వనరులను నిర్వహించుకోవడానికి, వాటిని కాపాడుకోవడానికి కూడా ప్రజల దగ్గర గొప్ప పరిజ్ఞానం, అనుభవమూ ఉన్నాయి. కావలసిందల్లా ప్రభుత్వ సహకారం, మద్దతు. కేసిఆర్ ఎంతో అధ్యయనం చేసిన తర్వాతే ఆయా సహజ వనరులను,

ప్రకృతితోతెలంగాణాజనజీవితంపెనవేసుకున్నఅనుబంధాన్నిపునరుద్ధరిస్తున్నారు.. ఉత్తర తెలంగాణాకు వరప్రదాయినిగా గుర్తింపు పొంది ఆశించిన ఫలితాలివ్వని ఎస్.ఆర్.ఎస్.పి.కి టి ఆర్ ఎస్ ప్రభుత్వం పునర్జన్మ ఇస్తోంది. అందుకే కేసీఆర్ పై కాంగ్రెస్ పగ బట్టింది. సాధారణంగా ప్రాజెక్టులు సకాలంలో, ఇంకా వేగంగా పూర్తి చేయాలనో ప్రతిపక్షా లు ఆందోళన చేస్తాయి. కానీ ప్రాజెక్టులను నిలుపుదల చేయాలంటూ తెలంగాణలో కేసులు వేస్తున్నారు. ఇదొక వైచిత్రి.

వలసీకరణ వల్ల, ఆధునిక అభివృద్ధి విధానాల వల్ల, వనరుల క్షీణత వల్ల గత మూడు, మూడున్నర దశాబ్దాలుగా కొత్తగా తెర పైకి వస్తున్న మార్పులు, సమస్యలను గుర్తించడంలో కమ్యూనిస్టులు విఫలమయ్యారు. ప్రధాన స్రవంతి రాజకీయ పార్టీలకు అధికారమే లక్ష్యం. అంతిమ గమ్యమూ. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని చూస్తే జాలేస్తుంది. ఆ పార్టీని జాతీయ స్థాయిలో పట్టి పీడిస్తున్న సమస్యలే ఇక్కడ కూడా పీడిస్తున్నాయి. టిఆర్ఎస్‌ను ఢీ కొనే దీర్ఘకాలిక వ్యూహం లేనందు వల్ల తెలంగాణ కాంగ్రెస్ చతికిల పడుతోంది. పోరాట పటిమ లేకపోవడం, అంతటా ఒక 'ఫీల్ గుడ్' వాతావరణం ఉండడంతో కేసీఆర్ తో తలపడే ప్రణాళికలు లేవు. అధికారంలోకి ఎలా రాగలమో వాళ్ళకు తెలియడం లేదు. మూడేళ్ళ పరిపాలన తర్వాత కూడా టి ఆర్ ఎస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత కాంగ్రెస్ ఆశించిన రీతిలో లేదు. అక్కడక్కడా చెదురుమదురుగా అరకొర సమస్యలు, అసంతృప్తి ఉన్నా కేసీఆర్ వాటిని పెల్లుబకకుండా చూస్తున్నారు. పైగా కేసీఆర్ నాయకత్వంపైటీఆరెస్‌లో తిరుగులేని మద్దతు ఉన్నది. పార్టీలో అసమ్మతి ఛాయలు లేవు. కేటీఆర్, హరీశ్ రావు ల మధ్య 'అగాధం'ఆశించిన వారికి నిరాశే మిగులుతున్నది. కేసీఆర్ అంతః పురంలో లుకలుకలు లేవు. కేసీఆర్ కు అటు ప్రభుత్వం లోనూ, ఇటు పార్టీ లోనూ పరిస్థితులు సానుకూలంగా ఉన్నాయి. గతంలో తెలంగాణ నాయకులకు చాణక్యమూ, చాకచక్యమూ లేదు. చేతగాని వ్యక్తిత్వం, పటేల్‌తనంతో పాటు ఎడ్డితనం, దొరతనం తో పాటు ప్రపంచం తెలియని అజ్ఞానం పుష్కలంగా ఉన్నాయి. అందువల్ల తెలంగాణ నాయకత్వం అనేక పరిమితుల వల్ల ముందుకు పోలేదు. తెలంగాణేతరుల అఘాయిత్యం, దాష్టీకం, తెలంగాణ వాళ్ళను ముందుకు పోనివ్వకుండా కట్టడి చేయగలిగిన కిలాడితనం అడుగడుగునా ఉన్నాయి. వాటన్నింటినీ టి ఆర్ ఎస్ నిర్మాత కే సి ఆర్ ఢీ కొంటున్నారు. అద్భుతమైన చాకచక్యాన్ని, చాణక్య నీతిని ప్రదర్శిస్తున్నారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన హేమాహేమీలైన రాజకీయ నాయకులు, ఉద్దండులు కెసిఆర్ తెలివి తేటలకు, ప్రత్యర్థులకు ఊపిరిసలపనివ్వకుండా రచిస్తున్న వ్యూహాలకు నివ్వెరపోతున్నారు. తెలంగాణ నాయకుల సమర్థత పైన ఎంతో అపనమ్మకం ఉండేది. ఆ విధంగా తెలంగాణేతర మీడియా విస్తృతంగా ప్రచారమూ చేసింది. కెసిఆర్ ఆ ప్రచారాన్ని అతి తక్కువ సమయంలోనే ధ్వంసం చేయగలిగారు.

ఎస్.కె.జకీర్
జర్నలిస్ట్.



పెద్దల ఎన్నికలో ఈసీ పెద్దరికం!



గుజరాత్ అసెంబ్లీ నుంచి రాజ్యసభకు నాలుగుసార్లు సునాయాసంగా ఎన్నికైన అహ్మద్ పటేల్ చివరివరకూ నరాలు తెగే ఉత్కంఠతో అర్ధరాత్రి హై డ్రామా మధ్య ఐదవసారి ఎన్నికయ్యారు. ఆయన ఓటమి ఖాయమైనట్టేనంటూ ఓట్ల లెక్కింపు ప్రారంభం నుంచి పదే పదే బ్రేకింగ్ న్యూస్ పేరిట వార్తలు వెలువడ్డాయి. ఆయన ఓడిపోయినట్టేనని కమలనాథులు పండుగ జరుపుకున్నారు కూడా. అయితే, కాంగ్రెస్ తిరుగుబాటు ఎమ్మెల్యేలు ఇద్దరు బీజేపీ మూడో అభ్యర్థి బలవంత్‌సింగ్ రాజ్‌పుట్‌కి వేసిన ఓటును బీజేపీ నాయకులకు చూపిస్తూ రహస్య కెమెరాకు చిక్కడంతో పరిస్థితి తిరగబడింది. అయితే, ఈ ఇద్దరు ఎమ్మెల్యేల వ్యవహారాన్ని బీజేపీ వారు సీరియస్‌గా తీసుకోలేదు. కాంగ్రెస్ నుంచి మాజీ మంత్రి చిదంబరంతో సహా సీనియర్ నాయకులంతా రంగంలోకి దిగి తమ వద్ద ఉన్న సాక్ష్యాధారాలన్నీ ఎన్నికల సంఘం ముందు ఉంచి ఆ ఇద్దరు ఎమ్మెల్యేలనూ అనర్హులుగా ప్రకటించాలని పట్టుపట్టారు. ఎన్నికల్లో ఇలాంటివన్నీ సాధారణమే కనుక, వారి అభ్యర్థనను ఎన్నికల సంఘం తోసిపుచ్చుతుందని అంతా అనుకున్నారు. ఎన్నికల సంఘం స్వతంత్ర ంగా పని చేస్తోందంటూ ఆనాడు యూపీఏ నాయకులు ప్రకటనలతో హోరెత్తించేవారు. ఇప్పుడు ఎన్‌డియే నాయకులు కూడా అదే మాదిరి ప్రకటనలతో నమ్మబలుకుతున్నారు. ఈ నేపథ్యం నుంచి చూసినప్పుడు అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీ వారి వాదనకు ఎన్నికల సంఘం తలొగ్గుతుందన్న అభిప్రాయం జనంలో నాటుకుని పోయింది. కాని, గుజరాత్ రాజ్యసభ ఎన్నికల్లో కేంద్ర ఎన్నికల సంఘం నిజంగానే స్వతంత్రంగా వ్యవహరించి తన ప్రతిపత్తిని నిలబెట్టుకుంది. ఆ ఇద్దరు ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించడం, అహ్మద్ పటేల్ తన చాణక్యాన్ని వినియోగించుకుని రాష్ట్ర శాసనసభలో ఉన్న జనతాదళ్(యు) ఏకైక శాసనసభ్యుడు చోటు వాసవను తన వైపునకు తిప్పుకోవడం వల్ల ఫలితం ఆయనకు అనుకూలంగా వచ్చింది. ఈ మొత్తం వ్యవహారంలో ఎన్నికల సంఘం నిష్పాక్షికంగా వ్యవహరించడం వల్లనే ఫలితం తిరగబడింది. దాంతో ఎన్నికలు జరిగిన మూడు రాజ్యసభ స్థానాలను తమ పార్టీ ఖాతాలో వేసుకునేందుకు బీజేపీ జాతీయాధ్యక్షుడు అమిత్ షా సాగించిన యత్నాలు ఫలించలేదు.గుజరాత్ శాసనసభనుంచి రాజ్యసభలోని మూడు స్థానాలకు జరిగిన ఎన్నికల్లో బీజేపీ జాతీయాధ్యక్షుడు అమిత్ షా, కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ విజయం సాధించినప్పటికీ దాని నుంచి వచ్చిన ఆనందాన్ని ఆస్వాదించలేకపోయారు.

ఇదే మొదటిసారి:


ప్రధానమంత్రి నరేంద్రమోడీకి ప్రియశిష్యునిగా పేరొందిన షా రాజకీయ వ్యూహం బెడిసికొట్టడం గడిచిన మూడేళ్ళలో బహుశా ఇదే మొదటి సారి. పార్టీలో ద్వితీయ శ్రేణి నాయకునిగా ఉన్న అమిత్‌షా అంచెలంచెలుగా ఎదగడానికి మోడీ ఇచ్చిన ప్రోత్సాహం, స్వేచ్ఛే కారణమన్న సంగతి జగద్విదితం. దేశ రాజకీయ చిత్ర పటంలో కాంగ్రెస్‌కి స్థానం లేకుండా చేయడానికి అమిత్‌షా ముక్త్ కాంగ్రెస్ నినాదాన్ని ఇచ్చారు. దాన్ని ఆచరణలో పెట్టేందుకు ఆయనకు మోడీ సంపూర్ణ స్వేచ్ఛ, అధికారాలు ఇచ్చారు. ఉత్తరప్రదేశ్ లోక్‌సభ స్థానాల్లో 80కి 71 స్థానాలు సాధించి మోడీ నమ్మకాన్ని అమిత్ నిలబెట్టుకున్నారు. ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో కూడా బీజేపీకి 300 పైగా స్థానాలు రావడానికి అమిత్ షా వ్యూహమే కారణం. గోవా, మణిపూర్‌లలో కాంగ్రెస్ అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ, ఫిరాయింపులను ప్రోత్సహించడం ద్వారా ఆ రెండు రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వాలు ఏర్పడేందుకు అమిత్ వ్యూహం దోహదం చేసింది. ఉప రాష్ట్రపతి పదవికి కేంద్ర మంత్రి ఎం. వెంకయ్యనాయుడు విముఖంగా ఉన్నా, ఆయనను ఒప్పించేట్టు చేయడంలో మోడీకి సలహాలిచ్చింది అమిత్ షాయే. అంచెలంచెలుగా ఎదిగి మోడీ కేబినెట్‌లో చేరేందుకు రంగాన్ని సిద్ధం చేసుకుంటున్న అమిత్‌షా గుజరాత్ నుంచి జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో గెలుపొందినప్పటికీ, రాష్ట్రంలో కాంగ్రెస్ తన స్థానాన్ని తిరిగి నిలబెట్టుకోవడం అమిత్ షాకు మింగుడు పడటంలేదు. ఇంకేముంది కాంగ్రెస్ పని అయిపోయిందన్న విజయ దరహాసంతో ముందుకు సాగుతున్న అమిత్ షా ముఖం, గుజరాత్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి అహ్మద్ పటేల్ ఎన్నిక కావడంతో పాలిపోయింది. అహ్మద్ పటేల్ రాజ్యసభకు ఎన్నిక కావడం ఇది ఐదో సారి.

కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీకి రాజకీయ వ్యవహారాల కార్యదర్శిగా ఆయన పదేళ్ళ యూపీఏ పాలనలో కేంద్రంలో చక్రం తిప్పారు. ఎంతోమంది కేంద్ర మంత్రులు, ఎంపీలు, ముఖ్యమంత్రులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సోనియాగాంధీని కలుసుకోవడానికి వచ్చినప్పుడు వారందరినీ గంటల తరబడి నిరీక్షింపజేసిన ఘనుడు ఆయన. అలాగే, సోనియాగాంధీకి పార్టీ వ్యవహారాల్లోనే కాకుండా, రాష్ట్రాల్లో పార్టీ నాయకుల బలాబలాల గురించి, వారి సామర్థ్యాల గురించి నివేదికలు అందించిన పండిన అనుభవం ఆయనది. అలాగే, ప్రత్యర్థులను ఎలా చిత్తు చేయాలో, ఎత్తుకు పై ఎత్తులు ఎలా వేయాలో ఆయనకు కరతలామలకం. అదే సందర్భంలో సోనియాగాంధీకి మందర మాదిరిగా సలహాలిచ్చి ఆమెను పెడతోవ పట్టిస్తున్నారన్న అపవాదు కూడా ఆయన ఎదుర్కొంటున్నారు. ఆయనను ఓడిస్తే సోనియా కుడిభుజం పోయినట్టేనని కమలనాథులు భావించారు. అదే సందర్భంలో అహ్మద్ పటేల్ బాధితుల్లో అమిత్ షా మొట్టమొదటి వారు. గుజరాత్‌లో మోడీ హయాంలో జరిగిన ఎన్‌కౌంటర్లపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్),సీబీఐ విచారణ జరిపించేట్టు సోనియాకు సలహాలు ఇచ్చింది కూడా అహ్మద్ పటేలేనన్న వార్తలు అప్పట్లో వచ్చాయి. రాజకీయ వ్యవహారాల్లో సోనియా పూర్తిగా అహ్మద్ పటేల్‌పైనే ఆధారపడి నిర్ణయాలు తీసుకుంటారన్నది అందిరకీ తెలిసిన వాస్తవం. అలాంటి కీలక స్థానంలో ఉన్న వ్యక్తిని ఓడించి, అచేతనుణ్ణి చేస్తే, సోనియాని దెబ్బతీసినట్టు అవుతుందని అమిత్ షా భావించారు. అంతేకాక, తన కుమారుడు రాహుల్ గాంధీకి పార్టీ ఉపాధ్యక్ష పదవి ఇచ్చినా, ఆయన పార్టీ వ్యవహారాల్లో చొరవ తీసుకోకపోవడం, సొంతంగా వ్యూహరచన చేసే దక్షత ఆయనకు లేకపోవడం వల్ల ఇప్పటికీ సోనియా అహ్మద్ పటేల్ వంటి బయటి వ్యక్తులపైనే ఆధారపడుతున్నారు. మోడీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అధికారిణులపై నిఘా పెట్టించింది అమిత్ షాయేనని సోనియాకు నూరి పోసింది కూడా అహ్మద్ పటేలే. దాంతో మోడీ చర్యపై విచారణకు ఆనాటి యూపీఏ ప్రభుత్వం విచారణ జరిపించడం, ఆయన ఇరుకున పడటం జరిగింది. ఒకే రాష్ట్రం వారు కావడం వల్ల అహ్మద్ పటేల్, అమిత్ షా మధ్య ఉన్న సహజ వైరాన్ని రాజ్యసభ ఎన్నికలు మరింత పెద్దవి చేశాయి. అహ్మద్ పటేల్‌ని ఓడించేందుకు అమిత్ షా పక్కా వ్యూహాన్ని రూపొందించారు. ఒకప్పుడు బీజేపీలో కీలక పాత్ర వహించి ఇరవై ఏళ్ళ క్రితం కాంగ్రెస్‌లో చేరిన వృద్ధ నాయకుడు శంకర్‌సింగ్ వాఘేలాని ఆ పార్టీ నుంచి బయటకు వచ్చేట్టు ప్రోత్సహించారు. వాఘేలాకూ, ప్రధాని మోడీకీ మధ్య పాత వైరాలు ఉన్నప్పటికీ, అవి మరిచి పోయి ఇద్దరూ చేతులు కలిపేందుకు రంగాన్ని సిద్ధం చేశారు. యూపీఏ కేంద్ర మంత్రిగా రాష్ట్రంపై తన పట్టు నిలబెట్టుకున్న వాఘేలా వచ్చే అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తనను ముఖ్యమంత్రిగా చేయాలని పట్టుబట్టారు. ఈ విషయమై సోనియాగాంధీ స్పష్టమైన హామీ ఇవ్వలేదు. పార్టీ అధికారంలోకి వస్తే అప్పటి శాసన సభ్యుల మనోభావాలు తెలుసుకున్న తర్వాతే ముఖ్యమంత్రి ఎంపిక జరుగుతుందని ఆమె వాఘేలాకు స్పష్టం చేశారు. సోనియా గట్టి హామీ ఇవ్వకపోవడం, మరోవైపు అమిత్ షా ప్రభుత్వంలో కీలకమైన పదవులు ఇప్పిస్తానని ఆశ జూపడం వల్ల వాఘేలా రాజ్యసభ ఎన్నికకు పదిహేను రోజుల ముందు కాంగ్రెస్‌కి గుడ్‌బై చెబుతున్నట్టు ప్రకటించారు. ఆయనతో పాటు ఆరేడుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా వైదొలగారు. అలా వైదొలగిన వారిలో బల్వంత్‌సింగ్ రాజ్‌పుట్‌ని తమ పార్టీ మూడో అభ్యర్థిగా నిలబెట్టారు. పటేల్‌ని ఓడించడమే లక్ష్యంగా అమిత్ షా పన్నిన వ్యూహంలో రాజ్‌పుట్ పాచికయ్యారు..దాంతో


అహ్మద్ పటేల్ గెలుపొందడానికి అవసరమైన 45 ఓట్లు వచ్చాయి. అమిత్ షాకు బీజేపీ ఎమ్మెల్యే కోటాదిత్య అనే బీజేపీ శాసన సభ్యుడు కూడా షాకిచ్చారు. అమిత్ షా వ్యూహకర్త అయినప్పటికీ, గుజరాత్‌లో ఆయన కన్నా మంచి వ్యూహకర్తగా, కేంద్ర ప్రభుత్వాన్ని నడిపిన శక్తికి రాజకీయ వ్యవహారాల కార్యదర్శిగా వ్యవహరిస్తున్న అహ్మద్ పటేల్ ముందు అమిత్ వన్నీ కుప్పిగంతులేనని ఈ ఎన్నిక రుజువు చేసింది. మరో వంక బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ మాటను పార్టీ ఎమ్మెల్యే గౌరవించకపోవడంతో ఆయన పరువు పోయింది.

-ఎ.పి.





'జయ' ధ్వానాల మాటున కాషాయ రాగం



తమిళనాడులో జయలలిత ఆసుపత్రిలో చేరినప్పుడు తెరలేచిన అనిశ్చిత వాతావరణం ఆమె కన్నుమూసిన తరువాత కూడా కొనసాగుతోంది. సభలో పూర్తి మెజారిటీ ఉండి కూడా అధికార అన్నాడీఎంకే ప్రభుత్వ మనుగడపై అనుమానాలూ, రకరకాల ఊహాగానాలూ చెలరేగుతున్నాయి. జయలలిత వారసురాలిగా చెప్పుకుని పార్టీపై పట్టు సాధించిన చిన్నమ్మ శశికళ ఈ అనిశ్చితపరిస్థితికి ఇప్పటికీ కేంద్రబిందువుగానే ఉన్నారు. జయ మరణానంతరం వెంటనే పదవిని చేపట్టడానికి రంగం సిద్ధం చేసుకుని కూడా అనివార్య పరిస్థితులలో పన్నీరుసెల్వానికి సింహాసనం అప్పగించిన శశికళ, అక్రమ ఆస్తుల కేసులో జయ వారసురాలిగా జైలుకు వెళ్లారు. పన్నీరు సెల్వం తనని ధిక్కరించడంతో పళనిస్వామిని ముఖ్యమంత్రిగా నియమించి వెనకనుంచి చక్రం తిప్పుదామనుకున్నారు. తన మేనల్లుడు టిటివి దినకరన్‌ను పళనిస్వామి స్థానంలో కూర్చోబెట్టి పూర్తిగా ప్రభుత్వంపై తన కుటుంబ ఆధిపత్యాన్ని సంపాదించాలనుకని కలలు కన్నారు. ఎన్నికల కమిషన్ అధికారులకు లంచం ఇవ్వజూపినందుకు, ఆర్కేనగర్ ఎన్నికలలో ఓటర్లకు డబ్బు ఇచ్చినట్లు రుజువయి, దినకరన్ కూడా జైలుకు వెళ్ళవలసి వచ్చింది. శశికళ ఆమె కుటుంబ సభ్యుల వ్యవహారం పై ప్రజలలో కలిగిన అసంతృప్తి నేపథ్యంలో రాజకీయ లబ్ధి పొందాలన్న డీఎంకే లాంటి ప్రతిపక్షా ల ఎత్తులు ఫలించలేదు. అన్నాడీఎంకేలో రెండు చీలిక వర్గాలూ శశికళ వర్గాన్ని పూర్తిగా పక్కన పెడితే గాని తమకు మనుగడలేదని గ్రహించాయి. డీఎంకే మరోవైపు బిజెపి లను నిలవరించేందుకు ఆ రెండువర్గాలూ విలీనం కాకా తప్పదని గ్రహించాయి. దినకరన్ తీహార్ జైలు నుంచి వచ్చేవరకు ఈ విలీనంపై ఊహాగానాలు, చర్చలతోనే పుణ్య కాలం కాస్తా గడిచిపోయింది. జయలలిత మరణంపై దర్యాప్తు చేపట్టాలన్న పన్నీరు సెల్వం వర్గం డిమాండ్ చర్చలలో ప్రధాన ప్రతిష్టంభనగా నిలిచింది. ఈలోగా పళని పాలనా పరంగా ఇంతకుముందు జయలలిత పెండింగ్ లో పెట్టిన ప్రాజెక్టులను సమస్యలను త్వరితంగా పరిష్కరిస్తూ వెనువెంటనే నిర్ణయాలు తీసుకుంటూ ప్రజల విశ్వాసాన్ని చూరగొనే ప్రయత్నం చేస్తున్నారు. ఈ లోగా కమల్ హాసన్, రజనీ కాంత్ రాజకీయ ప్రవేశం చేస్తున్నట్లు వారి అభిమానులు తమతో ఉండాలని కోరుకుంటున్న డీఎంకే, బిజెపి చేసిన హడావుడి ప్రజలలో సహజంగానే ఉత్కంఠను రేపింది. నిజంగా వాళ్లిద్దరూ వస్తే తమిళ రాజకీయం ఎలా ఉంటుంది? ఏమాత్రం నిలకడలేని రజనీకాంత్ రాజకీయాలలో మనగలుగుతారా? తమిళేతరుడైన ఆయనను ప్రజలు ఆమోదిస్తారా? రజని ప్రజాదరణ అభిమానుల వెల్లువ గురించి తెలిసిన కమల్ ఆయనను ఎదుర్కొనడానికి డీఎంకే తో కలిసి రంగంలోకి దిగుతారా? అనేవి మరికొన్ని ప్రశ్నలు. రెండు అన్నాడీఎంకే రెండు వర్గాలు తనకు అనుకూలంగా లేకపోవడంతో ప్రజలలోకి వెళ్లి ఎంజీఆర్, జయలలితలకు పార్టీకి తామే నిజమైన వారసులమని చాటడానికి ఇప్పుడు ర్యాలీలు చేపట్టాలని దినకరన్ నిర్ణయించుకోవడం మరొక పరిణామం. అంతే కాకుండా పార్టీ పైన తన పట్టు ను నిరూపించుకోవడం కోసం పార్టీ పదవులకు కొందరు ఎమ్మెల్యేలను అయన వారి అనుమతి లేకుండా నియమించడం వారు దానికి తిరస్కరించడం ఆయనకు ఒక అశనిపాతమైంది. పళని స్వామిని వీడడానికి మంత్రులు, ఎమ్మెల్యేలు సిద్ధంగా లేరని తెలిసిపోవడంతో దినకరన్ ఈ ప్రజలలోకి యాత్రకు బయలు దేరారు. అన్నాడీఎంఏ కె ఇలా చీలికలు పీలికలు అయినందువల్ల ఇక డీఎంకే నే ప్రజలు వరిస్తారనే ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. జయలలిత మరణం తరువాత నుంచి అధికార పార్టీని తన వైపు తిప్పుకునేందుకు బీజేపీ ప్రయత్నాలు సాగిస్తూనే వుంది. అసలు బిజెపి ఏమి చేస్తుంది? చీలిక వర్గాలు విలీనం కావడంలో అడ్డుపడుతున్నది ఎవరు? అనేది అంతుపట్టడం లేదు.

అన్నాడీఎంకే ను కేంద్రంలోకి ఆహ్వానించి జయలలిత హయాంలో పారని పాచికను ఉపయోగించి తమిళనాడులో పాగా వేయాలనేది బిజెపి వ్యూహంగా కనిపిస్తోంది. బిజెపి తన వంతుగా మోడీ విజయాలను, ఆయన సిద్ధాంతాలను, ప్రజలలోకి తీసుకెళ్లి ద్రావిడ రాజకీయాల నుంచి ప్రాంతీయ కోణంనుంచి బయటపడి జాతీయస్థాయిలో ఆలోచించే ఓటర్లుగా ప్రజలను మలిచేప్రయత్నం చెయ్యాలి. ఈ మూడేళ్ళ వ్యవధిలో తమిళనాడులో అధికార పార్టీని అడ్డంపెట్టుకుని వారు అడిగినవి ఇస్తూనే మరొకవైపు తమ బలాన్నీ, పలుకుబడినీ పెంచుకోవాలన్నది బిజెపి జాతీయ నేతల వ్యూహంగా కనిపిస్తోంది. దినకరన్ ప్రజలలోకి వెళ్లినా శశికళ వ్యతిరేక పవనాలు ఆయనకు ఎదురు తిరగవచ్చు. ఏమైనా అమిత్ షా వచ్చిన తరువాత ఈ అనిశ్చిత రాజకీయ వాతావరణం ఎలాంటి కొత్త మలుపు తిరుగుతుందో చెప్పలేం. నాయకత్వం గురించి మాట్లాడుకోవలసి వస్తే అన్బుమణి రాందాసు ఆశాకిరణంగా కనిపిస్తున్నారు. ఆయన మేధావి. మంచి వక్త. యువకులను ఉత్తేజపరచగల చాకచక్యం, విజ్ఞానం ఉన్నాయి. ఆయన తండ్రి రామదాసు కులరాజకీయ తత్త్వం, ప్రసంగాలు అన్బుమణి పురోగతికి అవరోధంగా నిలుస్తున్నాయి. మరి బిజెపి వైఖరి అందుకు అన్బుమణి స్పందన ఎలాఉంటాయో చూడాలి.?

–ఎస్.వి. సూర్యప్రకాశరావు
సీనియర్ పాత్రికేయుడు, చెన్నై

రాష్ట్రంలో కాంగ్రెస్‌కు పెరిగిన ఓట్ల శాతం

● తాజా సర్వేలో వెల్లడి: పీసీసీ చీఫ్ ఉత్తమ్‌కుమార్



హైదరాబాద్, ఆంధ్రప్రభ : టీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఓట్ల శాతం బాగా పెరిగినట్లు టీపీసీసీ అధ్యక్షుడుఎన్ ఉత్తమ్‌కుమార్ రెడ్డి వెల్లడించారు. 2014 ఎన్నికల్లో కేవలం 23.5 శాతం ఓట్లు మాత్రమే రాగా తాజాగా జరిపిన సర్వేలో దాదాపు 8 శాతం ఓట్లు పెరిగాయన్నారు. ఈ సర్వేద్వారా 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు తథ్యమని ధీమావ్యక్తం చేశారు. బుధవారం గాంధీభవన్‌లో ఆయన విలేఖరులతో చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ సర్కార్‌పై చేపట్టనున్న పోరాటక్రమాన్ని ఆయన వివరించారు. ఈ సందర్భంగా సర్వే విషయం ప్రస్తావించారు. తాజా సర్వేతో ఏకంగా పార్టీ ఓటు బ్యాంకు 31.5 శాతానికి పెరిగిందన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు, పార్టీలతో పొత్తు పెట్టుకుంటే పెరిగే ఓట్ల శాతాన్ని లెక్కపెట్టలేదన్నారు. ప్రభుత్వ విధానాలపై తమ పోరు ఉధృతం చేయనున్నట్లు వెల్లడించారు. విద్యుత్ ప్రాజెక్టులపై త్వరలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నట్లు తెలిపారు. అదే విధంగా దళితులకు మూడెకరాల భూమి పంపిణీ చేస్తామని కేసీఆర్ ఎన్నికల హామీ ఇచ్చారని,వాటిని ఇంత వరకు అమలు చేయకపోవడాన్ని ప్రజల్లో ఎండగడతామన్నారు. పౌరసరఫరాల శాఖ ద్వారా రేషన్ సరకులు నిలిపివేయడం ద్వారా పేదల వ్యతిరేక ప్రభుత్వంగా ముద్ర పడిందని, కేవలం బియ్యం మాత్రమే సరఫరా చేస్తున్నారని విమర్శించారు. బీసీల్లో పట్టుకోసం కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. జాతీయ స్థాయిలో ఎస్సీ,ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ విభాగాలను పటిష్టం చేయాలని ఏఐసీసీ నిర్ణయించిందన్నారు.

రైతు రుణవిమోచన కమిషన్ ఏదీ?

● ఇంద్రసేనారెడ్డి



హైదరాబాద్, ఆంధ్రప్రభ : రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, సమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటనే రైతు రుణవిమోచన కమిషన్‌ను ఏర్పాటు చేయాలని భాజాపా జాతీయ నాయకులు ఇంద్రసేనారెడ్డి డిమాండ్ చేశారు. తెరాస అధికారంలోకి వచ్చిన తరువాత రైతుల ఆత్మహత్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికీ ప్రభుత్వం మొద్దునిద్రపోతున్నదని మండిపడ్డారు. బుధవారం నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ, రైతుల పట్ల తెరాస ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రైతుల ఆత్మహత్యలను నివారించేందుకు వ్యవసాయ నిపుణులతో కమిషన్ ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు చెప్పిన విధంగా రైతు రుణవిమోచన కమిషన్‌ను ఏర్పాటు చేయాలన్నారు. కమిషన్ ఏర్పాటు చేయడం వల్ల రైతులు తమ బాధలు చెప్పుకోడానికి అవకాశం ఉంటుందన్నారు.

ఆ మంత్రులపై చర్యలు తీసుకోవాలి

● ఈసీ, కేంద్ర హోంశాఖ, సీబీఐలకు రేవంత్ ఫిర్యాదు



హైదరాబాద్, ఆంధ్రప్రభ : గులాబీ కూలీ పేరిట తెరాస ప్రభుత్వానికి చెందిన మంత్రులు చట్టవిరుద్ధంగా అవినీతికి పాల్పడి కోట్ల రూపాయలు వసూలు చేశారని తెదేపా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి ఆరోపించారు. వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుని ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ బుధవారం ఆయన కేంద్ర ఎన్నికల సంఘానికి, కేంద్ర హోంశాఖ, సీబీఐ, రాష్ట్ర ఏసీబీ ఉన్నతాధికారులకు ఆన్ లైన్ ద్వారా ఫిర్యాదు చేశారు. బహిరంగ వసూళ్ళకు సంబంధించిన సాక్ష్యాధారాలను కూడా ఆయన అందజేశారు. గత ఏప్రిల్ 27న వరంగల్ జిల్లా కేంద్రంలో తెరాస పార్టీ భారీగా నిర్వహించిన ఆవిర్భావ సభ కోసం రాష్ట్ర మంత్రులు, శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యులు శ్రమధానం పేరుతో లక్షల రూపాయల చొప్పున కోట్లాది రూపాయలను కూడగట్టారని పేర్కొన్నారు. వాస్తవానికి ఇది అవినీతి తప్ప శ్రమదానం చేయడం కాదని రేవంత్‌రెడ్డి తన ఫిర్యాదులో స్పష్టం చేశారు.

పొన్నం దీక్ష విరమణ

● నిమ్మరసం ఇచ్చిన జైపాల్‌రెడ్డి

● మెడికల్ కాలేజీ సాధిస్తా: ప్రభాకర్



కరీంనగర్, కెఎన్ఎన్ బ్యూరో : కరీంనగర్‌లో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో ఆగస్టు ఐదు నుంచి ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన మాజీ ఎంపీ, టీపీసీసీ ఉపా ధ్యక్షుడు పొన్నం ప్రభాకర్ చేత కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో కేంద్ర మాజీ మంత్రి జైపాల్ రెడ్డి దీక్ష విరమింపజేశారు. ఇందిరాచౌక్ వద్ద దీక్షకు అనుమతి ఇవ్వకపోవడంతో తన ఇంటిముందే ప్రభాకర్ ఆమరణ దీక్ష ప్రారంభించగా షుగర్ లెవల్స్ పడిపోవడంతో వైద్యుల సూచన మేరకు పోలీసులు మంగళవారం ఉదయం 4-45 గంటలకు దీక్షను భగ్నం చేసి ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఐసీయూలో ఉంచగా ఆయన కేవలం గ్లుకోజ్ ఎక్కించుకోవడానికే వైద్యులకు సహకరించి దీక్షను కొనసాగించారు. పొన్నం దీక్షకు సంఘీభావం తెలిపేందుకు బుధవారం సాయంత్రం జైపాల్ రెడ్డి కరీంనగర్‌కు వచ్చారు. వైద్యుల బృందం పొన్నం దీక్ష ఇలానే కొనసాగిస్తే మేము కంట్రోల్ చేయలేమని తేల్చడంతో జైపాల్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నేతలతో చర్చించి ప్రభాకర్‌కు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. ఈ సందర్భంగా సీఎల్పీ ఉప నాయకుడు టీ.జీవన్ రెడ్డి, ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కటకం మృత్యుంజయం, మాజీ ఎమ్మెల్యేలు ఏ.ప్రవీణ్‌రెడ్డి, బొమ్మ వెంకటేశ్వర్, కోడూరి సత్యనారాయణ గౌడ్, మాజీ ఎంపీ రాజయ్యతో పాటు స్థానిక నేతలతో కలసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వానికి మూడు నెలల గడువు ఇవ్వడం జరుగుతుందని, కేసీఆర్ తన మాట నిలబెట్టుకోకుంటే వివిధ రూపాల్లో ఆందోళనకు రూపకల్పన చేయడం జరుగుతుందన్నారు. కరీంనగ ర్‌కు మెడికల్ కళాశాల సాధించి తీరుతామని, టీపీసీసీ కూడ బాధ్యత తీసుకుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ పొన్నంకు పూర్తి మద్దతు తెలిపిందన్నారు. సీఎం కేసీఆర్ ఇదే గడ్డపై మూడు సంవత్సరాల క్రితం ఇచ్చిన హామీని నెరవేర్చాలని అదే తేది నుంచి పొన్నం ఆందోళనకు ఎంచుకున్నారని, పొన్నం పోరాట పటిమను, చిత్తశుద్ధిని, నిజాయితీని అభినందిస్తున్నామన్నారు.స్వయంగా సీఎం హామీ ఇచ్చి విస్మరించడం బాధాకరమన్నారు. కేసీఆర్‌కు మూడు నెలల సమయం ఇస్తున్నాం, ఆ తరువాత మా కార్యచరణ ఉంటుందన్నారు. కేసీఆర్ చాటుగా ప్రధానితో సరెండర్ అవుతారని, జీఎస్‌టీ విషయంలో కూడ ఇదే జరిగిందని, జీఎస్టీ ఎత్తివేతకు మా మద్దతు ఉంటుందికాని పోరాడాల్సింది కేసీఆర్ మాత్రమే అన్నారు.


మద్దతు పలికిన వారికి కృతజ్ఞతలు: పొన్నం

సీఎం ఇచ్చిన హామీ అమలు కోసమే నేను ఆమరణ దీక్ష చేపట్టాను, నాకు మా పార్టీ నాయకులు, కార్యకర్తలతోపాటు అన్ని ప్రతిపక్ష పార్టీలు, విద్యార్థి సంఘాలు, ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలతోపాటు పలు సంస్థలు, సంఘాలు సంఘీభావం ప్రకటించి మద్దతు పలికినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని పొన్నం అన్నారు.

తన డిమాండ్‌ను కొందరు టీఆర్ఎస్ నేతలు వక్రీకరించారని, వీరికి చిత్తశుద్ధి ఉంటే సీఎం హామీని నెరవేర్చమని ఒత్తిడి తేవాలన్నారు. మూడు సంవత్సరాలు పూర్తయినా హామీ నెరవేర్చకపోవడంతో ఆమరణ దీక్షకు పూనుకున్నానని తెలిపారు.

బీసీలకూ రాజకీయ పార్టీ

● చట్టసభల్లో రిజర్వేషన్లు అవసరం: జేడీ(యూ) అధ్యక్షుడు శరద్ యాదవ్



హైదరాబాద్, ఆంధ్రప్రభ : తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని బీసీలు రాజకీయ శక్తిగా ఎదగాలని, రాజకీయ పార్టీని ఏర్పాటు చేయాలని జనతాదళ్(యు) జాతీయ అధ్యక్షులు శరద్ యాదవ్ అన్నారు. పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టడానికి సహకరించాలని, చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించేలా చూడాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు బుధవారం శరద్ యాదవ్‌ను కోరారు. శరద్ యాదవ్‌ను కలిసిన వారిలో ఏపి, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన నాయకులు శంకరరావు, ఎర్ర సత్యనారాయణ, గుజ్జ కృష్ణ, గౌరిగే మల్లేష్ యాదవ్, నీల వెంకటేష్, శారదాగౌడ్, గుజ్జ రమేష్, అభిలాష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

ఏపి, తెలంగాణలోని బీసీల చైతన్యం బాగా ఉందని, దానిని రాజకీయ శక్తిగా మార్చాలని బీసీ సంఘం నాయకులకు శరద్ యాదవ్ సూచించారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎమ్మెల్యే అయిన ఆర్ కృష్ణయ్యకు బీసీల్లో మంది ఆదరణ, చరిష్మా ఉందన్నారు. దానిని రాజకీయ శక్తిగా మార్చుకోవాలన్నారు. ఉత్తర్‌ప్రదేశ్, బీహార్ రాష్ట్రాల్లో జరిగిన సామాజిక సమీకరణాల మాదిరిగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోనూ జరగాలని అన్నారు. బీసీలు రాజకీయ శక్తిగా ఎదగకపోతే పార్టీలు గుర్తించవన్నారు. సంఘాలు, ఉద్యమాలకు రాజకీయ పార్టీలు భయపడవన్నారు. రాజకీయ పార్టీలు కేవలం ఓటుకు మాత్రమే భయపడతాయని అన్నారు. ఈ వాస్తవాన్ని గుర్తించకుండా ఉద్యమాలు, సంఘాలు అంటూ ఎన్ని ఉద్యమాలు చేసినా ఉపయోగం ఉండదన్నారు. ఆర్ కృష్ణయ్య నాయకత్వంపై ప్రజల్లో విశ్వాసం, ఆదరణ ఉందని, దానిని రాజకీయ శక్తిగా మార్చకపోతే, చరిత్ర కృష్ణయ్యను క్షమించదన్నారు. బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని అందుకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని నాయకులకు హామి ఇచ్చారని నేతలు తెలిపారు.

ఆర్‌వీఎస్ఎస్ అవధానికి సంస్కృత్ సన్మాన్ అవార్డు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : గత నాలుగు దశాబ్దాలుగా సంస్కృత భాష ఉన్నతికి విశిష్ట కృషి చేస్తున్న డాక్టర్ ఆర్‌వీఎస్ఎస్ అవధానులుకు కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ విశిష్ట సంస్కృత్ సేవారథి సన్మాన్ అవార్డును ప్రకటించింది. ఈ అవార్డు కింద లక్ష రూపాయల నగదు పారితోషకాన్ని ఆయనకు ప్రదానం చేస్తారు. పోస్టుగ్రాడ్యుయేషన్‌లో మూడు డిగ్రీలు, రెండు డాక్టరేట్లు పొందిన అవధానులు 1976లోనే సంస్కృతంలో కంప్యూటర్ అక్షరాలను మొదటిసారిగా ప్రవేశపెట్టారు. కంప్యూటర్ భాషలో సంస్కృత ఫోర్ట్రాన్ కూడా దేశంలో ఆయనే మొదటిసారిగా ప్రవేశపెట్టారు. వేదిక్ మీమాంసలో కూడా కంప్యూటర్ సైన్స్ ప్రక్రియను ఆయన గుర్తించడంతో పాటు బ్రెయిలీ స్క్రిప్ట్ డిజైన్ చేసి దాన్ని అభివృద్ధి చేశారు. ఖగోళ శాస్త్రంలో అన్వేషణ అధ్యయనాల్లో పరిశోధనలు ప్రవేశపెట్టారు.

కేసీఆర్, కేటీఆర్ కృషితోనే

పెద్దఎత్తున పరిశ్రమలు: బాలమల్లు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : దేశంలో ఎక్కడా లేనివిధంగా హరిత పారిశ్రామిక వాడలను అభివృద్ధి చేస్తున్నట్లు టిఎస్-ఐఐసి చైర్మన్ గ్యాదరి బాలమల్లు వెల్లడించారు. పాత పారిశ్రామిక వాడల్లో పెద్దఎత్తున మొక్కలను నాటి కాలుష్యాన్ని తగ్గించేందుకు హరితహారం కార్యక్రమం దోహద పడుతుందన్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలంలోని బూచనెల్లి పారిశ్రామికవాడలో చేపట్టిన హరితహారం కార్యక్రమంలో బాలమల్లు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా 11వేల మొక్కలను నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో బాలమల్లు మాట్లాడుతూ, పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రాన్ని పసిడి పంటలతో ప్రజలంతా ఆనందోత్సాహాలతో ఉండే ఆకుపచ్చని హరిత తెలంగాణగా అభివృద్ధి చేసుకోవాలన్నది ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశయమన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఐదేళ్ళలో రాష్ట్రంలో 240 కోట్ల మొక్కలను నాటాలన్నది లక్ష్యమని, ఇది ప్రపంచంలోనే అతిపెద్ద మొక్కలు నాటే కార్యక్రమమని బాలమల్లు చెప్పారు. గత రెండేళ్ళలో హరితహారంలో పెద్దఎత్తున మొక్కలను నాటడం జరిగిందని, ఈ విడతలో 40 కోట్ల మొక్కలను నాటేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేయగా, అన్ని ప్రభుత్వ శాఖలు, ప్రజలు ఇందులో భాగస్వామ్యం అవుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని పారిశ్రామికవాడలు, పరిశ్రమల ఖాళీ స్థలాల్లో లక్ష్యం మేరకు మొక్కలు నాటేలా, వాటిని సంరక్షించేలా చర్యలు చేపట్టామన్నారు. కాలుష్యరహిత పరిశ్రమల స్థాపనకు తెలంగాణ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రంగారెడ్డి జిల్లాలో అంతర్జాతీయ స్థాయిలో నిర్మిస్తున్న ఫార్మాసిటీతో పాటు కొత్తగా ఏర్పాటుచేసే పారిశ్రామికవాడలను కాలుష్యరహిత పార్కులుగా అభివృద్ధి చేయాలన్నది సీఎం సంకల్పమని చెప్పారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ కృషి ఫలితంగానే రాష్ట్రానికి పెద్దఎత్తున పరిశ్రమలు తరలివస్తున్నాయని బాలమల్లు తెలిపారు. పరిశ్రమల స్థాపనకు టిఎస్-ఐపాస్ ద్వారా 15 రోజుల్లోనే సెల్ఫ్ డిక్లరేషన్‌పై అన్నిక రకాల అనుమతులు దేశంలో ఇస్తున్నది తెలంగాణ ప్రభుత్వం ఒక్కటేనని తెలిపారు.

ఢిల్లీలో ఏపీ మంత్రి లోకేష్

న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ : వివిధ పథకాలకు సంబంధించి నిధుల విడుదలపై చర్చించడానికి ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ శాఖా మంత్రి నారా లోకేష్ ఢిల్లీ పర్యటన చేపట్టారు. బుధవారం రాత్రి ఢిల్లీ చేరుకున్న ఆయన గురువారం ఉదయం పదిన్నర గంటలకు ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుణ్ని ఆయన నివాసంలో కలిసి అభినందనలు తెలుపుతారు. మధ్యాహ్నం కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సెక్రెటరీ, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ లోకేష్ సమావేశమవుతారు.

రజకులను ఎస్సీల్లో చేర్చాలి

● దత్తాత్రేయ, ఎంపీ వినోద్‌కు రజక సంఘాల వినతి


న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ: దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో ఎస్సీల జాబితాలో ఉన్న రజకులను తెలుగు రాష్ట్రాల్లోనూ ఎస్సీలుగా గుర్తించాలని కోరుతూ రజక సంఘాల నేతలు కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయతో పాటు టీఆర్ఎస్ ఎంపీ వినోద్‌కుమార్ తదితరులను కలిశారు. ఈ మేరకు దత్తాత్రేయకు ఓ వినతి పత్రాన్ని అందజేశారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో రజకులను ఎస్సీలుగా పరిగణిస్తున్నారని, తద్వారా ఆ సామాజికవర్గం నుంచి పలువురు శాసన సభ్యులుగా, పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికయ్యారని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ మేరకు రజక సామాజికవర్గానికి చెందిన ఎంపీల వివరాలు దత్తాత్రేయ తెలుసుకుని, వారితో చర్చించారు. అనంతరం సామాజిక న్యాయ శాఖ మంత్రితో కూడా మాట్లాడి ఎస్సీల జాబితాలో చేర్చేందుకు కృషి చేస్తానని దత్తాత్రేయ రజక సంఘం నేతలకు హామీ ఇచ్చారు.

కేసీఆర్ చర్యలు ఆదర్శప్రాయం

తెలంగాణ రాష్ట్రంలో రజకుల సంక్షేమం, అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన చర్యలు పలువురికి ఆదర్శప్రాయంగా ఉన్నాయని రజక సంఘం నేతలు అన్నారు. దత్తాత్రేయను కలిసిన నేతలు, టీఆర్ఎస్ ఎంపీ వినోద్‌కు మార్‌ను కూడా కలిశారు. రజక సంఘం నేతలతోపాటు ఎంపీ రాజేష్ దివాకర్‌కూడా వారి వెంట ఉన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రజకులు ప్రస్తుతానికి వెనుకబడిన తరగతుల్లో భాగంగానే ఉన్నప్పటికీ వారి సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి పెట్టారని వినోద్ వారికి వివరించారు. ప్రత్యేకంగా రూ. 250 కోట్ల బడ్జెట్ కేటాయించి, పలు అభివృద్ధి పథకాలను రూపొందించారని ఆయన వివరించారు. ఈ విషయాలు తెలుసుకున్న ఎంపీ రాజేష్ దివాకర్, తెలంగాణ ప్రభుత్వాన్ని కొనియాడారు.

కేంద్ర ఉద్యోగాల్లో ప్రాతినిధ్యం పెరగాలి

● జవతర్ మంతర్ వద్ద ఓబీసీల ధర్నా



హైదరాబాద్,ఆంధ్రప్రభ: కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో వెనుకబడిన తరగతుల వారికి ప్రాతినిధ్యం పెంచాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ కోఆర్డినేటర్ జాజుల శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. దేశంలో 53 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ఉంటే వారిలో బీసీలు కేవలం 3.70 లక్షల మంది మాత్రమే ఉన్నారని ఆయన తెలిపారు. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పిస్తేనే ఈ పరిస్థితి మారుతుందని ఆయన డిమాండ్ చేశారు. బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర ఓబీసీ ఉద్యోగులు ధర్నానిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈ నిరంజన్, లక్ష్మినారాయణ, ఎస్ దుర్గయ్యగౌడ్, శ్రీనివాసరావు, కాశయ్య, తుర్క వెంకటేశ్వర్లు, పి భిక్షపతి, వి నాగ రాజు, కుల్కచర్ల శ్రీనివాస్, విక్రంగౌడ్ పాల్గొన్నారు.

బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలు చేయాలని మండల్ కమిషన్ సిఫారసు చేసిందని జాజుల గుర్తు చేశారు. నాచియప్పన్ కమిటీ కూడా సిఫారసు చేసిందన్నారు. కానీ నేటి వరకు ఏ కమిటీ సిఫారసులను కూడా కేంద్రంలోని ప్రభుత్వాలు అమలు చేయడం లేదని మండిపడ్డారు. రాజ్యాంగాన్ని సవరించి ఎస్సీ, ఎస్టీల మాదిరిగానే బీసీలకు కూడా రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీ బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఓబీసీ విద్యార్థులకు రాజీవ్ ఫోలోషిప్ అమలు చేయాలన్నారు. బీసీల ఆకాంక్షలను గుర్తించని రాజకీయ పార్టీలకు ఓట్లు అడిగే అర్హత లేదన్నారు. బీసీ ఉద్యోగుల నియామకం కోసం ఉన్న క్రిమీలేయర్‌ను ఎత్తేయాలని డిమాండ్ చేశారు.

వెంకట్రామిరెడ్డి ఎడ్యుకేషన్ సొసైటీకి స్థలం కేటాయింపు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: రాజా బహదూర్ వెంకట్రామిరెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీకి 10 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాజేంద్రనగర్ మండలంలోని బుద్వేల్ గ్రామంలోని సర్వే నెంబర్ 324లో 2.15 ఎకరాలను, సర్వే నెంబర్ 325లో 7.23 ఎకరాలు, సర్వే నెంబర్ 333లో 0.02 ఎకరాలను కేటాయిస్తే బుధవారం రెవెన్యూ స్పెషల్ సీఎస్ బీఆర్ మీనా ఉత్తర్వులు జారీ చేశారు. కేటాయించిన స్థలంలో వసతి గృహం, గురుకుల పాఠశాల, వృద్ధాశ్రమాల నిర్మాణాలను చేపట్టనున్నారు. అయితే గతేడాది డిసెంబర్ 23న జీవో 297లో పేర్కొన్న స్థల కేటాయింపును ప్రభుత్వం రద్దు చేసి దీని స్థానంలో తాజా భూములను కేటాయించింది. ఈ నేపథ్యంలో తొలుత కేటాయించిన భూములను స్వాధీనం చేసుకుంటున్నట్లుగా జీవోలో స్పష్టం చేసింది. కాగా రాజాబహద్దూర్ వెంకట్రామిరెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీకి భూమిని కేటాయించడంపట్ల సీఎం కేసీఆర్, హోం శాఖ మంత్రి నాయినికి సొసైటీ కృతజ్ఞతలు తెలిపింది.

అమ్మవారి ఉత్సవమూర్తి తరలింపు సంఘటన

ప్రధాన అర్చకుడు, వేదపండితుల సస్పెన్షన్

● అధికారులకు మంత్రి ఆదేశం ● ఉత్తర్వులు జారీ చేసిన కమిషనర్ ● జ్ఞాన సరస్వతి విగ్రహం ఎక్కడ? ● ఛాతి నొప్పితో ఆసుపత్రిలో చేరిన ప్రధానార్చకుడు



ఆదిలాబాద్, కెఎన్ ఎన్ బ్యూరో : బాసర జ్ఞాన సరస్వతి ఆలయ ఉత్సవ విగ్రహం తరలింపు వ్యవహారం రోజుకో మలుపు తిరుగుతుంది. కాసులకు కక్కుర్తి పడి ప్రధాన అర్చకుడు అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని నల్గొండ జిల్లా, దేవరకొండకు తరలించి అక్షరాభ్యాసం చేసిన సంఘటన తీవ్ర దుమారం రేపింది. ఆలయంలో ఉండాల్సిన ఉత్సవ విగ్రహం లేకపోవడంతో భక్తుల్లో ఆందోళన మొదలైంది. ఉత్సవ విగ్రహం తరలింపులో ప్రధాన పాత్రధారుడైన ఆలయ ప్రధాన అర్చకుడు సంజీవ్ కుమార్ అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స కోసం చేరారు. ఉత్సవ మూర్తిని భద్రంగా ఉంచానని చెపుతున్నారే తప్ప అది ఎక్కడ ఉందో జాడ చెప్పడంలేదు. ఈ సంఘటనపై రాష్ట్రదేవాదాయ, ధర్మాదాయ శాఖామంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించిన ఆలయ ప్రధాన అర్చకుడు పి. సంజీవ్‌కుమార్ వేద పండితులు ప్రవీణ్ శర్మలను సస్పెండ్ చేయాలని దేవాదాయ శాఖ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు. మంత్రి ఆదేశాల మేరకు సంజీవ్ కుమార్, ప్రవీణ్ శర్మలను సస్పెండ్ చేస్తూ దేవాదాయ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. బాసర అమ్మవారి ఆలయంలో భక్తుల మనోభావాలను దెబ్బ తీసే చర్యలను సహించేది లేదని, వారిపై కఠిన చర్యలుంటాయన్నారు. ఉత్సవమూర్తి విగ్రహం తరలింపు వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలని దేవాదాయ శాఖ రీజినల్ జాయింట్ కలెక్టర్ కృష్ణవేణిని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ సంఘటనలో దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్‌తో పాటు సిబ్బందికి మెమోలు జారీ చేశారు. అయితే ఉత్సవ విగ్రహం తరలింపు సంఘటన తన మెడకు చుట్టుకుంటుందని కలవరపడి ప్రధాన అర్చకుడు సంజీవ్ కుమార్ ఛాతి నొప్పితో ఆసుపత్రిలో చేరారు. ఆయనను నిజామాబాద్ ఆసుపత్రికి తరలించి అక్కడి నుంచి హైదరాబాద్‌కు తరలించినట్లు సమాచారం.

అక్షరజ్ఞానం పంచే చోట అక్రమాలు

అక్షరజ్ఞానం పంచే చోట అక్రమాలు జరుగుతున్నాయి. పవిత్రమైన స్థలం అవినీతికి అడ్డాగా మారింది. దళారులు , ఆలయ సిబ్బంది చివరికి అర్చకులు కూడ అడ్డదారి పడుతున్నారు. భక్తుల విశ్వాసాన్ని సొమ్ము చేసుకుంటున్నారు. దేశంలో అత్యంత పేరు ప్రఖ్యాతలున్న బాసర జ్ఞాన సరస్వతీ దేవాలయంలో అడుగడుగునా అవినీతి అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. ఆచారాలకు విరుద్ధంగా అవినీతి ఆచారం కొనసాగుతుంది. ఆలయంలో జరుగుతున్న అక్రమాలు చూసి భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తులకు వాడిన టికెట్లు ఇచ్చి సొమ్ము చేసుకుని ఆలయ ఆదాయానికి గండి కొడుతున్న సంఘటనలు, హుండి లెక్కింపులో అక్రమాలు, కానుకల కైంకర్యం లాంటి సంఘటనలు తరుచు జరుగుతున్నప్పటికి ఆలయ కట్టుబాట్లను ఆచారాలను పరిరక్షించాల్సిన ఆలయ ప్రధాన అర్చకుడు జ్ఞాన సరస్వతీ అమ్మవారి ఉత్సవ మూర్తిని దేవరకొండకు తరలించిన సంఘటన తీవ్ర సంచలనం రేకెత్తిస్తుంది. భక్తుల్లో తీవ్ర దుమారం రేపింది. అమ్మవారి ఉత్సవ విగ్రహం గత మూడు రోజులుగా ఆలయంలో లేదని భక్తులు పేర్కొంటున్నారు. ఉత్సవ విగ్రహం ఆచూకి తెలుసుకునే లోపే ప్రధాన అర్చకుడు ఆసుప త్రిలో చేరారు. తాను భద్రంగా ఉంచానని చెపుతున్నారే తప్ప ఎక్కడ ఉంచారనేది బయటపెట్టలేదు. భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలు జరగకుండా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని భక్తులు పేర్కొంటున్నారు.

శ్రీలంక ఆగడాలు అరికట్టండి

● ప్రధానికి తమిళ సీఎం పళని లేఖ



చెన్నై: తమిళ జాలర్లపై శ్రీలంక నేవీ ఆగడాలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని తమిళ సీఎం పళని స్వామి ప్రధాని మోడీకి లేఖ రాశారు. శ్రీలంక నేవీ సిబ్బంది నిబంధనలకు విరుద్ధంగా తమిళల జాలర్లను అదుపులోకి తీసుకుంటున్నారని పేర్కొన్నారు. వారు మత్స్యకారులను భయపెడుతున్నారని పళనిస్వామి లేఖలో ఆరోపించారు. అమాయక మత్స్యకారుల జీవితాలతో శ్రీలంక నేవీ ఆటలాడుకుంటుందన్నారు. ఇటువంటి ఘటనలను నిరోధించేందుకు బలమైన దౌత్యదాడి ప్రారంభించారని గతంలో చేసిన అభ్యర్ధనను గుర్తు చేశారు. ఐక్యరాజ్యసమితి అధికారులతో ఈ విషయాన్ని చర్చించాలని ప్రధాని మోడీని కోరారు. ప్రస్తుతం శ్రీలంక నేవీ అదుపులో ఉన్న 113 మంది మత్స్యకారులను తక్షణమే విడుదల చేయాలని విదేశీ మంత్రిత్వ శాఖను తమిళప్రభుత్వం కోరింది.

48 మంది తమిళ జాలర్లను అరెస్ట్ చేసిన శ్రీలంక నేవీ

తమిళ జాలర్లపై శ్రీలంక నేవీ అధికారులు తమ ప్రభావాన్ని పదే పదే చూపుతున్నారు. తాజాగా 12 పడవలను స్వాధీనం చేసుకొని 48 మంది మత్స్యకారులను కాల్పులు జరిపి అరెస్టు చేశారు. పుదుకొట్టై, జగదాపట్టినం జిల్లాలకు చెందిన జాలర్లను అరెస్టు చేసిన శ్రీలంక నేవీ అధికారులు కంగుసంటూరైకి తీసుకెళ్లారు. అధికారులు తమ పడవలను పడగొట్టారని తమిళ జాలర్లు ఆరోపిస్తున్నారు. నలుగురిని సముద్రంలోకి నెట్టి ఆ తరువాత రక్షించారు. తరువాత గాలిలోకి రెండు రౌండ్లు కాల్పులు జరిపి లొంగిపోవాలని కోరారు.

సమాజ్‌వాదీకి మరో ఎమ్మెల్సీ రాజీనామా

లక్నో: అఖిలేష్ యాదవ్ నేతృత్వంలోని సమాజ్‌వాదీ పార్టీకి బుధవారం మరో ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు, ఎమ్మెల్సీ అశోక్ బాజ్‌పాయ్ తన పదవితో పాటు పార్టీకి రాజీనామా చేశారు. సమాజ్‌వాదీకి తండ్రి లాంటి ములాయం సింగ్ యాదవ్‌కు జరిగిన అవమానానికి నిరసనగా తాను రాజీనామా చేశానని బాజ్‌పాయ్ ప్రకటించారు. నాలుగు రోజుల క్రితం పార్టీకి చెందిన మరో ఎమ్మెల్సీ సరోజిని అగర్వాల్ కూడా రాజీనామా చేసిన బీజేపీలో చేరిన విషయం తెలిసిందే. అయితే, అశోక్ బాజ్‌పాయ్ మాత్రం తన తదుపరి పార్టీ ఏంటన్న నిర్ణయాన్ని ఇంకా వెల్లడించలేదు. సరోజిని కూడా ములాయం సింగ్‌ను పార్టీలో పక్కనబెట్టడం వల్లే పార్టీకి రాజీనామా చేశానని తెలిపారు. బాజ్‌పాయ్ కూడా అదే కారణాన్ని సాకుగా చూపుతూ రాజీనామా చేయడంతో సర్వత్రా చర్చనీయాంశమైంది.

ఏపీ ప్రభుత్వరంగ సంస్థల్లో

పదవీ విరమణ వయస్సు పెంపు

● షెడ్యూల్ 9,10 సంస్థల ఉద్యోగులపై సుప్రీం తీర్పు



న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 ఏళ్లకు పెంచుతూ సర్వోన్నత న్యాయస్థానం తీర్పునిచ్చింది. కొత్తగా ఏర్పడ్డ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వోద్యోగుల పదవీ విరమణ వయస్సును 58 ఏళ్ల నుంచి 60 ఏళ్లకు పెంచిన విషయం తెలిసిందే. అయితే షెడ్యూల్ 9, 10లో పేర్కొన్న ప్రభుత్వ రంగ సంస్థల్లో ఈ నిర్ణయం అమలు కాలేదు. దీంతో ఏపీ పబ్లిక్ సెక్టార్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సహా పలువురు న్యాయస్థానాలను ఆశ్రయించి తమకు కూడా పదవీ విరమణ వయస్సును ప్రభుత్వోద్యోగులతో సమానంగా పెంచాలని కోరారు. ఈ కేసుపై హైకోర్టులో మొదట విచారణ జరగ్గా, ఆ తర్వాత సుప్రీంకోర్టు వరకు చేరుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతివాదిగా ఉన్న ఈ కేసులో ఇరుపక్షాల వాదనలు విన్న సుప్రీం కోర్టు బుధవారం తుది తీర్పునిచ్చింది. ఆ తీర్పు ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టంలోని షెడ్యూల్ 9, 10లో పేర్కొన్న ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 ఏళ్లకు పెంచుతూ తీర్పునిచ్చింది. అలాగే అప్పాయింటెడ్ డే 2014 జూన్ 2 నాటికి సర్వీసులో ఉన్న ఉద్యోగులకు ఈ సదుపాయాన్ని వర్తింపచేయాలని తీర్పులో పేర్కొంది. ఈ మధ్యకాలంలో 58 ఏళ్లకే రిటైరై, 60 ఏళ్లు ఇంకా నిండని ఉద్యోగులను గుర్తించి వారిని మళ్లీ సర్వీసులోకి తీసుకోవాలని తీర్పులో పేర్కొంది. అలాగే సర్వీసులో ఉన్న మిగతా ఉద్యోగులందరినీ 60 ఏళ్ల వరకు కొనసాగించాలని రాష్ట్రప్రభుత్వాన్ని ఆదేశించింది. దీంతోపాటు 2014 జూన్ 2 తర్వాత రిటైరైన ఉద్యోగుల్లో 60 ఏళ్లు నిండినవారుంటే, వారికి అన్ని రకాల ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలని కూడా పేర్కొంది. సుప్రీం కోర్టు తీర్పుపై ఏపీ పబ్లిక్ సెక్టార్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షుడు ఎం. జనార్దన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తీర్పు ద్వారా షెడ్యూల్ 9, 10లోని దాదాపు 150 సంస్థల ఉద్యోగులకు ప్రయోజనం కలుగుతుందని వెల్లడించారు.

రెవెన్యూ లోటు భర్తీలో అన్యాయం

పట్టించుకోని చంద్రబాబు

● ఎంపీ కేవీపీ రామచంద్రరావు విమర్శ

న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ : రెవెన్యూ లోటు విషయంలో కేంద్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అన్యాయం చేస్తున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు ఎందుకు మిన్నకుండిపోయారని కాంగ్రెస్ ఎంపీ కేవీపీ రామచంద్రరావు ప్రశ్నించారు. రాజ్యసభలో కేవీపీ అడిగిన ప్రశ్నకు సమాధానంగా రెవెన్యూ లోటు రూ. 4,117 కోట్లు మాత్రమేనని కేంద్రం వెల్లడించిన విషయం తెలిసిందే. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన రుణ మాఫీ, పెన్షన్లు, విద్యుత్తు పంపిణీ సంస్థల నష్టాల భర్తీ వంటివి రెవెన్యూ లోటుగా చూపారని కేంద్రం చెబుతోంది. వీటిని తాము పరిగణలోకి తీసుకోబోమని స్పష్టం చేసింది. ఈ విషయంపై బుధవారం పార్లమెంటు ఆవరణలో స్పందించిన కేవీపీ, కేంద్రం లెక్కల గురించి తెలిసినా ఆంధ్రప్రదేశ్ సర్కారు ఎందుకు మిన్నకుందని నిలదీశారు. నాటి ప్రధాని మన్మోహన్ రాజ్యసభలో ఇచ్చిన హామీ ప్రకారం విభజన సందర్భంగా ఏర్పడ్డ రెవెన్యూ లోటును పూర్తిగా కేంద్రమే చెల్లించాలని గుర్తుచేశారు. రెవెన్యూ లోటు మొత్తం రూ. 16,000 కోట్లుగా రాష్ట్ర ప్రభుత్వం లెక్కలు చూపుతోంది. కానీ ఆ మేరకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురాలేకపోతోందని కేవీపీ విమర్శించారు. రెవెన్యూ లోటు భర్తీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి అసలు పట్టింపే లేదని ఆయన ఆరోపించారు. ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టుకు నిధులు, రెవెన్యూ లోటు భర్తీ వంటి విషయాల్లో జరుగుతున్న అన్యాయాలపై తాము పోరాడుతుంటే సీఎం చంద్రబాబు సహా, తెలుగుదేశం నేతలంతా హేళన చేస్తున్నారని కేవీపీ అన్నారు. పైగా తమను రాష్ట్రద్రోహులుగా, దేశద్రోహులుగా చిత్రీకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

'ఏపీలో గిరిజన మంత్రి లేకపోవడం దారుణం'

న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ: ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని అరకు ఎంపీ కొత్తపల్లి గీత డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండేళ్ల నుంచి నామమాత్రంగా నిర్వహిస్తున్నా గిరిజన సంక్షేమ మంత్రి లేకపోవడం దారుణమని ఆమె వ్యాఖ్యానించారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో ఆమె విలేకరుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ తీరుపై పెదవి విరిచారు. ఆదివాసీలు అత్యంత నిరాదరణకు, నిర్లక్ష్యానికి గురైన జాతులని, దేశంలో మొత్తం సుమారు 10 కోట్ల మంది గిరిపుత్రులు ఉన్నారని ఆమె తెలిపారు. ఏపీలో ఆదివాసీల సంఖ్య 50 లక్షల వరకు ఉంటుందని, అందులో అత్యధికులు తన నియోజకవర్గంలోనే ఉన్నారని, అయితే ఇప్పటి వరకు ట్రైబల్ అడ్వయిజరీ బోర్డు ఏర్పాటు చేయలేదని గీత అసంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే 50 లక్షల మంది ప్రజల బాగోగులు చూడాల్సిన మంత్రి రాష్ట్రంలో లేకపోవడం దారుణమన్నారు. ప్రస్తుతం సాంఘీక సంక్షేమ శాఖ మంత్రే గిరిజన సంక్షేమ శాఖ బాధ్యతల్ని నిర్వర్తించడం బాధాకరమన్నారు. ఏజెన్సీలో అనేక గ్రామాల్లో ప్రాణాధారమైన మంచినీరు లభించక, కలుషిత నీటిని తాగి అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని, సురక్షిత మంచినీరు అందించలేకపోవడం సిగ్గుచేటని ఆమె వ్యాఖ్యానించారు. ప్రభుత్వం ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పథకాలు తీసుకొస్తున్నప్పటికీ, ఆచరణలో వైఫల్యాల కారణంగా లబ్దిదారులకు పూర్తి ఫలాలు అందడం లేదని అన్నారు. ఇప్పటికి గిరిజన, ఆశ్రమ పాఠశాలల్లో బాలికలు నేలపైనే నిద్రపోతున్నారని, సరైన పౌష్టికాహారం లభించక అనేక మంది రక్తహీనతతో బాధపడుతున్నారని ఆమె వెల్లడించారు.



ప్రత్యక్ష పన్నుల వసూళ్లు రూ.1.90 లక్షల కోట్లు

ఏప్రిల్- జులైలో 19 శాతం వృద్ధి

న్యూఢిల్లీ : ఈ ఆర్థిక సంవత్సరం మొదటి నాలుగు నెలల కాలంలో ప్రత్యక్షపన్నుల వసూళ్లు ఏకంగా 19 శాతం పెరిగాయి. పెద్దనోట్ల రద్దు తర్వాత వ్యక్తిగత పన్నులు చెల్లించే వారు పెరిగారు. ప్రత్యక్షపన్నుల వసూళ్ల విషయానికి వస్తే వ్యక్తిగత, కార్పొరేట్ పన్నులు ఈ కోవకు చెందుతాయి. కాగా ఈ ఏడాది ఏప్రిల్ నుంచి జులై కాలానికి రూ.1.90 లక్షల కోట్లు వసూలయ్యాయని అధికారిక ప్రకటనలో తెలిపింది. బడ్జెట్ అంచనాలో ఈ ఆర్థికసంవత్సరంలో వసూళ్లు, రీఫండ్స్ 19.5 శాతంగా అంచనా వేశాయి. కార్పొరేట్ ఆదాయపు పన్ను 7.2 శాతం వృద్ధి చెందగా... వ్యక్తిగత ఆదాయం పన్ను 17.5 శాతం పెరిగాయి. అయితే రీఫండ్స్ సర్దుబాటు చేశాక నికరంగా కార్పొరేట్ ఆదాయపుపన్ను వసూళ్లు 23.2 శాతానికి, వ్యక్తిగత ఆదాయపు పన్ను 15.7 శాతానికి చేరాయని ప్రకటనలో వివరించింది. ఏప్రిల్ - జులై కాలానికి సుమారు రూ.61,290 కోట్ల రీఫండ్స్ జరిగాయని, క్రితం ఏడాది ఇదే కాలంలో పోల్చుకుంటే 5.1 శాతం తగ్గాయని తెలిపింది.





టాటా మోటార్స్ లాభాల్లో 42 శాతం వృద్ధి

• క్యూ1 నికరలాభం రూ.3,199.93 కోట్లు

న్యూఢిల్లీ : దేశీయ ఆటో దిగ్గజం టాటామోటార్స్ జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో నికరలాభంలో 41.56 శాతం వృద్ధితో రూ.3,199.93 కోట్లు ఆర్జించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.2,260.40 కోట్లను నమోదు చేసిందని ఒక ప్రకటనలో వెల్లడించింది. అయితే ఆదాయం మాత్రం 9.59 శాతం తగ్గి రూ.59,972.33 కోట్లకు దిగిరాగా.. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.66,339.48కోట్లు సాధించింది. జాగ్వార్ ల్యాండ్ రోవర్ ఆదాయం 10 శాతం క్షీణించి రూ.417,044.48 కోట్లకు దిగిరాగా.. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.52,395.15 కోట్లు ఆర్జించింది. అమ్మకాలు వాటిలో ఎగుమతులు కూడా కలుపుకుంటే వాణిజ్య, ప్యాసింజర్ వాహనాల విషయానికి వస్తే 1,11,860 యూనిట్లు విక్రయించింది. క్రితం ఏడాదితో పోల్చుకుంటే 11.8 శాతం క్షీణించింది. ఫలితాలపై కంపెనీ ఎండీ, సీఈవో గుంటేర్ బట్స్‌చక్ మాట్లాడుతూ.. ఫలితాలు తమ అంచనాకు తగ్గట్లు లేవన్నారు. మెరుగైన ఫలితాలను సాధించడానికి వాణిజ్య, ప్యాసింజర్ కార్లపై దృష్టి పెడతామన్నారు. మార్కెట్ వాటాను పెంచుకుంటామన్నారు. గత కొన్ని నెలల నుంచి వ్యయ నియంత్రణతో పాటు మెరుగైన పనితీరును కనబర్చడంతో క్రమంగా ఫలితాలు మెరుగుపడ్డాయని అన్నారు. రాబోయే త్రైమాసికాల్లో ఫలితాలు మరింత మెరుగుపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు.. బీఎస్ఈలో దీని షేరు 3.17 శాతం క్షీణించి రూ.416.75 వద్ద ముగిసింది.

ఫారం-సి
(చట్టం యొక్క సెక్షన్ 11 క్రింద 10ఎ మినహాయింపు ఇవ్వబడిన చోట)
(రూల్ 6/12 చూడుడు)
తెలంగాణ ప్రభుత్వము
రెవిన్యూ (భూ.సే) శాఖ

No.B2/545/2008 Date : 07.07.2017
Gazette No.58/2017 Date : 08.08.2017

ప్రజా ప్రయోజనము నిమిత్తం అనగా సంగంబండ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ యొక్క హై లెవెల్ ఎడమ ప్రధాన కాలువ యొక్క కి.మీ. 0-000 నుండి కి.మీ. 0-060 వరకు డిస్ట్రిబ్యూటరీ-9ఎల్ యొక్క ఎస్ఎం/2ఆర్/ఎం/9 ఎల్ మరియు కి.మీ. 2-525 నుండి కి.మీ. 3-350 వరకు డిస్ట్రిబ్యూటరీ-2 యొక్క ఎం-9ఎల్ త్రవ్వుట కొరకు మహబూబ్‌నగర్ జిల్లా, మహబూబ్‌నగర్ డివిజన్, మఖ్తల్ మండలం, భగవాన్‌పల్లి గ్రామంలో మొత్తం ఎకరములు 4-50 సెంట్ల భూమి అవసరమై ఉన్నదని తెలంగాణ ప్రభుత్వం / కలెక్టర్ వారు భావించుచున్నారు.

అందువలన పైన తెల్పిన సదరు ప్రాజెక్టు కొరకు మహబూబ్‌నగర్ జిల్లా, మఖ్తల్ మండలం యొక్క భగవాన్‌పల్లి గ్రామంలో ఎకరాలు 4-50 సెంట్ల ఎక్కువ లేదా తక్కువ విస్తీర్ణం గల ప్రామాణిక కొలతల భూమి ఈ దిగువ తెల్పిన విధంగా వివరణాత్మక వివరం ప్రకారం స్వాధీనత కొరకు ప్రతిపాదించడమైనదని తెలుపడమైనది.

గ్రామము : భగవాన్‌పల్లి మండలం : మఖ్తల్ జిల్లా : మహబూబ్‌నగర్

క్ర సం.	సర్వే నెం	టైటిల్ రకం	భూమి రకం	సేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము (ఎ.సెం.)	పట్టాదారు/ తండ్రి/భర్త పేరు	సరిహద్దులు ఉ	ద	తూ	ప	[illegible]	[illegible]	[illegible]
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13
1	82	పట్టా	మెట్ట	0.55	తిప్పన్న తండ్రి చిన్నయ్య	86	81	83	84	-	-	-
2	84	పట్టా	మెట్ట	2.11	గోవిందు తండ్రి హన్మంతు (0.97) లక్ష్మమ్మ భర్త లక్ష్మన్న (0.38) రాజప్ప తండ్రి భీమన్న (0.38) నర్సింహులు తండ్రి భీమన్న (0.38)	85	87	81	-	-	-	-
3	85	పట్టా	మెట్ట	1.70	పెద్ద కుర్మన్న తండ్రి కుర్మన్న (0.67) కుర్మన్న తండ్రి కుర్మన్న (0.41) లక్ష్మన్న తండ్రి రాజప్ప (0.62)	88	84	86	-	-	-	-
4	88	పట్టా	మెట్ట	0.14	యర్రా హనుమంతు తండ్రి హనుమంతు	89	85	87	-	-	-	-
				4.50	మొత్తం							

భూసేకరణ, పునరావాస మరియు రీసెటిల్‌మెంట్ (తెలంగాణ సవరణ) చట్టం 2016 (చట్టం నెం. 21 ఆఫ్ 2017)లో పారదర్శకత మరియు పరిహారం కొరకు హక్కు ద్వారా సవరించబడిన విధంగా భూసేకరణ, పునరావాస మరియు రీసెటిల్‌మెంట్ చట్టం 2013 (కేంద్ర చట్టం నెం. 30/2013)లో సక్రమ పరిహారం మరియు పారదర్శక హక్కు యొక్క సెక్షన్ 11 (1) యొక్క నిబంధనల క్రింద ఇందుకు సంబంధించిన వారందరికీ ఈ ప్రకటన చేయబడినది.

భూమి యొక్క ప్లాన్ జిల్లా కలెక్టర్, మహబూబ్‌నగర్ & స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఎల్ఎ & ఆర్&ఆర్ యూనిట్-I, ఇరిగేషన్ ప్రాజెక్ట్, మహబూబ్‌నగర్ వారి కార్యాలయంలో ఏదేని పని దినమున పనివేళలలో పరిశీలించుకొనవచ్చును. తెలంగాణ ప్రభుత్వము / కలెక్టర్ - కం - సరియైన ప్రభుత్వము సదరు చట్టం యొక్క సెక్షన్ 12లో తెలిపిన మరియు నిర్దేశిత విధంగా వారి పనిని సరిగా చేపట్టుట కొరకు అవసరమైన అన్ని ఇతర చట్టాలను చేయుటకు & భూమిలోనికి ప్రవేశించుటకు మరియు సర్వే చేయుటకు ఏదేని భూమి యొక్క ఎత్తుపల్లాలు తీసుకొనుటకు సబ్ సాయిల్ త్రవ్వుటకు లేదా బోరు వేయుటకు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఎల్ఎ & ఆర్&ఆర్, యూనిట్-I, ఇరిగేషన్ ప్రాజెక్ట్, మహబూబ్‌నగర్ గారికి మరియు అతని సిబ్బందికి అధికారమిచ్చుటకు సంతసించుచున్నారు.

చట్టం యొక్క సెక్షన్ 11 (4) క్రింద కలెక్టర్ యొక్క ముందస్తు ఆమోదాలు లేకుండా ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి భూమి యొక్క ఏదేని లావాదేవీ అనగా అమ్మకం / కొనుగోలు మొదలైనవి లేదా అటువంటి భూములపై ఏవేని రుణభారములు సృష్టించుటకు కారణమగుట లేదా ఏదేని లావాదేవీ ఏ వ్యక్తి చేయరాదు.

పరిహారం యొక్క సంప్రదింపుల ద్వారా సెటిల్‌మెంట్ కొరకు ఆసక్తి / ప్రభావితమయ్యే వ్యక్తులందరి నుండి క్లెయింలు మరియు సేకరణకు అభ్యంతరాలు ఏమైనా ఉంటే భూమిలో ఆసక్తి గల వ్యక్తులు చట్టం యొక్క సెక్షన్ 15 క్రింద ఏర్పాటు ప్రకారం ఈ నోటిఫికేషన్ ప్రచురించిన తేదీ నుండి 60 (అరువది) రోజులు లోపల జిల్లా కలెక్టర్, మహబూబ్‌నగర్ & స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఎల్ఎ & ఆర్&ఆర్, యూనిట్-I, ఇరిగేషన్ ప్రాజెక్ట్, మహబూబ్‌నగర్ వారి సమక్షంలో సమర్పించవచ్చును.

సం/-	సం/-	సం/-
స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఎల్ఎ మరియు ఆర్&ఆర్ యూనిట్-I, ఇరిగేషన్ ప్రాజెక్ట్, మహబూబ్‌నగర్	జాయింట్ కలెక్టర్ మహబూబ్‌నగర్	జిల్లా కలెక్టర్ మహబూబ్‌నగర్

సింఘానియాకు సన్ స్ట్రోక్!

• దేశంలో అత్యంత సంపన్నుడి స్థాయి నుంచి కడు దయనీయస్థితికి దిగజారిన పారిశ్రామికవేత్త విజయ్‌పత్ సింఘానియా

• కొడుకు రూ.1,000 కోట్లు అప్పగింత


• కోర్టును ఆశ్రయించిన తండ్రి



అప్పుడు రాజదర్పం



కొడుకు గౌతమ్ సింఘానియా లగ్జరీ లైఫ్



ఇప్పుడు ఆమ్‌ఆద్మి

ముంబై: వృద్ధాప్యంలో తమ పిల్లలు సరిగ్గా చూడ్డం లేదని మన దేశంలో తల్లిదండ్రులు తరచూ ఫిర్యాదులు చేస్తుంటారు. ఇవి సాధారణంగా మధ్య తరగతి, దిగువ మధ్య కుటుంబాల్లో చూస్తూనే ఉంటాము. కానీ సరిగ్గా నాలుగు దశాబ్దాల క్రితం దేశంలోనే సంపన్నుల్లో నాలుగో స్థానంలో ఉన్న వ్యక్తి ఈ రోజు అతి సాధారణ స్థితికి.. రెండు పూటల భోజనానికి నానా ఇబ్బందులు పడుతున్నారంటే నిజంగా నమ్మగలరా? కానీ ఇది వాస్తవం.. ఇదేవరో అల్లాటప్ప వ్యక్తికి సంబంధించింది అసలే కాదు.. ప్రస్తుతం దేశంలోని ప్రతి ఇంటికి బాగా పరిచయమైన బ్రాండ్ రేమండ్స్.. దాని అధినేత డాక్టర్ విజయ్‌పత్ సింఘానియా ప్రస్తుతం ఆర్థికంగా చితికిపోయారు.. ఈ స్థితికి కారణం తన కుమారుడు గౌతమ్ సింఘానియా అని ఆయన బహిరంగంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకప్పుడు సింఘానియా అనే పేరే ఒక బ్రాండ్.. హిందీ సినిమాల్లో.. ప్రస్తుతం హిందీ టెలివిజన్ సీరియల్స్‌లో కూడా ఇంటి పేరు సింఘానియా అని గొప్పగా వాడుకుంటుంటారు.

ఇక అసలు విషయానికి వస్తే డాక్టర్ విజయ్‌పత్ సింఘానియా రేమండ్ అనే బ్రాండ్‌ను దేశంలోనే అతి పెద్ద దుస్తులు బ్రాండ్‌గా తన స్వహస్తాలతో తీసుకొచ్చారు. సాధారణంగా రేమండ్ దుస్తులు కొనుగోలు చేశారంటే ఒకప్పుడు కేవలం ధనవంతులే ఆ బ్రాండ్ దుస్తులు కొనుగోలు చేస్తారనే అభిప్రాయం ఉండేది. అయితే వయసు మీద పడిన తర్వాత ఆయన తన వ్యాపార సామ్రాజ్యాన్ని కొడుకు గౌతమ్ సింఘానియాకు అప్పగించడమే ఆయన చేసిన పాపం. కొడుకుకు వ్యాపార బాధ్యతలు ఎందుకు అప్పగించానా అని తనను తానే తిట్టుకుంటున్నారు. రాజాలా బతికిన ఆయన ప్రస్తుతం దక్షిణ ముంబైలోని కాస్తా ఎగువ మధ్యతరగతి ప్రజలు నివసించే పారాడి సొసైటీలో అద్దెకు ఉంటూ కాలం వెళ్లదీస్తున్నారు.

రెండు రోజుల క్రితం ముంబై మిర్రర్ అనే పత్రికలో సింఘానియా కథనాన్ని ప్రచురించింది. బొంబాయి హైకోర్టులో ఆయన పిటిషన్ దాఖలు చేశారని, ముంబైలోని అత్యంత ఖరీదైన ప్రాంతం మలబార్ హిల్స్‌లోని జెకె హౌస్‌లో 36 అంతస్తుల భవనాన్ని రీడెవలప్ చేసిన భవనంలో తనకు డూప్లెక్స్ హౌస్ కేటాయించాలని ఆయన కోర్టుకు విన్నవించుకున్నట్లు ప్రచురించింది. బుధవారం నాడు ఈ కేసు కోర్టు విచారణకు వచ్చింది. వ్యాపారం నుంచి రిటైర్మెంట్ తీసుకున్న టైకూన్ ప్రస్తుతం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని కోర్టుకు సింఘానియా న్యాయవాది వివరించారు.

జెకె హౌస్ 1960 ఆవిష్కరణ: 14 అంతస్తుల జెకె హౌజ్ 1960 ఆవిష్కరించారు. ఈ భవనంలో నాలుగు డూప్లెక్స్‌లున్నాయి. వీటిని రేమండ్ అనుబంధ సంస్థ పాష్‌మినా హోల్డింగ్స్‌కు అప్పగించారు. కాగా 2007లో ఈ భవనాన్ని తిరిగి నిర్మించాలని (రీడెవలప్) చేయాలని కంపెనీ నిర్ణయించింది. ఒప్పందం ప్రకారం డాక్టర్ సింఘానియా, గౌతమ్, డాక్టర్ సింఘానియా సోదరుడు క్రీశే అజయ్‌పత్ సింఘానియా భార్య వీణాదేవీ, ఆమె కుమారుడు అనంత్, అక్షయ్‌పత్‌లకు తలా 5,185 చదరపు అడుగులు కొత్తగా నిర్మించిన భవనంలో డూప్లెక్స్ ప్రతి ఒక్కరి అప్పగించాలి. దీనికి చదరపు అడుగుకు రూ.9,000 చెల్లించాలనే ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇదిలా ఉండగా వీణాదేవీ, అనంత్‌లు బొంబాయి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. అక్షయ్‌పంత్ ఇండిపెండెంట్‌గా కోర్టులో పిటిషన్ దాఖలు చేసి అపార్టుమెంటులో తమకు రావాల్సిన వాటా ఇవ్వాలని కోర్టును ఆశ్రయించారు.

ఇక డాక్టర్ విజయ్‌పత్ సింఘానియా విషయానికి వస్తే ఆయనకు ప్రస్తుతం 78 ఏళ్ల వయసు..తన సంపద అంతా కుమారుడికి ఇచ్చేశారు. కుమారుడు తండ్రికి చిల్లిగవ్వ ఇవ్వకుండా ఇంటి నుంచి గెంటేశాడని ఆయన తరపున వాదిస్తున్న డినాయర్ మాడోన్ కోర్టుకు తెలియజేశారు. డాక్టర్ సింఘానియా కంపెనీకి చెందినసుమారు రూ.1,000 కోట్ల షేర్లను తన కుమారుడు గౌతమ్ సింఘానియా పేరుపై బదలీ చేశారని .. ప్రస్తుతం ఆయనకు పూట గడవడం లేదని కోర్టుకు విన్నవించుకున్నారు. ఆయన దగ్గర ఇంకా ఏమైనా ఉంటే అది లాక్కోవాలని చూస్తున్నారు మాడోన్ ఆరోపించారు. ఆయనకు న్యాయపరంగా రావాల్సిన లబ్దిని కూడా వీరు లాగేసుకున్నారని. ఉదాహరణకు కారు, కారు డ్రైవర్‌ను తప్పించారని మాడోన్ కోర్టు వివరించారు.

గౌతమ్‌తరపు వాదన : రేమండ్ తరపున సీనియర్ న్యాయవాది జనక్ ద్వారకాదాస్, సీనియర్ అడ్వకేట్ విరాజ్ తుల్జాపూర్‌కర్‌లు గౌతమ్‌ను ఈ కేసులో పార్టీ చేయరాదని పిటిషన్‌లో కోరారు. ఈ కేసు రెండు కంపెనీలకు మాత్రమే పరిమితమని ఒకటి పాష్‌మినా హోల్డింగ్స్ .. రెండోది రేమండ్ లిమిటెడ్‌కు చెందిందని వాదిస్తున్నారు.

కంపెనీకి వ్యతిరేకంగా ఇన్‌జంక్షన్ ఆర్డర్ ఇవ్వాలని మడోన్ కోర్టును కోరారు. జెకె హౌస్‌లోని 27, 28 అంతస్తుల్లోని డూప్లెక్స్‌లో కంపెనీకి ఎలాంటి హక్కు ఇవ్వరాదని, అలాగే కంపెనీ డాక్టర్ సింఘానియాకు నెలకు 7 లక్షలకు పరిహారం ఇప్పించాలని, కంపెనీ ఖర్చుతోనే ఆయన వసతి కల్పించాలని కోర్టును కోరారు. దీనిపై గౌతమ్ న్యాయవాది ద్వారకాదాస్ మాత్రం డూప్లెక్స్‌లో థర్డ్‌పార్టీ హక్కుల ఆమోదం తెలిపారు ఇన్‌జంక్షన్ ఆర్డర్‌కు సమ్మతించారు. అయితే డాక్టర్ సింఘానియా ఇతర డిమాండ్లకు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ ఏడాది జూన్‌తో జరిగిన వార్షిక సాధారణ సమావేశంలో కంపెనీ వాటాదారులు డాక్టర్ సింఘానియాకు డూప్లెక్స్ ఇచ్చే ప్రతిపాదనను తిరస్కరించారని ద్వారక్‌దాస్ చెప్పారు.

గౌతమ్ సింఘానియా మొత్తం నాలుగు డూప్లెక్స్ (నాలుగో డూప్లెక్స్) గౌతమ్‌దని ఆక్రమించారని మడోన్ ఆరోపణంచారు. కంపెనీ సీఎండీగా ఉన్నారు కాబట్టి ఆయన ఇష్టం వచ్చినట్లు కంపెనీ నిబంధనలు మారుస్తున్నారన్నారు. రెండు పార్టీల వాదనలను విన్న జస్టిస్ గిరిష్ కులకర్ణి.. మీలో మీరు చర్చలు జరుపుకొని పరిష్కరించుకోండని తేల్చి చెప్పారు. ఇలాంటి వ్యాజ్యాలు కోర్టు వరకు రాకుండా మీలో మీరే పరిష్కరించుకుంటే హుందాగా ఉండేదన్నారు. న్యాయమూర్తి సూచన మేరకు తమలో తాము సంప్రదింపులు జరుపుకుని పరిష్కరించుకుంటామని చెప్పారు.

ఇదిలా ఉండగా కోర్టు మాత్రం డాక్టర్ సింఘానియా కోరిన విధంగా ఆయన తనకు డూప్లెక్స్ ఇవ్వాలని కోరడం.. ఇన్‌జంక్షన్ ఇవ్వాలన్న వాదనకు కోర్టు ఆమోదం తెలిపింది. రేమండ్‌ను దీనిపై ఆగస్టు 18 తమ అభ్యంతరాలను ఫైల్ చేయమని కోరింది. తదుపరి విచారణ ఈ నెల 22కు వాయిదా పడింది.

మార్కెట్లకు అమెరికా-ఉ.కొరియాల సెగ

• 216 పాయింట్ల పతనం • నష్టపోయిన హెల్త్‌కేర్, ఆటోషేర్లు

ముంబై : వరుసగా స్టాక్ మార్కెట్లు మూడో రోజు నష్టాలతో ముగిశాయి. అమెరికా - ఉత్తర కొరియాల మధ్య ఉద్రిక్తత మార్కెట్లకు నష్టాలకు కారణమయ్యాయి. బీఎస్ఈలో హెల్త్‌కేర్, బ్యాంకింగ్ రంగానికి చెందిన షేర్లు నష్టపోయాయి. బీఎస్ఈ ఏకంగా 216.35 పాయింట్లు క్షీణించి 31,797.84 వద్ద ముగిసింది. చివరగా మూడు వారాల కనిష్ఠానికి దిగివచ్చింది. ఎన్ఎస్‌సీ 70.5 పాయింట్ల నష్టపోయి 9,908.05 వద్ద ముగిసి జులై 21 నాటికి స్థాయికి పడిపోయింది. బీఎస్ఈలో అత్యధికంగా హెల్త్‌కేర్ సూచి 3.73 శాతం క్షీణించగా.. ఆటో 1.68 శాతం, క్యాపిటల్‌గూడ్స్ 1.1 శాతం, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ 1.05 శాతం నష్టపోయాయి. బీఎస్ఈలో అత్యధికంగా లాభపడిన ఐదు షేర్లు ఇలా ఉన్నాయి. ఎన్‌టీపీసీ 1.25 శాతం, ఓఎన్‌జీసీ 0.98 శాతం, ఏషియన్ పెయింట్స్ 0.84 శాతం, హెచ్‌డీఎఫ్‌సీ 0.63 శాతం, కొటక్ మహీంద్రా బ్యాంకు 0.52 శాతం కాగా దీనికి వ్యతిరేకంగా నష్టపోయిన షేర్లు ఇలా ఉన్నాయి. సన్‌ఫార్మా 5.13 శాతం, అదానీ పోర్ట్స్ 4.12 శాతం, టాటామోటార్స్ 3.17 శాతం, సిప్లా 2.83 శాతం, బజాజ్‌ఆటో 2.79 శాతంగా ఉన్నాయి. మార్కెట్ విశ్లేషకుల అంచనా ప్రకారం దేశీయ స్టాక్ మార్కెట్లు పరిమితి స్థాయిలో నష్టపోయాయని, ఇప్పటికే దేశీయ స్టాక్ మార్కెట్లు అత్యంత గరిష్ఠానికి ఎగబాకాయని దీనికి ప్రధాన కారణం ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలతో పాటు కార్పొరేట్ ఫలితాలు మెరుగ్గా నమోదు కావడమని చెబుతున్నారు. గ్లోబల్ మార్కెట్లో సంభవిస్తున్న పరిణామాల నేపథ్యంలో మార్కెట్లు ఇక్కడి నుంచి 4-5 శాతం వరకు తగ్గే అవకాశాలున్నాయని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. తిరిగి మార్కెట్లకు వస్తే సన్‌ఫార్మాస్యూటికల్స్ షేరు ఏకంగా



ఐదు శాతం క్షీణించింది. దీనికి ప్రధాన కారణంగా సన్‌ఫార్మా అనుబంధ సంస్థ టారో ఫార్మాస్యూటికల్స్ ఇండస్ట్రీస్ జూన్ త్రైమాసికంలో లాభాలు 54.5 మిలియన్ డాలర్లకు పడిపోయాయి. అమెరికా స్టాక్ మార్కెట్ల విషయానికి వస్తే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ ఉత్తర కొరియాకు గుణపాఠం చెప్పాలని ఆవేశంతో స్పందించడంతో అమెరికా మార్కెట్లో ఇన్వెస్టర్లు తమ వద్ద ఉన్న షేర్లను విక్రయించి బయటపడ్డారు.

ఫ్లిప్‌కార్ట్ బిగ్ ఫ్రీడం సేల్ షురూ

• ఈ నెల 12 వరకు కొనసాగింపు

• 50 శాతం వరకు డిస్కౌంట్ల ఆఫర్

హైదరాబాద్ : భారత్‌కు చెందిన ఈ - కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ నాలుగు రోజుల పాటు ఇండిపెండెన్స్ డే సేల్‌ను బుధవారం నుంచి (9వ తేదీ) నుంచి మొదలు పెట్టింది. ఈ నెల 12 వరకు ఈ సేల్ కొనసాగుతుంది. వివిధ రకాల ప్రొడక్టులపై 30 శాతం వరకు డిస్కౌంట్లను ఆఫర్ చేస్తోంది. వాటిలో స్మార్ట్‌ఫోన్, ఎలక్ట్రానిక్స్, కిచెన్‌వేర్, దుస్తులు, హోంఫర్నిషింగ్‌తో పాటు ఇతర వస్తువులపై ఈ ఆఫర్లు ఇస్తున్నట్లు వెబ్‌సైట్‌లో తెలియజేసింది. ఇండిపెండెన్స్‌డే సేల్‌లో అతి పెద్ద గృహోపకరణాలు ఉదాహరణకు రెఫ్రిజిరేటర్లు, వాషింగ్ మిషిన్స్, జ్యూసర్, మిక్సర్, గ్రైండర్, ఎలక్ట్రానిక్ వస్తువులు, యాక్సెసరీస్ ఉదాహరణకు టాబ్లెట్లు, ల్యాప్‌టాప్స్, హెడ్‌ఫోన్స్, పవర్ బ్యాంకులతో పాటు ఇతర వస్తువులపై గ్యారంటీగా 50 శాతం డిస్కౌంట్ ఆఫర్ చేస్తున్నట్లు వెబ్‌సైట్‌లో తెలిపింది. అలాగే



స్మార్ట్‌వాచెస్‌పై ఫ్లాట్ 50 శాతం, లెనోవో కె5 నోట్‌పై ఫ్లాట్ డిస్కౌంట్ 3,500 ఆఫర్ చేస్తోంది.

వాస్తవ ధర రూ.13,499. దీంతో పాటు జియోమి రెడ్‌మీ నోట్ 4పై ఎక్స్ఛేంజీ ఆఫర్ రూ.1000 వరకు అందుబాటులో ఉంచింది. అలాగే ఆపిల్ ఐఫోన్ 7, ఐఫోన్ 6 ఎస్‌పై కూడా డిస్కౌంట్ ఆఫర్‌ను ప్రకటించింది. దీంతో పాటు ఫోన్‌పే వ్యాలెట్‌ను యాక్టివేట్ చేసుకుంటే 1947 కస్టమర్లకు క్యాష్ అవార్డులను అందిస్తుంది. అలాగే హెచ్‌డీఎఫ్‌సీ డెబిట్, లేదా క్రెడిట్‌కార్డులపై కొనుగోలు చేస్తే 10 శాతం తక్షణమే క్యాస్‌బ్యాక్ ఇవ్వడం జరుగుతుందని ఫ్లిప్‌కార్ట్ వెబ్‌సైట్‌లో ప్రకటించింది.

ఎల్‌జీ నుంచి క్యూ6 స్మార్ట్‌ఫోన్

ధర రూ.14,990

న్యూఢిల్లీ : ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ మొట్టమొదటిసారి భారత్ మార్కెట్లో క్యూ సీరీస్‌ను పరిచయం చేసింది. బుధవారం నాడు కొత్తగా క్యూ6 సీరీస్‌ను ఆవిష్కరించింది. 100 డిగ్రీల సెల్ఫీ కెమెరా రూ.14,900కు అందుబాటులోకి తెచ్చింది. ఈ ఫోన్‌కు క్వాల్‌కామ్ స్నాప్‌డ్రాగన్ 435 ప్రాసెసర్‌తో పాటు 3జీబీ రామ్, 32 జీబీ రోమ్ యాండ్రియాడ్ 7.1.1 నౌట్ ఆపరేటింగ్ సిస్టమ్‌తో పనిచేస్తుంది. 4జీ వోల్టీ డివైజ్‌కు 3,000 ఎంఏహెచ్ బ్యాటరీని అందుబాటులో ఉంచింది. కొత్త రేంజిఫోన్ ధర తక్కువ ధరకు లభిస్తున్నందు వల్ల ప్రతి ఒక్కరు ఈ ఫోన్ కొనుగోలు చేసి ఆనందించవచ్చునని ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ అమిత్ గుజ్రాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్‌జీ క్యూ6 ఫోన్ విషయానికి వస్తే 5.5 అంగుళాల ఎఫ్‌హెచ్‌డీ డిస్‌ప్లేతో పాటు 13 ఎంపీ రేయిర్ కెమెరా, 5ఎంపీ వైడ్ ఎంగిల్ సెల్ఫీ షూట్ తీసుకోవచ్చు. అదనపు ఫీచర్ల విషయానికి వస్తే ఫేస్ రికగ్నిషన్, గూగుల్ అసిస్టెంట్‌ను కూడా అందుబాటులో ఉంచారు. దీంతో పాటు ఆరు నెలల్లోగా ఫ్రీ స్క్రీన్ రిప్లేస్‌మెంట్‌ను ఉచితంగా అందిస్తుంది. ఆమెజాన్ ఇండియా ఆన్‌లైన్‌లో ఈ ఫోన్ లభిస్తుందని కంపెనీ ఒక ప్రకటనలో వివరించింది.



మహీంద్రా చిన్న ట్రాక్టరు జీవో ఆవిష్కరణ



బెంగళూరు : మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్ వ్యవసాయ పనిముట్ల తయారీ విభాగం బుధవారం చిన్న ట్రాక్టర్ మహీంద్రా జీవో ఆవిష్కరించింది. సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఈ ట్రాక్టరును రూపుదిద్దింది. 25 హెచ్‌పీ కేటగిరి కంటే తక్కువ సామర్థ్యం కలిగిన ఈ ట్రాక్టర్ ధర రూ.4 లక్షలు (ఎక్స్ షోరూం కర్నాటక). కాగా ఈ ట్రాక్టర్ పంటలకు, ఉద్యావనాలు నిర్వహించుకునేందుకు బాగా పనికొస్తుందని కంపెనీ ఒక ప్రకటనలో వివరించింది. ఈ ట్రాక్టర్ 4డబ్ల్యుడి వెర్షన్‌తో 24 హెచ్‌పీ, పీటీవో పవర్ 22హెచ్‌పీతో లభిస్తుందని కంపెనీ వైస్ ప్రెసిడెంట్ రవీంద్ర సహానే చెప్పారు. కర్నాటకలో ప్రధానంగా పత్తి, పప్పులు, చెరకు, చిరుధాన్యాలకు కీలక మార్కెట్ కాబట్టి ఈ ట్రాక్టరు ఉపయుక్తంగా ఉంటుందన్నారు.

ఫోర్బ్స్ ఇన్నోవేటివ్ కంపెనీ జాబితాలో హెచ్‌యూఎల్, ఎయిర్‌టెల్, ఎల్‌అండ్‌టీ

న్యూఢిల్లీ : ఫోర్బ్స్ ఇన్నోవేటివ్ 100 కంపెనీల జాబితాలో భారత్‌కు చెందిన మూడు కంపెనీలు స్థానం దక్కిచుకున్నాయి. వాటలో హిందుస్తాన్ యూనీలీవర్, ఏషియన్ పెయింట్స్, భారతి ఎయిర్‌టెల్‌లున్నాయి. అయితే ప్రపంచంలోని టాప్ కంపెనీలో నెంబర్ వన్ స్థానాన్ని టెల్సామోటార్స్‌ను సేల్స్‌ఫోర్స్ డాట్‌కామ్ వెనక్కి నెట్టి నెంబర్ స్థానాన్ని ఆక్రమించింది. భారత్‌కు



చెందిన కంపెనీల విషయానికి వస్తే హెచ్‌యూఎల్, ఏషియన్ పెయింట్స్ గత ఏడాది 31, 18 స్థానాల్లో ఉండగా.. ప్రస్తుతం ఏడు, ఎనిమిది ర్యాంకులకు ఎగబాకాయి. భారతి ఎయిర్‌టెల్ 78వ ర్యాంకుకు చేరింది. టాటా కన్సెల్టెన్సీ సర్వీసెస్, సన్‌ఫార్మా, లార్సన్ అండ్ టర్బోలు 2016లో స్థానం దక్కించుకోగా.. ఈ ఏడాది స్థానం దక్కించుకోలేకపోయాయి. దీంతో జాబితాలో మొత్తం ఐదు కంపెనీల నుంచి మూడు కంపెనీల స్థాయికి దిగజారాయి. జాబితాలో స్థానం దక్కించుకోవాలంటే ఏడు సంవత్సరాల ఆర్థిక గణాంకాలు 10 బిలియన్ డాలర్ల మార్కెట్‌క్యాప్‌కు చేరితేనే స్థానం దక్కుతుందని ఫోర్బ్స్ ప్రకటనలో వివరించింది. టాప్ 10లో స్థానం దక్కించుకున్నవి అమెజాన్ డాట్‌కామ్ 3వ స్థానం, షాంఘై రాస్ బ్లడ్ ప్రొడక్ట్స్ 4వ స్థానం, నెట్‌ఫ్లెక్స్ 5, ఇన్‌సిటి 6, నావేర్ 9, రీజెనారన్ ఫార్మాస్యూటికల్స్ 10, వీటితో పాటు అబోడ్ సిస్టమ్స్, మారియట్ ఇంటర్నేషనల్, నీల్సన్, మాస్టర్‌కార్డ్, కోకాకోలా, ప్రాక్టర్ అండ్ గేంబర్, పెప్సీకో, కాల్గేట్ పాల్మోలివ్‌లు స్థానం దక్కించుకున్నాయి.

21 పైసలు క్షీణించిన రూపాయి

ముంబై : డాలర్ మారకంతో రూపాయి 21 పైసలు క్షీణించి 63.84 వద్ద ముగిసింది. అమెరికా, ఉత్తర కొరియా మధ్య ఉద్రిక్తతలే కారణం. కాగా బుధవారం ఫారెక్స్ మార్కెట్లో ప్రారంభంలోనే 4పైసలు నష్టంతో 63.79 వద్ద ట్రేడింగ్ మొదలైంది. అటు తర్వాత 63.84 నుంచి 63.71 మధ్య ఊగిసలాడి ఎట్టకేలకు 63.82 వద్ద ముగిసింది.





సీఐఐ అధ్యక్షురాలిగా ఎంపికైన శోభన కామినేని ఢిల్లీలోని తాజ్‌మహల్ హోటల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టి.సుబ్బిరామిరెడ్డి అభినందిస్తున్న చిత్రం.

తెలంగాణ ప్రభుత్వము
రెవెన్యూ శాఖ
రాజన్న సిరిసిల్ల జిల్లా

ఫారము-C

(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం-2016 (చట్టం 21/2017) ద్వారా సవరించబడిన భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013, సెక్షన్ 11 మరియు 10ఎ మినహాయింపు అనుసరించి)

ఫైల్ నెం. జి2/1960/2017 తేది: 08.08.2017

ఈ దిగువ నిర్దిష్టపరచిన రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ముస్తాబాద్ మండలం, తెర్లుమద్ది గ్రామం, బందనకల్ గ్రామం మరియు మొర్రాపూర్ గ్రామం, తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల గ్రామాలలో విస్తీర్ణం 39.23 ఎకరములు ప్రజా ప్రయోజనం నిమిత్తము అనగా శ్రీ రంగనాయక సాగర్ కాళేశ్వరం ప్రాజెక్ట్, ప్యాకేజి నెం.11 కొరకు ఈ దిగువ చూపిన భూమి అవసరమైయున్నదని భావించినందున సెక్షన్ 6 (2) క్రింద చట్టం 30/2013 లో పేర్కొనిన ప్రకారం నీటి పారుదల శాఖ ప్రాజెక్ట్ సామాజిక ప్రభావం అధ్యయన నివేదిక అవసరం లేనందున అనుబంధంలో పేర్కొనిన భూముల కొరకు నోటీసు జారీచేయనైనది.

నిర్వాసిత కుటుంబాల పునరావాస, పునరుపాధి కల్పనకై జాయింట్ కలెక్టర్ గారిని ప్రాజెక్ట్ కార్యనిర్వహణ అధికారిగా నియమించబడినారు.

కావున రాజన్న సిరిసిల్ల జిల్లాలో ముస్తాబాద్ మండలము, తెర్లుమద్ది గ్రామం, బందనకల్ గ్రామం మరియు మొర్రాపూర్ గ్రామం, తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామాలలో విస్తీర్ణం 39.23 ఎకరములు గల భూమి యొక్క వివరములు, ఈ క్రింద చూపిన వానిని భూసేకరణ పనుల ప్రారంభ నిమిత్తం ప్రాథమిక ప్రకటన జారీచేయనైనది.

క్రమ సంఖ్య	సర్వే నెం.	సేకరించ దలచిన భూమి విస్తీర్ణం	ఖుష్కి/ పట్టా/ తరి	పట్టాదారు పేరు	అనుభవదారు పేరు	చెట్లు, ఇతర కట్టడములు వివరాలు
1	2	3	4	5	6	7
				తెర్లుమద్ది గ్రామం ముస్తాబాద్ మండలం		
1	231	0.23	ఖుష్కి/ పట్టా	గోక మనెమ్మ భర్త నర్సయ్య బైతి ఎల్లయ్య తండ్రి కర్రే బాగయ్య పెద్దామామిండ్ల భూతి తండ్రి లక్ష్మణ్, గోక కైలాసం	బైతి బాలయ్య తండ్రి బాలయ్య	
2	234	1-02	ఖుష్కి/ పట్టా	బద్ద రాములు తండ్రి హన్మంతు బద్ద దేవరాజు తండ్రి రాములు మామిండ్ల హన్మంతు తండ్రి రామస్వామి మామిండ్ల లక్ష్మి భర్త బాలయ్య మామిండ్ల రుక్కమ్మ భర్త రామాస్వామి మామిండ్ల కాంతలక్ష్మి తండ్రి రామస్వామి	బద్ద రాములు తండ్రి హన్మయ్య మామిల్ల కాంతలక్ష్మి తండ్రి రామస్వామి మామిల్ల రామస్వామి తండ్రి వెంకటయ్య	
3	235	1-34	ఖుష్కి/ పట్టా	బైతి యాదగిరి తండ్రి బాలయ్య జెల్ల నర్సయ్య తండ్రి రాజయ్య జెల్ల చంద్రకళ భర్త నర్సయ్య బైతి బుచ్చమ్మ భర్త యాదగిరి ఈర్ల ఇంద్రమ్మ భర్త ఖరేందర్ ఈర్ల తులసమ్మ భర్త రవీందర్ కొనయ్యగారి రాములు తండ్రి ఎల్లయ్య	కూర్మ యాదయ్య తండ్రి బాలయ్య వీర్ల ఖలేందర్ తండ్రి మల్లయ్య కొన్నయిగారి రాములు తండ్రి ఎల్లయ్య జెల్ల చంద్రయ్య తండ్రి నర్సయ్య	
4	236	0-33	ఖుష్కి/ పట్టా	కలకొండ రవీందర్‌రావు తండ్రి వెంకటరావు కలకొండ హన్మంతురావు తండ్రి వెంకట రావు ఈర్ల ఇంద్రమ్మ భర్త ఖరేందర్ ఈర్ల తులసమ్మ భర్త రవీందర్ కొనయ్యగారి రాములు తండ్రి ఎల్లయ్య మామిండ్ల రుక్కమ్మ భర్త రామస్వామి	మామిల్ల రామస్వామి తండ్రి వెంకటయ్య	(1) బావి
5	237	2-18	ఖుష్కి/ పట్టా	మామిండ్ల కిష్టయ్య తండ్రి హన్మంతు మామిండ్ల రామస్వామి తండ్రి హన్మంతు మామిండ్ల బాలయ్య తండ్రి కిష్టయ్య మామిండ్ల లక్ష్మి భర్త యాదయ్య మామిండ్ల శ్రీనివాస్ తండ్రి ఎల్లయ్య	వీర్ల దేవయ్య తండ్రి నర్సయ్య కాలువ మామిల్ల కిష్టయ్య తండ్రి హన్మంతు రోడ్ మామిల్ల శ్రీను తండ్రి ఎల్లయ్య మామిల్ల సత్తయ్య తండ్రి బాలయ్య	
6	238	0-34	ఖుష్కి/ పట్టా	బైతి నర్సయ్య తండ్రి బాలయ్య బైతి యాదగిరి తండ్రి బాలయ్య బైతి బీరయ్య తండ్రి బాలయ్య బైతి కొమురయ్య తండ్రి బాలయ్య చిట్నేని సుధాకర్ రావు	బైతి బాలయ్య తండ్రి బాలయ్య	
7	239	0-32	ఖుష్కి/ పట్టా	మామిండ్ల ఎల్లయ్య మామిండ్ల బాలయ్య తండ్రి రాజయ్య బైరి మల్లయ్య తండ్రి బాగయ్య గంగాల ఎల్లయ్య తండ్రి ఎల్లయ్య బైరి కొమురయ్య తండ్రి బాలయ్య మామిండ్ల లక్ష్మణ్ తండ్రి వెంకటరాజం	మామిల్ల శ్రీను తండ్రి ఎల్లయ్య బైతి బాలయ్య తండ్రి బాలయ్య	
8	244	1-00	ప్రభుత్వ భూమి	ప్రభుత్వ భూమి	ప్రభుత్వ భూమి	
మొత్తం		9-16				
				బందనకల్ గ్రామం ముస్తాబాద్ మండలం		
1	95	0-20	ఖుష్కి/ పట్టా	దావనపల్లి గోపాల్‌రావు తండ్రి నారాయణరావు	అంబటి రాయుడు	50-దానిమ్మ
2	96	0-34	ఖుష్కి/ పట్టా	కృష్ణమనేని శ్రీనివాసరావు తండ్రి ఆనందరావు	అంబటి రాయుడు	30-దానిమ్మ
మొత్తం		1-14				
				మొర్రాపూర్ గ్రామం ముస్తాబాద్ మండలం		
1	3	0-37	ఖుష్కి/ పట్టా	బోయిని నాగరాజు తండ్రి రాజయ్య బోయిని లక్ష్మణ్ తండ్రి రాజయ్య బోయిని రాజయ్య తండ్రి మల్లయ్య చిగురు నర్సయ్య తండ్రి వెంకయ్య చిగురు నర్సయ్య తండ్రి రాజయ్య చిగురు శంకరయ్య తండ్రి రంగయ్య చిగురు లక్ష్మి భర్త రాములు చిగురు రాజనర్సయ్య	చిగురి యాదగిరి తండ్రి రాములు చిగురి రాజనర్సయ్య తండ్రి రంగయ్య చిగురి నర్సయ్య తండ్రి వెంకయ్య	(1) బావి (1) బావి
2	4	1-04	ఖుష్కి/ పట్టా	చిగురు నర్సయ్య తండ్రి వెంకయ్య బోయిని అంజవ్వ భర్త నాగరాజు చిగురు లక్ష్మి భర్త రాములు చిగురు నర్సయ్య తండ్రి రాజయ్య బోయిని నర్సయ్య బోయిని నాగరాజు తండ్రి రాజయ్య బోయిని లక్ష్మణ్ తండ్రి రాజయ్య	చిగురి రాజనర్సయ్య తండ్రి రంగయ్య బోయిని నర్సయ్య తండ్రి మల్లయ్య	2-టేకు 2-టేకు 2-వేప
3	5	2-20	ఖుష్కి/ పట్టా	సురభి శ్రీమతి భర్త మాధవరావు ఆరేటి దేవయ్య తండ్రి వెంకయ్య నాంపల్లి వెంకటయ్య తండ్రి భూమయ్య దీటి లక్ష్మి భర్త నర్సయ్య దీటి రాజమని భర్త బాలయ్య	కుమ్మరి వెంకటి చాకలి బాలయ్య దేవయ్య గౌడ్ తండ్రి వెంకటి సురభి మాధవరావు	
4	7	1-25	ఖుష్కి/ పట్టా	బోయిని దేవయ్య తండ్రి ఆగయ్య కంచర్ల సాయిలు తండ్రి రాజయ్య ఆవునూరి కనుకయ్య ఆగయ్య మైలారపు ఎల్లయ్య తండ్రి బాలయ్య	బోయిని నర్సయ్య బోయిని ఆగయ్య కంచర్ల రాములు తండ్రి సాయిలు కంచర్ల వెంకటి తండ్రి సాయిలు రోడ్ మైలరపు ఎల్లయ్య తండ్రి బాలయ్య	1-బోరు
5	8	2-01	ఖుష్కి/ పట్టా	గండి లింగయ్య తండ్రి బాలయ్య కొండ నాగేందర్ తండ్రి గౌరయ్య గండి నారాయణ బోయిని నాగయ్య తండ్రి రాజయ్య సురభి మాధవరావు తండ్రి తిరుపతి రావు సురభి వెంకట రావు తండ్రి తిరుపతి రావు గండి నారాయణ తండ్రి బాలయ్య బోయిని కృష్ణ తండ్రి నర్సింలు బొతిని రాములు జెల్ల రాజు తండ్రి సాయిలు బోయిని ఆగయ్య తండ్రి రామయ్య	బోయిని నర్సయ్య బోయిని ఆగయ్య బోయిని రాములు బోయిని ధర్మయ్య గందే నారాయణమూర్తి తండ్రి బాలయ్య గందే లింగమూర్తి తండ్రి బాలయ్య	(1) మర్రి
6	13	1-03	ఖుష్కి/ పట్టా	సురభివేణుగోపాల్‌రావు తండ్రి వెంకటరావు సురభి శ్రీనివాస్ రావు తండ్రి వెంకటరావు	సురభి వేణుగోపాల్‌రావు రావు తండ్రి వెంకటరావు సురభి శ్రీనివాస్ రావు తండ్రి వెంకటరావు	(2)చింతలు (6)మామిడి 1-కొట్టం 1-నీళ్లతొట్టి
7	14	0-11	ఖుష్కి/ పట్టా	సురభి నారాయణరావు తండ్రి నర్సింగ రావు సురభి పుష్పల భర్త వెంకట రావు	సురభి శ్రీనివాస్ తండ్రి వెంకటరావు	(5) వేప 5) సీతాఫలం
8	16	2-37	ఖుష్కి/ పట్టా	సురభి పుష్పల భర్త వెంకటరావు సురభి కమలాకర్ రావు తండ్రి లింగారావు చింతల అమృతవ్వ సురభి మాధవ రావు తండ్రి తిరుపతిరావు సురభి వెంకటరావు తండ్రి తిరుపతి రావు సురభి రామారావు తండ్రి శంకర్ రావు	సురభి శ్రీనివాస్ తండ్రి వెంకటరావు సురభి వెంకటరావు తండ్రి తిరుపతి రావు సురభి రామారావు తండ్రి శంకరావు కాలువ	
9	17	1-34	ఖుష్కి/ పట్టా	పోచంపల్లి కిష్టయ్య తండ్రి రాజయ్య ఎల్కపల్లి కుంటయ్య తండ్రి మల్లయ్య ఎల్కపల్లి దేవయ్య తండ్రి మల్లయ్య ఎల్కపల్లి రాజయ్య తండ్రి మల్లయ్య	పోచంపల్లి కిష్టయ్య తండ్రి రాజయ్య (చాకలి) రోడ్	(3) తాటి (2) వేప (1) మర్రి
10	18	1-23	ఖుష్కి/ పట్టా	బోయిని శంకర్ తండ్రి స్వామి ఎల్కపల్లి వెంకటి తండ్రి దేవయ్య ఎల్కపల్లి దేవయ్య	బోయిని శంకర్ తండ్రి స్వామి ఎల్కపల్లి దేవయ్య తండ్రి మల్లయ్య రోడ్	1-బోరు 1-బోరు
11	19	0-16	ఖుష్కి/ పట్టా	వాలం మధుసూదన్ రావుతండ్రి విట్టల్‌రావు, మెరుగు హన్మంతుగౌడ్ తండ్రి లింగా గౌడ్ పిల్లి శివయ్య తండ్రి ఓదెలు వేముల నర్సింగారావు తండ్రి జగ్గారావు	మేర్గు హన్మంత్ గౌడ్ తండ్రి లింగా గౌడ్	
12	21	0-22	ఖుష్కి/ పట్టా	వాలం మధుసూదన్ రావుతండ్రి విట్టల్‌రావు, మెరుగు హన్మంతుగౌడ్ తండ్రి లింగా గౌడ్ పిల్లి శివయ్య తండ్రి ఓదెలు వేముల నర్సింగారావు తండ్రి జగ్గారావు బోయిని శంకర్ నారాయణరావు	బోయిని శంకర్ తండ్రి స్వామి మేర్గు హన్మంత్ గౌడ్ తండ్రి లింగా గౌడ్	
13	153	1-09	ఖుష్కి/ పట్టా	చెగురు రాజేశం తండ్రి దాంద్రయ్య చిగురు దాంద్రయ్య తండ్రి రంగయ్య చిగురు అశోక్ తండ్రి రాజనర్సయ్య గంగాపురం ఎల్లమ్మ గంగాపురం నర్సయ్య బడ్డ ఎల్లయ్య బడ్డ రాములు	చిగురి చంద్రయ్య తండ్రి రంగయ్య బద్దం రవి తండ్రి ఎల్లయ్య బద్దం లింగయ్య తండ్రి ఎల్లయ్య బద్దం రాములు తండ్రి హన్మయ్య	
14	156	0-24	ఖుష్కి/ పట్టా	దాట్ల నర్సయ్య జిగిలి నర్సయ్య తండ్రి రాజయ్య జిగిలి నారాయణ జిగిరి నర్సయ్య జిగిరి రాజయ్య జగిని రాములు	చిగురి నర్సయ్య తండ్రి రాజయ్య చిగురి శంకరయ్య తండ్రి రంగయ్య బోయిని నర్సయ్య తండ్రి చిగురి నర్సయ్య తండ్రి వెంకటయ్య	
15	157	1-39	ఖుష్కి/ పట్టా	జిగిరీ లక్ష్మి బోయిని నర్సయ్య	చిగురి యాదగిరి తండ్రి రాములు చిగురి నర్సయ్య తండ్రి రాజయ్య	
16	158	1-17	ఖుష్కి/ పట్టా	జిగిరి నాగరాజు తండ్రి రాజయ్య జిగిరి లక్ష్మణ్ తండ్రి రాజయ్య చిగురు శంకరయ్య తండ్రి రంగయ్య జిగిరి లక్ష్మి భర్త రాములు జిగిరి నర్సయ్య తండ్రి వెంకయ్య	చిగురి నర్సయ్య తండ్రి వెంకటయ్య చిగురి శంకరయ్య తండ్రి రంగయ్య చిగురి యాదగిరి తండ్రి రాములు రోడ్	
17	159	2-22	ప్రభుత్వ భూమి	ప్రభుత్వ భూమి	ప్రభుత్వ భూమి	
మొత్తం		24-24				
				జిల్లెల్ల గ్రామం తంగళ్ళపల్లి మండలం		
1	1038	0-24	ప్రభుత్వ భూమి	ప్రభుత్వ భూమి	ప్రభుత్వ భూమి	
2	1073	1-30	సీలింగ్ పట్టా	సీలింగ్ పట్టా	సీలింగ్ పట్టా	
3	1075	0-29	ఖుష్కి/ పట్టా	చిట్యాల పోచయ్య తండ్రి భూమయ్య చిట్యాల రాజు తండ్రి చంద్రయ్య చిట్యాల చంద్రయ్య తండ్రి ఎల్లయ్య చిట్యాల కనకయ్య తండ్రి ఎల్లయ్య చిట్యాల కనకయ్య తండ్రి చంద్రయ్య గీస బాలరాజు గీస శంకర్ గీస ముత్తయ్య	కాటు రాజయ్య రోడ్	
4	1076	1-06	ఖుష్కి/ ఇనాం	ఆలకుంట్ల నర్సింహులు తండ్రి రాములు కాటు అంజయ్య కాటు రాజయ్య తండ్రి రాములు గీస ఎల్లయ్య చిట్యాల అంజయ్య తండ్రి వెంకటయ్య కాటు మల్లయ్య రాగుల ముత్తవ్వ	ఆలకుంట్ల నర్సింహులు తండ్రి రాములు కాటు అంజయ్య కాటు రాజయ్య ఆలకుంట నర్సయ్య	
మొత్తం		4-09				
వెరశి మొత్తం		39-23				

ఇట్టి ప్రకటన భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం 2016 (చట్టం 21/2017) ద్వారా సవరించబడిన భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013, సెక్షన్ 11(1) (కేంద్ర చట్టము నెం. 30/2013) అనుసరించి సంబంధిత వ్యక్తులందరికి తెలియజేయు నిమిత్తం జారీ చేయనైనది.

భూమి యొక్క ప్లాన్, ఏదైనా పని దినము మరియు పనివేళలలో జిల్లా కలెక్టర్, రాజన్న సిరిసిల్ల గారి కార్యాలయంలో మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి, సిరిసిల్ల గారి కార్యాలయములో తనిఖీ చేసుకోవచ్చును. తదుపరి తెలంగాణ ప్రభుత్వం / కలెక్టర్ మరియు సంబంధిత ప్రభుత్వం ఎంత భూమిని స్వాధీనం చేసుకోవాలో నిర్ణయించుకొనే క్రమములో సెక్షన్ 12 ప్రకారం అధికారులు, ఉద్యోగులు వారి వద్ద పని చేసి కార్మికులకు (కూలీలకు) పైన చూపిన భూములలో గల ఏదైనా ప్రదేశములోకి ప్రవేశించి అవసరమైన ఇతర చర్యలు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11(4) ప్రకారం కలెక్టర్ అనుమతి లేకుండా ప్రాథమిక ప్రకటన జారీ చేసిన తేదీ నుండి ఆ ప్రకటనలో ఉదహరించబడిన భూములకు సంబంధించి ఎవరూ ఎటువంటి లావాదేవీలు /తాకట్టు మొదలగు చర్యలు చేపట్టరాదు.

తెలంగాణ ప్రభుత్వ సవరణ చట్టం 21/2017లోని సెక్షన్ 23 మరియు 30 ప్రకారము ప్రకటించబడిన కార్యార్థము భూమిని దత్తం చేయుటకు ఆసక్తి గల వ్యక్తులు నేరుగా దిగువ భూసేకరణ అధికారికి తమ అంగీకారము తెలుపుతూ తగు పరిహారం పొందవచ్చును.

ఇందుమూలంగా తెలంగాణ RFCTLARR (తెలంగాణ సవరణ) చట్టము, 2016 (చట్టము 21/2017)లోని సెక్షన్ 10ఎ(బి) చాప్టర్ III A నిబంధనల క్రమము తెలంగాణ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును భూసేకరణ చట్టము (RFCTLA&RR ACT) 2013లోని చాప్టర్ II & III లోని నిబంధనల నుండి విముక్తం చేయనైనది.

సెక్షన్ (15) ప్రకారం, ఇట్టి ప్రాథమిక ప్రకటన జారీ తరువాత పైన చూపించిన భూములలో ఎలాంటి సంబంధమున్న వ్యక్తులైన భూసేకరణపై అభ్యంతరములున్నచో అట్టి వ్యక్తులు, ఇట్టి ప్రకటన జారీ చేసిన (60) దినములలోపు భూసేకరణ అధికారి ముందు వారి అభ్యంతరములు వ్రాతపూర్వకంగా తెలియజేయవచ్చును.

సం/-	సం/-	సం/-
యన్. పాండురంగ భూసేకరణ అధికారి మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి, సిరిసిల్ల	షేక్ యాస్మిన్ భాషా జిల్లా సంయుక్త కలెక్టర్, రాజన్న సిరిసిల్ల	డి. కృష్ణ భాస్కర్ జిల్లా కలెక్టర్, రాజన్న సిరిసిల్ల

(మిగతా 9వ పేజీలో)

ఎన్నాళ్లీ ఆశల పల్లకీ..!

● మా వెతలు తీరేదెన్నడో...!? ● పట్టించుకునే నాథడే లేదు ● సంఘాలున్నా నామమాత్రమే.. ● కరివేపాకు చందంగా హోంగార్డుల బతుకు బండి



హైదరాబాద్, ఆంధ్రప్రభ: రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 22,000 మంది హోంగార్డుల జీవనం ఆశల పల్లకీనే తలపిస్తోంది. హోంగార్డులందర్నీ రెగ్యులరైజ్ చేస్తామనడంతో వారందరిలో ఎక్కడలేని ఆనందం తొంగిచూసింది. తమకిక మంచి రోజులు రానున్నాయని వారంతా భావించారు. ఆనక రెగ్యులరైజ్ చేయడం సాధ్యం కాదని ఉన్నతాధికారులు ప్రభుత్వానికి తెలపడంతో ఆ ప్రతిపాదన కాస్తా అటకెక్కింది. పోలీసులకు చేదోడు వాదోడుగా సేవలనందిస్తున్న హోంగార్డులు తమ సమస్యలపై ఇటీవల రోడ్డెక్కిన సంగతి గుర్తుండే ఉంటుంది. పోలీసులతో సమాన స్థాయిలో వారికంటే మిన్నగా పోలీసులకు చేదోడువాదోడుగా సేవల నందిస్తున్న తమపై చిన్న చూపు చూసేవారే తప్ప తమను ఆదుకోమన్న ధ్యాస ఎవరికీ కలగడం లేదని వారంతా అంతర్లీనంగా బాధపడుతూనే ఉన్నారు. రెగ్యులరైజేషన్ మాట అటుంచితే.. ఇటీవల హోంగార్డులు కూడా కానిస్టేబుల్స్‌తో సమాన స్థాయిలో జీత భత్యాలు అందిస్తే వారి జీవితాలు మెరుగున పడతాయని ఆ క్రమంలో వారి జీతం రూ.19 వేల నుంచి రూ.20 వేల మధ్యకు పెరగనుందన్న వార్తా కథనాలు వెల్లువెత్తాయి. దీంతో ఒక్కసారిగా హోంగార్డుల ముఖాల్లో చిరు నవ్వులు వెల్లివిరిశాయి. తమకిక పూర్తిస్థాయిలో కష్టాలు తీరినట్లేనని భావించారు. అది కూడా ఎంతో కాలం నిలువలేదు. తమను కరివేపాకులా వాడుకోవడం తప్ప తమ మంచి, చెడులను పట్టించుకునే వారే కరువయ్యారన్న వారి ఆందోళనలో నిజం లేకపోలేదు. దాదాపుగా 12 గంటల పాటు హోంగార్డులు విధులు నిర్వ ర్తిస్తున్నారు. వారికి ప్రస్తుతం అందించే రూ.12,000 జీతం సైతం నెల దాటి 15 రోజులు పూర్తయిన తర్వాత కానీ వచ్చే పరిస్థితి నెలకొందని అంటున్నారు. తమకు ఏ సదుపాయాలు ఉండటం లేదని, చివరికీ ఆరోగ్యపరంగా సమస్యలు వచ్చినా తామే బయట వైద్యం చేయించుకోవాల్సిన దుస్థితి ఉందని హోంగార్డులంటున్నారు. ఇక తమకు అందజేసే కిట్‌లు సైతం నాసిరకంగా ఉంటున్నాయని, ఇది కూడా ఎవరికీ చెప్పుకోలేని పరిస్థితి తమదని ఆవేదన చెందుతున్నారు.

ఈ మారు కాకపోయినా మరో మారైన తమ జీవితాల్లో స్థిరత్వం వస్తుందని గంపెడాశతో విధి నిర్వహణ చేస్తున్నా తమ బతుకులు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయి తప్ప పరిస్థితుల్లో ఎలాంటి మార్పులు కనబడకపోగా మరింత అధ్వాన్న స్థితిలో నెట్టేయబడుతున్నాయి తప్ప పరిష్కారమన్నది కనుచూపు మేర కాన రావడం లేదన్నది వారి వేదనగా ఉంది.

ముగిసిన విక్రమ్‌గౌడ్ కస్టడీ

● చంచల్‌గూడ జైలుకు తరలింపు ● నాలుగ గంటల పాటు విచారణ ● సహకరించని వైనం



హైదరాబాద్, ఆంధ్రప్రభ: విక్రమ్ గౌడ్‌ను విచారించేందుకు నాంపల్లి కోర్టు పోలీసులకు అనుమతినిచ్చింది. చంచల్ గూడ జైలు నుంచి విక్రమ్‌గౌడ్ తో సహా ఐదుగురు నిందితులకు మూడు రోజుల కస్టడీకి కోర్టు మంగళవారం అనుమతినిచ్చింది. గత నెల 28న జూబ్లీహిల్స్‌లో ఉన్న మాజీ మంత్రి ముఖేష్ గౌడ్ తనయుడు విక్రమ్‌గౌడ్ ఇంట్లో కాల్పుల ఘటన సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. విక్రమ్ గౌడ్‌ని విచారించేందుకు పోలీసులు ప్రత్యేక ప్రశ్నావళిని సిద్ధం చేసుకున్నారు. కథ, స్కీన్‌ప్లే, దర్శకత్వం తానే వహించి సుపారీ ఇచ్చి మరీ తనపై కాల్పు లు జరిపించుకున్న విక్రమ్‌గౌడ్ చివరికి తాను తీసిన గోతిలో తానే పడినట్లయింది. ఈ క్రమంలో అసలేం జరిగింది? అన్న అంశంపై పోలీసులు విక్రమ్‌గౌడ్‌ను ఐదు రోజుల కస్టడీ కోరుతూ బంజారాహిల్స్ పోలీసు లు కోర్టును అభ్యర్థించగా.. కోర్టు మాత్రం విక్రమ్ గౌడ్‌ను ఒక రోజు కస్టడీకీ అనుమతినిస్తూ.. మిగతా నిందితులకు మూడు రోజుల కస్టడీకి మంగళవారం అనుమతినిచ్చిన సంగతి విదితమే. ఈ క్రమంలో విక్రమ్‌గౌడ్‌తో సహా మిగతా నిందితులను బుధ వారం చంచల్‌గూడ జైలు నుంచి ఉస్మానియాకు తర లించిన పోలీసులు అక్కడి వారందరికీ వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం బంజారాహిల్స్ పీఎస్‌కు తరలించి విచారణ చేపట్టారు. విక్రమ్‌గౌడ్‌ను నాలుగు గంటల పాటు పోలీసులు విచారించారు. ఈ విచారణలో పలు కీలకాంశాలపై విక్రమ్‌గౌడ్‌ను పోలీసులు ప్రశ్నించి సమాధానాలు రాబట్టేందుకు యత్నించినట్లు సమాచారం.

ముఖేష్‌గౌడ్ మంత్రిగా ఉన్నప్పుడు అధికార బలంతో విక్రమ్‌గౌడ్ పలు సెటిల్‌మెంట్లు నిర్వహించాడని చెబుతున్నారు. ఈ మేరకు విక్రమ్ గౌడ్‌పై పలు కేసులు నమోదయ్యాయి. అదీగాక విక్రమ్‌గౌడ్ పలు సినిమాలను సైతం నిర్మించాడు. తద్వారా లాభాలను ఆర్జించినట్లు చెబుతున్నా విక్రమ్‌గౌడ్ అప్పుల పాలవ్వడం వెనుక కారణాలేమిటి? మరోవైపు విక్రమ్‌గౌడ్ మైనింగ్‌లో సైతం పెట్టుబడి పెట్టినట్లుగా సమాచారం ఉందని, దానిపై కూడా పోలీసుల ప్రశ్నించినట్లు సమాచారం. మరోవైపు సానుభూతి కోసమే కాల్పుల డ్రామా ఆడాడా? ఇందుకు సంబంధించి ఇంకా బలమైన కారణం ఏమైనా ఉందా? అన్న దానిపై సైతం పోలీసులు ప్రశ్నించినట్లు సమాచారం. విక్రమ్‌గౌడ్ ఆసుపత్రిలో ఉన్న సమయంలో దర్శకుడు పూరీ జగన్నాథ్ విక్రమ్ గౌడ్‌ను కలవడానికి వచ్చిన అంశాన్ని సైతం పోలీసులు ప్రశ్నించినట్లు తెలుస్తోంది. 50 కోట్ల మేర విక్రమ్‌గౌడ్ అప్పులున్నట్లుగా తెలుస్తోంది. ఈ క్రమంలో అప్పులవాళ్ల బారినుంచి ఉపశమనం పొందేందుకే విక్రమ్‌గౌడ్ కాల్పుల డ్రామాకు తెరలేపాడా? మరోవైపు విక్రమ్ గౌడ్‌కు ఓ పబ్ ఉందని కూడా తెలుస్తోంది. పబ్‌ల ద్వారా మాదక ద్రవ్యాల సరఫరా కొనసాగుతుందనేది ఇటీవల సిట్ దర్యాప్తులో వెలుగుచూసిన సంగతి విదితమే. పైపెచ్చు విక్రమ్‌గౌడ్‌కు సినిమా వాళ్లతో పరిచయాలు కూడా అధికమే.. ఈ క్రమంలో డ్రగ్స్ వ్యవహారంలో తనపై ఉచ్చు బిగుసుకుంటుం దనే ఈ ఘాతుకానికి పాల్పడ్డాడా? మైనింగ్‌లో పెట్టుబడులు పెట్టడం వల్ల నష్టపోయాడా? కేవలం సానుభూతి కోసమే కాల్పుల డ్రామా ఆడాడా? లేక తండ్రి వద్ద నుంచి ఆస్తి రాబట్టేందుకా? భార్యతో విభేదాలా? ఇత్యాది అంశాలపై విక్రమ్‌గౌడ్‌పై ప్రశ్నల వర్షం కురిపించినట్లు సమాచారం. మరోవైపు తనపై కాల్పుల కోసం కొనుగోలు చేసిన గన్‌ను తన వద్దనే కొన్ని రోజులు ఉంచుకున్న దానిపై సైతం పోలీసులు ఆరా తీసినట్లు సమాచారం.

ఘనంగా అంతర్జాతీయ ఆదివాసుల దినోత్సవం

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఎన్టీఆర్ భవన్‌లో బుధవారం ఘనంగా అంతర్జాతీయ ఆదివాసుల దినోత్సవం జరిగింది. పార్టీ రాష్ట్ర ఎస్టీసెల్ అధ్యక్షులు బానావత్ బాబురావు నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు ఎల్. రమణ, ఉపాధ్యక్షుడు రమావత్ లక్ష్మణ్ నాయక్, పొలిట్‌బ్యూరో సభ్యుడు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, జాతీయ అధికార ప్రతినిధి పెద్దిరెడ్డి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆజ్మీరానాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు కొమరంభీం చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం వారు మాట్లాడుతూ, గత తెదేపా హయంలో గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం తీసుకున్న చర్యల గురించి వివరించారు. ఎన్టీఆర్ పాలనలో గిరిజనుల అనేక చట్టాలను చేసి ఉద్యోగాలలో, రాజకీయాలలో అవకాశాలను కల్పించిన విషయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. అయితే తెరాస ఉద్యమకాలంలో గిరిజనులకు 12శాతం రిజర్వేన్లను కల్పిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి మూడేళ్ళు అవుతున్నప్పటికీ ఇప్పటి వరకు ఆ హామీని నిలపెట్టుకోలేకపోయారని వారు తీవ్ర అసంతృప్తిని, ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం గిరిజనుల రిజర్వేషన్లను 4 నుంచి 6శాతానికి పెంచిన విధంగానే తెరాస ప్రభుత్వం కూడా రిజర్వేషన్ల శాతాన్ని 9.08 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు.

40 రోజుల తరువాత కేటీఆర్ స్పందించడం సిగ్గుచేటు...


నేరేళ్ళ సంఘటన జరిగిన 40 రోజుల తరువాత మంత్రి కేటీఆర్ స్పందించడం దురదృష్టకరమని పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మేడిపల్లి సత్యం అన్నారు. ఇది దొంగలు పడ్డాక ఆరునెలలకు కుక్కలు మొరిగాయన్న చందంగా ఉందని వ్యాఖ్యానించారు. అనంతరం ఎస్సీసెల్ అధ్యక్షుడు బొట్లశ్రీనివాస్ మాట్లాడుతూ, కేసీఆర్ పతనం సిరిసిల్లా నియోజకవర్గం నుంచే ప్రారంభం అయిందన్నారు.

వెంకయ్యకు తెదేపా నేతల అభినందనలు

ఉపరాష్ట్రపతి అయిన సందర్భంగా ఎం. వెంకయ్యనాయుడును తెలుగు దేశం రాష్ట్ర నాయకుల బృందం వెళ్ళి అభినందనలు తెలియజేసింది. రాష్ట్రంలోని వేములవాడలోని రాజరాజేశ్వరీ స్వామి ఆలయం, యాదగిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ప్రసాదాలను ఈ సందర్భంగా వెంకయ్య నాయుడుకు అందించి సత్కరించారు. మైనార్టీ సెల్ నాయకులు ఆయనకు ఖురాన్‌ను బహూకరించారు. పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు రమణ, పొలిట్‌బ్యూరో సభ్యులు మోత్కుపల్లి నర్సింహులు, రావుల చంద్రశేఖర్‌రెడ్డి, నామా నాగేశ్వర్‌రావుతో పాటు పలువురు ఉన్నారు.

ఆదివాసుల దినోత్సవాన్ని కేంద్రం విస్మరిస్తోంది

బంజారా భాషను అధికార భాషగా గుర్తించాలి



న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ : ఆదివాసుల భాషా అభివృద్ధికి ఇన్‌స్టిట్యూట్స్, ఫోక్ కల్చర్ అకాడమీ, విలు విద్య అభివృద్ధికి ఆర్చ్ అకాడమీ, గిరిజన విద్యాలయాలు ఏర్పాటు చేయాలని మహబూబాబాద్ ఎంపీ సీతారాం నాయక్ డిమాండ్ చేశారు. ఆదివాసీల దినోత్స వం సందర్భంగా ఢిల్లీ మీనా బాగ్‌లోని తన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. 1994 లో ఐక్యరాజ్యసమితి ఆదివాసీ దినోత్సవాన్ని జరపాలని నిర్ణయించిందని సీతారాం నాయక్ గుర్తు చేశారు. పది సంవత్సరాలు ఆదివాసీ దినోత్సవాన్ని జరుపుతూ, పది సంవత్సరాల తర్వాత ఆదివాసుల అంశంపై సమీక్ష చేయాలన్న ప్రతిపాదనలపై భారతదేశం సైతం సంతకం చేసిందని చెప్పారు. 10 కోట్ల జనాభా ఉన్న ఆదివాసులను కేంద్రం గౌరవించాలని ఆయన అన్నారు. ఆదివాసుల కోసం తెలంగాణ ప్రభుత్వం ఎన్నో పథకాలు తీసుకు వచ్చిం దని సీతారాం నాయక్ తెలిపారు. విద్యే వికాసం అని గుర్తించి కేవలం ఎస్టీల కోసమే ప్రత్యేకంగా 22 డిగ్రీ రెసిడెన్షియల్ కళాశాలలను ఏర్పాటు చేసిన సీఎం కేసీఆర్‌కు తన జాతి తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. 50 గురుకుల పాఠశాలలను సైతం కేసీఆర్ కేటాయించారని అన్నారు. కానీ కేంద్రం ఒక్క ఏకలవ్య పాఠశాలను కూడా ఆదివాసీల కోసం ఇవ్వలేకపోతోందని సీతారాం విమర్శించారు. గిరిజన అంశా లపై పార్లమెంట్‌లో ప్రశ్నలు లేవనెత్తితే అన్ని పార్టీల గిరిజన ఎంపీలు మద్దతు తెలు పుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. తీజ్ పండుగ గుర్తింపు, షెడ్యూల్8లో బంజారాల గోర్ బోలి భాషను చేర్చాలన్న అంశంపై అసెంబ్లీలో తీర్మానం చేయాలని కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని సీతారాం నాయక్ వ్యాఖ్యానించారు.



ఓటర్లు భావోద్వేగాలకు లోనుకావద్దు

ఆంధ్రప్రభతో ఏపీపీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి

నంద్యాల, ఆంధ్రప్రభ : నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలు అవకాశవాదంతో బరిలోకి దిగాయని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ ఎన్. రఘువీరారెడ్డి ఆరోపించారు. ఓటర్లు భావోద్వేగాలకు, రాజకీయ గ్రూప్‌లకు అతీతంగా మనస్సాక్షితో ఆలోచించాల్సిన చారిత్రక అవసరం ఉత్పన్నమైందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వాలు మారిపోయే అవకాశాలు లేని ఒక ఉప ఎన్నికను రాజకీయ రణక్షేత్రంగా మార్చాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. రాష్ట్రంలో అందరి దృష్టి ఆకర్షిస్తున్న నంద్యాల శాసనసభ నియోజకవర్గ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ తరపున ఆయన బుధవారం ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన ఆంధ్రప్రభ ప్రతినిధితో మాట్లాడుతూ నంద్యాల ప్రజలు ధన బలానికి కాకుండా సిద్ధాంతాలు, విధానాలపై, ధీర్ఘకాలిక ప్రజా ప్రయోజనాల ప్రాతిపదికన కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు. బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం రాష్ట్రానికి చేస్తున్న అన్యాయంపై ప్రజల పక్షాన నిలదీయాల్సిన తెలుగుదేశం అందుకు విరుద్ధంగా పయనిస్తోందని విమర్శించారు. ప్రధాన ప్రతిపక్షమైన వైఎస్సార్‌సీపీ కూడా కేంద్రం చేస్తున్న అన్యాయంపై రాజీలేకుండా పోరాడుతుందని ఆశించిన వారికి నిరాశే ఎదురైందన్నారు. రెండు పార్టీలు పోటీ చేస్తున్నట్లు పైకి కనిపిస్తున్నప్పటికీ తెర వెనుక నుంచి ఇద్దరిని నడిపిస్తున్నది మాత్రం బీజేపీ అనేది బహిరంగ రహస్యమేనన్నారు. ప్రత్యేక హోదా కోసం, రాయలసీమ ప్యాకేజి కోసం పోరాడే ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమేనన్నారు. అదే విధంగా గుండ్రేవులు, సిద్దేశ్వరం ప్రాజెక్టులను ఇతర ఇరిగేషన్ పథకాలను కూడా కాంగ్రెస్ మాత్రమే పూర్తి చేస్తుందన్నారు.

అమెజాన్‌లో చేనేత వస్త్రాలు

(మొదటిపేజీ తరువాయి)

మార్కెటింగ్‌ను పెంచి నేత కార్మికులకు ఉపాధి, ఆదాయం మెరుగుపరిచేందుకు జౌళిశాఖ మంత్రి కేటీ రామారావు తీసుకుంటున్న చొరవలో భాగంగా ఈ ఒప్పందం జరిగింది. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఓ కార్యక్రమంలో కేటీఆర్ సమక్షంలో ఈ మేరకు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ భాగస్వామ్యంలో భాగంగా చేనేత కళాకారులు తమ ఉత్పత్తులను నేరుగా దేశవ్యాప్తంగా అమెజాన్ కస్టమర్లకు ఏ విధంగా విక్రయించవచ్చో అవగాహన కల్పించడంతో పాటు శిక్షణ కూడా అమెజాన్ ఇస్తుంది. రాష్ట్రంలో 17వేల మందికిపైగా హ్యాండ్లూమ్స్ ఉత్పత్తుల్లో నిమగ్నమై ఉన్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా అత్యంత ప్రాచుర్యం పొందిన చేనేత క్లస్టర్స్ అయిన పోచంపల్లి, వరంగల్, గద్వాల, నారాయణ్‌పేట, సిద్దిపేట వస్త్రాలకు మరింత ప్రాచుర్యం ఈ సంస్థ కల్పించనుంది. ఇప్పటికే ఈ ప్రాంతాల వస్త్రాలకు పట్టణ ప్రాంతాలలో అధిక డిమాండ్ ఉండగా, ఇప్పుడు దేశవ్యాప్తంగా మార్కెట్‌ను పెంచేదిశలో అమెజాన్ కృషి చేయనుంది. ఈ భాగస్వామ్యం ద్వారా అమెజాన్ తెలంగాణలోని చేనేత కళాకారులు, ఆర్టిషియన్స్‌కు తమ వ్యాపారాన్ని వృద్ధి చేసుకునేందుకు తోడ్పడుతుంది. వారికి తమ ఉత్పత్తుల జాబితాను చేసుకుని ఆన్‌లైన్ మార్కెట్‌లో అమ్మేందుకు శిక్షణ ఇస్తుంది. అదనంగా అమెజాన్ ఇండియా, డిపార్ట్‌మెంట్‌లు పలు శిక్షణా కార్యక్రమాలను సైతం నిర్వహించనున్నాయి. వీటిలో కంప్యూటర్, ఇంటర్నెట్ శిక్షణా కార్యక్రమాలు, రిజిస్ట్రేషన్ సహాయం తదితర కార్యక్రమాలు ఉన్నాయి. ఈ భాగస్వామ్యం ద్వారా చేనేత కళాకారులకు జీవనోపాధికి అవకాశాలను మెరుగుపరచడంతో పాటు వారి ఆదాయంలోసైతం వృద్ధిని తీసుకురావడంలో సహాయ పడేవిధంగా అమలు చేయనున్నారు. ఈ భాగస్వామ్యం ప్రధానమంత్రి డిజిటల్ ఇండియా లక్ష్యానికి అనుగుణంగా ఉండేలా మార్కెట్‌ను విస్తరించనున్నారు. తెలంగాణ వ్యాప్తంగా చేనేత కళాకారులకు డిజిటల్ అక్షరాస్యతను పెంచనుంది. ఈ ప్రాంతంలోని డిజిటల్ కనెక్టివిటీపై ఆధారపడి, ఈ వ్యాపారవేత్తలకు వేగవంతమైన డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు ప్రయోజనం కల్పించే దిశలో ఈ భాగస్వామ్య ఒప్పందం దోహద పడనుంది.

దళితులపై జరుగుతున్న దాడులపై నేడు రౌండ్‌టేబుల్ సమావేశం

హైదరాబాద్ ,ఆంధ్రప్రభ : రాష్ట్రంలోని దళితులు, గిరిజనులపై పెరుగుతున్న దాడులు, నేరెళ్లలో దళిత, బీసీలపై పోలీసుల చిత్ర హింసలపై టీపీసీసీ గురువారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో రౌంట్ టేబుల్ సమావేశం నిర్వహించనుంది. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లు భట్టి విక్రమార్క, టీడీపీ, సీపీఐ, సీపీఎం, తెలంగాణ పొలిటికల్ జేఏసీ, ప్రజాసంఘాలకు చెందిన నేతలు,మేధావులు పాల్గొంటారని టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ ఆరేపల్లి మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు.

నేరెళ్ల ఘటన తెలియదన్నందుకు కేటీఆర్ క్షమాపణ చెప్పాలి: నిరంజన్

తన సొంత నియోజకవర్గంలోని నేరెళ్ల గ్రామంలో దళిత,బీసీ వర్గాలకు చెందిన 8 మందిపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించిన విషయం తెలియ దన్నందుకు స్థానిక ఎమ్మెల్యే, మంత్రి కేటీఆర్ రాజీనామా చేయాలని టీపీసీసీ అధికార ప్రతినిధి జి నిరంజన్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

నంద్యాలను గుండెల్లో పెట్టుకుంటా

• మాట తప్పను మడమ తిప్పను • ఇది ధర్మానికి అధర్మానికి మధ్య యుద్ధం • విలువలతో కూడిన రాజకీయాలే నా ఆస్తి • బాబులా దుర్బుద్ధి లేదు: రోడ్‌షోలో వైఎస్ జగన్

నంద్యాల, ఆంధ్రప్రభ: జరుగబోయే మహా సంగ్రామానికి నంద్యాల నియోజకవర్గమే నాంది పలకాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అన్యాయాలకు కేంద్ర బిందువుగా మారారని ధ్వజమెత్తారు. నంద్యాలను తన గుండెల్లో పెట్టుకుంటానని, ప్రతి ఒక్కరూ చిరునవ్వుతో జీవనం సాగించాలన్నారు. నంద్యాల నియోజక వర్గ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఆయన బుధవారం రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ టీడీపీ ఓటుకు రూ. 5 వేలు ఇస్తే ధర్మాన్ని తలచుకోండని, కానీ ఓటు మాత్రం లౌక్యంగా వేయండని సూచించారు. జగన్ అంటే అబద్ధం ఆడటం, మోసం చేయడం తెలియని వాడని, విశ్వసనీయతే తన పెట్టుబడి అని జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఇవాళ జరిగేది ధర్మానికి, అధర్మానికి మధ్య జరుగుతున్న ఉప ఎన్నిక అని ప్రజలందరు ధర్మం వైపు నిలబడి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రైతులను, డ్వాక్రా మహిళలను, ఉద్యోగాల పేరుతో యువకులను మోసం చేశారని ఆరోపించారు. ఈ విధంగా అబద్దాలతో చంద్రబాబు అందరిని మోసం చేశారని విమర్శించారు. ఇప్పుడు నంద్యాల ఉపఎన్నికకాబట్టి మళ్లీ పాత హామీలనే ఇస్తున్నారని, గతంలో జరిగిన ఎన్నికల్లో కర్నూలు వేదికగా ఎన్నో హామీలు గుప్పించారని పేర్కొన్నారు. అందరు ధర్మం వైపు నిలబడి ఓటు వేయాల్సిన తరుణం ఆసన్నమైందని జగన్మోహన్‌రెడ్డి గుర్తు చేశారు. మూడున్నర సంవత్స రాలుగా దోచుకున్న అవినీతి సొమ్మును పంపిణీ చేసే కార్యక్రమానికి చంద్రబాబు శ్రీకారం చుట్టారని, ట్రాక్టర్లను పంచుతున్నారని విమర్శిం చారు. ఓటుకు రూ. 5 వేలతోపాటు కుట్టు మిషన్లు కూడా ఇస్తామని చెబుతున్నారని, ఆ డబ్బంతా ఎక్కడి నుంచి వచ్చిందో సెలవివ్వాలని డిమాండ్ చేశారు. ఆరున్నర కోట్ల ప్రజలకు చెందిన మూడున్నర లక్షల కోట్ల రూపా యలను ముఖ్యమంత్రి దోచుకు న్నారన్నారు. ఆ విధంగా ఒక్కొక్కరి నుంచి రూ. 60 వేలు దోపిడీ చేసినట్లే కదా అన్నారు. అందులో నుంచే ఓటుకు రూ. 5 వేల చొప్పున పంచు తానంటూ ప్రచారం చేస్తున్నా రని వ్యాఖ్యా నించారు.



పాపాలకు ఓటెయ్యమని దేవుడు చెబుతారా ?

చంద్రబాబు పాలన పాపాలతో కూడున్నదని ఎద్దేవా చేశారు. అలాంటి పార్టీకి ఓటు వేయాలని ఏ దేవుడు కూడా చెప్ప రని జగన్ అన్నారు. దయ్యాలు మాత్రమే పాపా లు చేసే వారికి ఓటు వేయాలంటూ చెబుతాయని ఆయన గుర్తు చేశా రు. చంద్రబాబు రూ. 5 వేలు ఇస్తే ధర్మాన్ని తలచుకోవా లని, ఓటు మాత్రం లౌక్యంగా వేయాలని జగన్మోహన్‌రెడ్డి అన్నారు.

ఎమ్మెల్యేలు చనిపోతేనే అభివృద్ధియా?

మంత్రులు, ముఖ్యమంత్రి చంద్రబాబు ఎప్పుడైనా నంద్యాలకు వచ్చారా అని జగన్మోహన్‌రెడ్డి ప్రశ్నించారు. ఉప ఎన్నిక ఏకగ్రీవం అయి ఉంటే చంద్రబాబు నంద్యాలకు వచ్చేవారా అని అన్నారు. తమ ఎమ్మెల్యేలు ఎప్పుడు పోతారా అని ప్రజలు ఎదురు చూస్తున్నారని, అప్పుడు ఎన్నికలు వస్తాయనే అభిప్రాయంతో ఉన్నారని వ్యంగ్యంగా అన్నారు. ప్రజా ప్రతినిధులు చనిపోతేనే చంద్రబాబు జనం వైపు చూస్తారనే అభిప్రాయం అంతా నెలకొందని చెప్పారు. నంద్యాల శాసనసభ ఉప ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థి అనుభవజ్ఞుడైన శిల్పా మోహన్‌రెడ్డికి సంపూర్ణ మద్దతు పలకాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

నంద్యాల ఉప పోరులో 15 మంది

తొమ్మిది నామినేషన్లు ఉపసంహరణతో తప్పిన రెండవ ఈవీఎం

నంద్యాల, కెఎన్ఎన్: ఉప పోరులో పదిహేనుమంది అభ్యర్థులు బరిలో నిలిచారు. నామినేషన్ల ఘట్టంలో మొత్తం 48 నామినేషన్లు దాఖలు కాగా, ఆరుగురు నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. మొత్తం 24 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. బుధవారం నామినేషన్ల ఉపసంహరణలో 9 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. ఇండిపెండెంట్ అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేసిన వెలుగోటి రాజారెడ్డి, ఏరాసు శ్రీనివాసరెడ్డి, కళ్యాణ్ కుమార్, నర్ల మదన్మోహన్‌రెడ్డి, భూమా బ్రహ్మానందరెడ్డి, ఎం రవిశం కర్ రెడ్డి, సుబ్బరాయుడు, శివ నవీన్ కుమార్, సాలిపాల రాజమోహన్‌రెడ్డి తమ నామినేషన్లను ఉపసం హరించుకున్నారు. ఆర్వో ప్రసన్న వెంకటేష్ ఆధ్వర్యంలో నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ చేపట్టారు. నంద్యాల ఉప ఎన్నికల బరిలో 15 మంది అభ్యర్థులు మాత్రమే నిలవడంతో ఒకే ఈవీఎంను ఏర్పాటు చేయనున్నారు.

ప్రచారంలో హైటెక్ హంగులు

కర్నూలు, కెఎన్ఎన్ బ్యూరో : నంద్యాల ఉప ఎన్ని కలలో సోషల్ మీడియా పాత్ర కీలకంగా మారింది. ఎన్నికల ప్రచారానికి ప్రధానంగా టీడీపీ ,వైసీపీలు విరివిగా ఈ మీడి యాను ఉపయోగించుకుంటున్నాయి. వాట్సాప్ , ఫేస్ బుక్, ట్విట్టర్‌లను రాజకీయ పార్టీలు ప్రచార సాధ నాలుగా వినియోగించు కుంటు న్నాయి. గత ఎన్నికలతో పోలిస్తే నంద్యాల ఉప ఎన్నికలలో వీటి వాడకం బాగా ప్రాచుర్యం లోకి వచ్చింది.సెల్‌ఫోన్ల వాడకం పెరిగిన తర్వాత సోషల్ మీడియా పరిధి కూడా గణనీయంగా పెరిగింది. నంద్యాల ఉప ఎన్నికలలో టీడీపీ, వైఎస్ఆర్‌సిపిలు సోషల్ మీడియాను పెద్ద ఎత్తున ఉపయోగించు కుంటున్నాయి. తమ ఎన్నికల హామీలను, ఆయా పార్టీలు చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను ప్రచార సాధనాలుగా ఉపయోగించు కుంటున్నారు. ఇప్పటికే టీడీపీ , వైసీపీలు ప్రత్యే కంగా కొంతమందిని నియమించుకొని సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. తమకే ఓటు వేయాలని, తమకు ఓటు వేసి గెలిపిస్తే పలు అభివృద్ధి పనులు చేపడతామని వంటి పలు పోస్టులు చేస్తున్నారు.



నంద్యాలపోరులో పగలూ-రాత్రి

• వైకాపా కొత్త వ్యూహం • రోజంతా పల్లెల్లో ప్రచారాలు • రాత్రిళ్లు కీలక భేటీలు • తొలిరోజు జగన్ రోడ్‌షోలు సక్సెస్

హైదరాబాద్, ఆంధ్రప్రభ: రాష్ట్రమంతటా ఎంతో ఆసక్తిని రేపుతున్న నంద్యాల ఉప ఎన్నికల ప్రచారపోరు ఊపందుకుంది. వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నంద్యాలపై పూర్తిస్థాయిలో దృష్టిని కేంద్రీకరించింది. అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి బుధవారం నంద్యాలలో ఎన్నికల మలివిడుత ప్రచారానికి శ్రీకారం చుట్టారు. తెలుగుదేశం పార్టీ ఎత్తుగడలకు ధీటుగా వైకాపా కూడా తన ఎన్నికల వ్యూహాలను రూపొందించుకుంటోంది. నంద్యాల ఓటరునాడిని కనిపెట్టి వారి మనసులకు మరింత చేరువయ్యేలా ఎన్నికల ప్రచార వ్యూహాన్ని సిద్ధం చేసుకుంది. ఉప ఎన్నికల్లో పార్టీ అభ్యర్ధిని గెలిపించుకుంటే రానున్న సార్వత్రిక ఎన్నికల్లోపు పార్టీకి మరింత జోష్ పెంచుకోవచ్చని ఆ పార్టీ అధినేత జగన్ నంద్యాలపై తనదైనశైలిలో కసరత్తులు చేస్తున్నారు. ఒక వైపున స్థానిక సమస్యలకు ప్రాధాన్యత ఇస్తూనే , మరోవైపు తెలుగుదేశం ప్రభుత్వ వైఫల్యా లపైన, ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల సందర్భంలో ఇచ్చిన వాగ్ధానాలపైన ప్రజల్లోకి విమర్శ నాస్త్రాలు సంధిస్తున్నారు. దివంగత భూమా నాగిరెడ్డి ఆశయాలు, ఆకాంక్షలకు తగ్గట్టుగా నంద్యాల నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తున్నమంటూ రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్లు చేస్తున్న ప్రచారాన్ని జగన్ సునాయాశంగా తిప్పికొట్టే ప్రయత్నం చేన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉప ఎన్నికల్లో పోటీ చేస్తున్నందువల్లనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నంద్యాల మొఖం చూస్తు ప్రత్యేక జీవోలతో నిధులు కుమ్మరిస్తు ప్రజలను ప్రలోపపెడుతున్నారని జగన్ కొత్త ప్రచారం ప్రారం భించారు. ఇపుడు నంద్యాలకు ప్రభుత్వం ఏదైనా నిధులు ఇస్తుందంటే అది నంద్యాల ప్రజలపట్ల ప్రేమతో కాదని, కేవలం వైకాపాని చూసి భయపడే అని చెబుతున్నారు. ఉప ఎన్నికల్లో పార్టీని గెలిపిస్తే నంద్యాలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటా అన్న ప్రకటనలతో ప్రజల అభిమానం పొందే ప్రయత్నాలు చేస్తున్నారు.

తొలిరోజు రోడ్‌షొలు సక్సెస్

నంద్యాల నియోజకవర్గంలో పార్టీ అధినేత జగన్ తొలిరోజు నిర్వహించిన రోడ్ షోలుకు ప్రజలనుంచి మంచి స్పందన లభించింది. నంద్యాల మండల పరిధిలోని రైతునగరం నుంచి తన ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఒకవైపు పార్టీ అభ్యర్థి శిల్పా మోహన్ రెడ్డి, మరో వైపున ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డిని పక్కనుంచుకుని జగన్ ఎన్నికల ప్రచారథాన్ని పల్లెలమీదుగా కదిలించారు. తొలిరోజు కానాల, హైస్కూల్ కొట్టాల, చింతకుంట,జూలేపల్లి పసురుపాడు తదితర గ్రామాల్లో జగన్ రోడ్‌షోలు నిర్వహించారు. జగన్‌ను దగ్గరనించి చూసేందుకు జనం మిద్దెలపైకెక్కి ఆత్రతుతో గంటల తరబడి ఎదురు చూశారు. మహిళలు జగన్‌తో కరచాలనం కొసం చేతులు చాపుతూ రోడ్‌షోలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

రోజుకో ఇంట్లొ జగన్ విడిది;

నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్టీ అధినేత జగన్‌కు ప్రత్యేకంగా విడిది ఏర్పాటు చేసినప్పటికీ జగన్ సున్నితంగా తిరస్కరించారు. తన ప్రచారంలో రోజుకు ఒకరి ఇంట్లో విడిది చేసేలా ప్రణాళిక రూపొందించు కున్నారు. పగలంతా ఎన్నికల ప్రచారం, రాత్రి పార్టీ ముఖ్యనేతల ఇళ్లలో విశ్రాంతి తీసుకోనున్నారు. రోజువారి ప్రచారం ముగించుకుని రాగానే తను విశ్రాంతి తీసుకనే వారి ఇంట్లోనే పార్టీ ముఖ్యనేతలతో సమావేశాలు నిర్వహించనున్నారు. తొలిరోజు జగన్ ఎన్నికల ప్రచారం ముగించుకుని పార్టీ కేంద్రకార్యవర్గ సభ్యులు మలికి రాజగోపాల్ రెడ్డి నివాసంలో విడిది చేశారు.

క్విట్‌ఇండియా ఉద్యమం నిరంతర స్ఫూర్తి

హైదరాబాద్, ఆంధ్రప్రభ: దేశంలోని ప్రతిపౌరుడికి క్విట్ ఇండియా ఉద్యమం నిరంతర స్ఫూర్తిని ఇస్తుందని వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. స్వేచ్ఛా వాయువులు పీల్చేందుకు సాగించిన 75ఏళ్ల క్విట్ ఇండియా ఉద్యమానికి భారతీయుడిగా సెల్యూట్ చేస్తున్నా అన్నారు. ఆనాటి ఉద్యమం నిరంతరం స్ఫూర్తి ఇస్తూనే ఉంటుందన్నారు. ఇపుడు మోస గాళ్లారా ,దోపిడీ పాలకులారా, ప్రజావంచకులారా, క్విట్ ఏపీ అనే పేరుతో ఉద్య మించాల్సిన సమయం వచ్చిందని జగన్ ఈ మేరకు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఎక్సైజ్ సిట్ దూకుడు

• విచారించిన 12 మంది సినీ ప్రముఖుల్లో కొందరికి సాక్షులుగా మినహాయింపు • అరెస్టులకు రంగం సిద్ధం? • జాబితాలో రవితేజ, నవదీప్, ఛార్మి?

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఎక్సైజ్ సిట్ దూకుడుకు సినీ పరిశ్రమ విలవిల లాడిపోతోంది. కాల్విన్, కమింగాల విచార ణలో విచారణనెదుర్కొన్న 12 మంది సినీస్టార్స్‌తో పాటు మరికొందరు సినీస్టార్స్ పేర్లు వెలుగులోకి వచ్చినట్లు సమా చారం. ప్రధానంగా మాఫియా డాన్ కమింగా విచారణలో పలువురు సినీ ప్రము ఖుల పేర్లు వెల్లడైనట్లు తెలుస్తోంది. కమింగాకు అంతర్జాతీయ డ్రగ్స్ మాఫియా లతో సంబం ధాలున్నట్లు ఎక్సైజ్ సిట్ దర్యాప్తులో వెల్లడైంది. సినీ నటి ఛార్మి విచారణ రోజునే మైక్ కమింగాను ఎక్సైజ్ సిట్ అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఇక విచారణ ఎదుర్కొన్న 12 మంది సినీ ప్రముఖులలో డ్రగ్స్ బానిసలు, డ్రగ్స్ సరఫరాదారు లెవరు? అన్నదానిపై ఎక్సైజ్ సిట్ ప్రధానంగా దృష్టి సారించినట్లు తెలుస్తోంది. కాగా, సిట్ విచారణకు హాజరైన దర్శకుడు పూరీ జగన్నాథ్ రక్తనమూనాలను ఇవ్వగా హీరో రవితేజ, నటుడు నవదీప్, హీరోయిన్ ఛార్మీ రక్తం ఇచ్చేందు కు నిరాకరించిన సంగతి తెలిసిందే.

ముమైత్‌ఖాన్, నందు, శ్రీనివాసరావు తదితరులు రక్తాన్ని ఇస్తామన్నా సిట్ అధికారులు అక్కర్లేదన్నారు. సిట్ విచారణకు హాజరయ్యే క్రమంలో సినీ నటి ఛార్మి కోర్టును ఆశ్రయించిన సంగతి విదితమే. తన అనుమతి లేకుండా తన రక్తనమూనాలను తీసుకోరాదని, తన విచారణలో మహిళా అధికారులే ఉండాలని కోరిన సంగతి తెలిసిందే. దీంతో సిట్ విచారణకు హాజరైన ఛార్మి, ముమైత్‌లను మహిళా అధి కారులే విచారించిన సంగతి తెలిసిందే. కాగా, తాము తిరస్క రించిన వారిని కాకుండా.. తాము అడిగినా ఇవ్వని వారి రక్తనమూనాలపై కోర్టును ఆశ్రయించి అనుమతి తీసుకోవాలని ఎక్సైజ్ సిట్ భావిస్తోంది. మరోవైపు కమింగా, కాల్విన్‌ల విచారణలో బయటపడ్డ మరికొంతమంది సినీ ప్రము ఖులపై ఎక్సైజ్ సిట్ నిఘాపెట్టినట్లు తెలుస్తోంది.

ఈ మారు పక్కా ఆధారాలతో రంగంలోకి దిగాలని సిట్ యోచిస్తోంది. కేవలం సినీ రంగానికే కాకుండా ఇతర రంగాలకు చెందిన వారిని సైతం ఎక్సైజ్ సిట్ విచారించే అవకాశాలున్నాయి. కొందరు రాజకీయ నేతలు కూడా ఉన్నారని తెలుస్తోంది. ఈ క్రమంలో వారిని ఎక్సైజ్ సిట్ కార్యాలయానికి పిలిచి విచారణ జరపాలా? లేదా వారి వద్దకే వెళ్లి విచారణ జరపాలా? అన్న విషయాన్ని కూడా సిట్ పరిగణనలోనికి తీసుకున్నట్లు తెలుస్తోంది. కాగా, డ్రగ్స్ వినియోగ దారు లంతా బాధితులేనని పేర్కొన్న నేపథ్యంలో ఎక్సైజ్ సిట్ కొంతమేర ఇరకాటంలో పడ్డట్టయింది. అయినప్పటికీ తన దర్యాప్తు వేగాన్ని మాత్రం ఎక్సైజ్ సిట్ తగ్గించడం లేదు. దీంతో సినీ పరిశ్రమతో పాటు డ్రగ్స్ వ్యవహారాలతో సంబంధాలున్న ప్రతి వర్గంలోనూ తీవ్రస్థాయిలో భయాందోళనలు నెలకొన్నాయి.

కథ, స్కీన్‌ప్లే దర్శకత్వం వహించి తనపై కాల్పుల డ్రామా ఆడిన విక్రమ్‌గౌడ్ సైతం డ్రగ్స్ వ్యవహారంలో తన పేరు బయటికొస్తుందోనని ఆందోళన చెందినట్లు వార్తలు వెలువడ్డాయి. పైగా, విక్రమ్‌గౌడ్‌ని ఆసుపత్రిలో చూసేందు కు సినీ దర్శకుడు పూరీ తరలి రావడం సైతం చర్చనీయాం శమవుతోంది. ఓ వైపు డ్రగ్స్ మూలాలపై అన్వేషణ కొనసాగిస్తూనే మరోవైపు డ్రగ్స్ విని యోగదారు లకు మినహా యింపునిస్తూ, డ్రగ్స్ వినియోగం, సరఫరా దారులైన వారిని గుర్తించి వారిపై చర్యలకు ఉపక్రమిం చేందుకు ఎక్సైజ్ సిట్ సమాయ త్తమ వుతోంది. ఇందుకు అను గుణంగా శరవేగంగా పావులు కదుపుతోంది. కాగా, ఈ విషయాన్ని ముందే పసిగట్టిన సినీ పరిశ్రమ ఇటీవల సీఎం కేసీఆర్‌కు ఓ లేఖ రాసింది. ఆ లేఖలో తమ వద్ద డ్రగ్స్ బానిసలు, సరఫరాదారులెవరైనా వుంటే తామే గుర్తించి తగు చర్యలు తీసుకోగలమని పేర్కొంది.



విద్యారంగాన్ని భ్రష్టు పట్టించిన సర్కార్

అరెస్టులకు నిరసనగా నేడు రాష్ట్రవ్యాప్త బంద్

హైదరాబాద్,ఆంధ్రప్రభ : తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు పూర్తి అయినా విద్యారంగాన్ని పట్టించుకోకుండా భ్రష్టు పట్టించిందని అఖిల భారత విద్యార్థి పరిషత్(ఏబివిపి) రాష్ట్ర అధ్యక్షులు ఎల్ అయ్యప్ప విమర్శించారు. విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏబివిపి బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా చలో కలెక్టరేట్ల ముట్టడి చేపట్టిందని ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన చలో కలెక్టరేట్ల కార్యక్రమంలో విద్యార్థులను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ గురువారం రాష్ట్ర వ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చినట్టు ఆయన తెలిపారు. రాష్ట్రంలో 14 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ. 1700 కోట్లు ఉన్నాయని తెలిపారు. బకాయిలను వెంటనే విడుదల చేయాలని అయ్యప్ప డిమాండ్ చేశారు.

విశాఖ వైభవంగా జాలాది పురస్కారాల ప్రదానం

స్వీకరించిన సుద్దాల అశోక్‌తేజ, గోరటివెంకన్న





విశాఖపట్నం, కెఎన్ఎన్ బ్యూరో: సుప్రసిద్ధ సినీ గేయ రచయిత రంగస్థల ప్రయోక్త కళాప్రపూర్ణ డాక్టర్ జాలాది 86వ జయంతి వేడుకలను డాక్టర్ జాలాది కళాపరిషత్, ఛారిటబుల్ ట్రస్టు సంయుక్తంగా బుధవారం సాయంత్రం సిరిపురంలోని వుడా చిల్డ్రన్స్ ఎరీనాలో ఘనంగా నిర్వహించాయి. ప్రఖ్యాత సినీ గేయ రచయిత డాక్టర్ సుద్దాల అశోక్‌తేజ, సుప్రసిద్ధ ప్రజాకవి, గాయకుడు గోరటి వెంకన్న ఈ పురస్కారాలను అందుకున్నారు. రాష్ట్రమానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు పంచకర్ల రమేష్‌బాబు, వంగలపూడి అనిత, సెంచూరియన్ యూనివర్శిటీ వీసీ ఆచార్య జి.ఎస్.ఎన్.రాజు, ఆంధ్ర విశ్వకళాపరిషత్ రిజిస్ట్రార్ ఆచార్య వెలగపూడి ఉమామహేశ్వరరావు, జాలాది కవి సతీమణి జాలాది ఆగ్నేశమ్మ తదితర ప్రముఖుల చేతుల మీదుగా ఈ పురస్కార ప్రదానం అంగరంగ వైభవంగా జరిగింది. జాలాది జాతీయ పురస్కారంగా 30 వేల రూపాయల నగదు, దుశ్శాలువ, పుష్పమాలతో ఘనంగా సన్మానించారు. ఆ తరువాత అలనాటి సినీ కథానాయకి యమున, టీవీ, సినీ కళాకారులు ప్రవీణ్‌చంద్ర, మధు ప్రకాష్, శ్రీకృష్ణ కౌశిక్, నంద కిషోర్, ప్రియాంక, సత్య సమీర, స్వప్న, రోహిణి తదితరులకు జాలాది ఆత్మీయ సత్కారాలు అందజేశారు. ఈ కాలపు మహాకవి గోరటి వెంకన్నతోపాటు తనకు జాలాది జాతీయ పురస్కారం అందజేసిన జ్యూరీ కమిటీకి డాక్టర్ సుద్దాల అశోక్ తేజ కృతజ్ఞతలు తెలియజేశారు. తన తర్వాత సినీరం గంలో రాసే వారసుడు ఎవరో అని ఆలోచించాను.. ఇప్పుడు సుద్దాల వచ్చాడని విజయవాడ సభలో జాలాది తన కలం బహుమతిగా ఇచ్చిన సందర్భాన్ని గుర్తు చేసుకున్నారు. జాలాది రచనలు అద్భుతం, అనితర సాధ్యం.. పుణ్యభూమి నా దేశం ఆయన కలానికి, అద్భుతమైన పాళీకి సుద్దాల సలాం కొట్టారు.


అలిపిరి వద్ద మళ్లీ తుపాకి కలకలం

• తనిఖీల్లో దొరికిన లోడెడ్ రివాల్వర్ • గరుడ సర్కిల్ వద్ద విసిరేసిన 8 బుల్లెట్లు • తుటాలను కనుగొన్న సాధువు • నిందితుడు మళ్లీ మహారాష్ట్రీయుడే

తిరుపతి, కెఎన్ఎన్ బ్యూరో: కేవలం వారం రోజుల వ్యవధిలో తిరుపతి అలిపిరి చెక్‌పోస్టు తనిఖీల్లో తిరుమలేశుని దర్శనానికి వచ్చేవారి వద్ద రెండోసారి తుపాకి, తూటాలు పట్టుబడడం కలకలం రేపుతోంది. తొలిసారి లాగే ఈ సారి పట్టుబడిన వ్యక్తి కూడా మహారాష్ట్రకు చెందిన వారే కావడం చర్చనీయాంశమవుతోంది. తాజాగా పట్టుబడిన వ్యక్తి వద్దవున్న రివాల్వర్‌లలో ఆరు బుల్లెట్లు నింపి వుండడం, ఆ వ్యక్తి కుమారుడు మరో 8 బుల్లెట్లను కారులో నుంచి బయటకు విసిరేయడం వంటి అంశాలు కేసు తీవ్రతకు కారణమవుతున్నాయి. ఎప్పటిలాగే తిరుమల పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని విచారణకు తీసుకెళ్లగా తిరుమలకు వెళ్లే మార్గాల్లో తనిఖీలను మరింత ముమ్మరం చేయనున్నట్లు టీటీడీ ముఖ్య నిఘా భద్రతాధికారి(సివిఎస్ఓ) రవికృష్ణ తెలిపారు. ఈ నెల 2వ తేదిన మహారాష్ట్ర రాష్ట్రం పుణెకు చెందిన విజయమానె అనే వ్యక్తి కుటుంబ సభ్యులతో పాటు తిరుమలకు కారులో వస్తూ వెంట తెచ్చుకున్న పిస్టల్, 14 బుల్లెట్లతో పట్టుబడ్డారు. తర్వాత జరిగిన పోలీసు విచారణలో ఆ పిస్టల్‌ను రక్షణకోసం విజయ్‌మానె తెచ్చుకున్నారని, ఆ పిస్టల్‌కు లైసెన్స్ ఉన్నదని తిరుమలకు నిషేధిత మారణాయుధాన్ని తీసుకువచ్చారనే నేరంపై కేసు నమోదు చేసి రిమాండుకు తరలించగా ఆయన బెయిల్‌పై వెళ్లిపోయారు. ఇది జరిగి వారం రోజులకు బుధవారం ఉదయం స్థానిక అలిపిరి చెకింగ్ పాయింట్ వద్ద టీటీడీ నిఘా సిబ్బంది వాహనాలను తనిఖీ చేస్తుండగా మహారాష్ట్రకు చెందిన కారులో సీటు కింద దాచివుంచిన ఆరు బుల్లెట్లు లోడ్ చేసి ఉన్న రివాల్వర్ పట్టుబడింది. ఆ కారులో ప్రయాణిస్తున్న సుధాకర్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారిస్తుండగా చెకింగ్ పాయింట్‌కు కూతవేటు దూరంలోని గరుడ సర్కిల్ వద్ద 8 బుల్లెట్లు పడివున్నాయని ఒక సాధువు అక్కడకు తీసుకువచ్చి నిఘా సిబ్బందికి అందజేశారు. ఆ సాధువు చెప్పిన వివరాల ప్రకారం సుధాకర్ ప్రయాణిస్తున్న కారులో నుంచే ఒక యువకుడు ఆ బుల్లెట్లను బయటకు విసిరివేశాడని తెలుస్తోంది. దీంతో అప్రమత్తమైన నిఘా సిబ్బంది కేసును నిబంధన మేరకు తిరుమల పోలీసులకు అప్పగించారు. కారులో దాచివుంచిన రివాల్వర్‌ను పట్టుకున్న నిఘా ఉద్యోగి గంగాధర్‌ను సంఘటనా స్థలానికి చేరుకున్న టీటీడీ సీవీఎస్ఓ రవికృష్ణ అభినందిస్తూ ప్రశంసాపత్రాన్ని ప్రోత్సాహక బహుమతిని అందజేశారు. అంతేకాక బుల్లెట్లు తీసుకువచ్చిన సాధువును అభినందించి అతనికి భోజనం పెట్టించి కొంత నగదును ఇచ్చి పంపారు. ఈ సందర్భంగా రవికృష్ణ మాట్లాడుతూ లోడెడ్ రివాల్వర్‌తో పట్టుబడిన సుధాకర్ తన వద్ద లైసెన్స్ ఉందని చూపారని, కానీ లైసెన్సు కేవలం మహారాష్ట్రకే పరిమితమైందని తెలిపారు. బుల్లెట్లను సుధాకర్ కొడుకు బయటకు విసిరివేశాడని ప్రాథమిక విచారణలో తెలిసిందన్నారు. ఆత్మరక్షణకోసం తెచ్చుకున్నానని సుధాకర్ చెబుతున్నా చట్టపరంగా వెంటనే అతడిని తిరుమల పోలీసులకు అప్పగించామని తెలిపారు. తిరుమలకు నిషేధిత మారణాయుధాన్ని లోడ్ చేసి తీసుకురావడం, అదికూడా బుల్లెట్లు నింపి వున్న రివాల్వర్ కావడం బుల్లెట్లను బయటకు విసిరివేయడం వంటి నేరాలపై కేసులు నమోదు చేసి విచారిస్తున్నట్లు తిరుమల పోలీసు అధికారులు తెలిపారు.







డబుల్ స్పీడ్‌తో డబుల్ బెడ్‌రూం ఇళ్లు

(మొదటిపేజీ తరువాయి)

నిర్మల్, వనపర్తి, నల్గొండ, రంగారెడ్డి, కరీంనగర్, వికారాబాద్, మంచిర్యాల, గద్వాల, కొమురంభీం జిల్లాల్లో డబుల్ బెడ్‌రూం పథకం కాస్త వెనుకబడి ఉండడంతో సీఎం నిర్దిష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అధికార వర్గాలు చెబుతున్న సమాచారం మేరకు ఈ ఏడాది బడ్జెట్‌లో ప్రణాళికేతర నిధుల కింద కేటాయించిన రూ.5వేల కోట్ల నిధుల్లో ఇప్పటివరకు రూ.394 కోట్లు మాత్రమే కేటాయించారు. ఇంకా రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ఆధీనంలో రూ.4,600 కోట్లకు పైగా నిధులు సిద్ధంగా ఉన్నాయి. కొన్ని ప్రాంతాల్లో భూ సేకరణ కార్యక్రమం ముగియడమే తరువాయి డబుల్ బెడ్‌రూం పథకం నిర్మాణాలను శరవేగంగా ముందుకు నడిపించేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారు.

నిజానికి ఈ ప్రక్రియ గత ఏడాదిలోనే ప్రారంభమైనప్పటికీ ఇళ్ళ నిర్మాణానికి అవసరమైన స్థలాల సేకరణకు సంవత్సర కాలం పట్టింది. ప్రస్తుతానికి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో స్థలాల సేకరణ ప్రక్రియ ముగియడంతో శంకుస్థాపన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. గత నెల రోజుల కాలంగా సుమారు 60 నియోజకవర్గ కేంద్రాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళ నిర్మాణానికి శిలాఫలకాలు వేసి నిబద్ధతను నిరూపించుకుంటున్నారు.

ఈ ప్రతిష్టాత్మకమైన పథకంలో ఎలాంటి అవినీతి అక్రమాలు జరగకుండా, అనర్హులకు ఏమాత్రం అవకాశం లేకుండా పకడ్బందీగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా 31 జిల్లాల్లో కలిపి మొదటి దశలో 2,66,936 ఇళ్ళు నిర్మించాలని తలపెట్టారు. ఆ మేరకు లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ దరఖాస్తులను సూక్ష్మ పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్లు ఇప్పటి వరకు లక్షా 32వేల 763 మందికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు మంజూరు చేశారు. వీటి నిర్మాణానికి ఆర్థికశాఖ అనుమతి ఇచ్చింది. ఎంపికైన లబ్ధిదారుల జాబితాలో లక్షా 14వేల 771 ఇళ్ళ నిర్మాణానికి ప్రభుత్వం టెండర్లను ఆహ్వానించింది. వివిధ కారణాల వల్ల ఈ ప్రక్రియలో కొంత జాప్యం చోటుచేసుకుంది. అయినప్పటికీ 69,911 ఇళ్ళ నిర్మాణానికి సంబంధించి టెండర్ల ప్రక్రియను పూర్తిచేసి కాంట్రాక్టర్లకు బాధ్యతలు అప్పగించారు. మూడు నెలల క్రితం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో పనులు ప్రారంభించిన కాంట్రాక్టర్లు 32,740 ఇళ్ళ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. వాటిలో ఈనెల రెండోవారం నాటికి అధికారుల వద్దనున్న సమాచారం మేరకు కేవలం 1,838 ఇళ్ళు మాత్రమే పూర్తయ్యాయి. డబుల్ బెడ్‌రూమ్ పథకానికి ఇప్పటి వరకు ప్రభుత్వం రూ.376.35 కోట్లు ఖర్చుచేశారు. ఇటీవల ఆయా జిల్లాల నుంచి, స్థానిక ఎమ్మెల్యేల నుంచి అందిన ప్రతిపాదనల మేరకు సీఎం కేసీఆర్ లక్ష్యానికి మించి మరో 6,436 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళను కొత్తగా మంజూరు చేశారు. వీటిని కూడా ఈ ఏడాది నిర్మాణం పూర్తిచేసేందుకు చర్యలు ప్రారంభించారు. ఇచ్చిన మాట ప్రకారం 2019 ఎన్నికల్లోపే రాష్ట్రవ్యాప్తంగా రెండు లక్షల ఇళ్ళ నిర్మాణాన్ని పూర్తిచేసి లబ్ధిదారులకు అప్పగించాలని సీఎం కేసీఆర్ లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆ దిశగా అధికార యంత్రాంగాన్ని పరుగులు పెట్టిస్తున్నారు.

అయితే ఒకవైపు కొనసాగుతున్న నిర్మాణాలు, మరోవైపు స్థలాల సేకరణ, ఈ క్రమంలో తలెత్తే సమస్యల పరిష్కారంపై పర్యవేక్షణ బాధ్యతలను స్థానిక ఎమ్మెల్యేలకే అప్పగించారు సీఎం కేసీఆర్. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పథకాల తర్వాత ప్రతిష్టాత్మక పథకమైన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళ నిర్మాణంపై ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. నేరుగా పేద వర్గాల జీవన ప్రమాణాలతో ముడి పెట్టుకుని ఉన్న ఈ పథకాన్ని లక్ష్యంలోపు పూర్తిచేసి లబ్ధిదారులకు అప్పగిస్తే బంగారు తెలంగాణ నిర్మాణంలో కొంతమేరకు సఫలీకృతమైనట్లేనని ఆయన భావిస్తున్నారు. అందుకోసం ఎన్ని నిధులైనా ఖర్చు చేసేందుకు వెనకాడక రాడదని అధికార యంత్రాంగానికి స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. ఉద్యమ నేతనుంచి ప్రభుత్వాధినేతగా మారిన కేసీఆర్ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష మేరకు పరిపాలనా విధానాలను మార్చుకుంటున్నారు. సంక్షేమ కార్యక్రమాలకు మరింత పదునుపెట్టి ఫలాలను విస్తరింపజేస్తున్నారు.

జిల్లా	మంజూరైన ప్రాజెక్టులు
సిద్ధిపేట	74
మేడ్చల్	74
సిరిసిల్ల	43
జీహెచ్ఎంసీ	43
కామారెడ్డి	42
ఖమ్మం	40
వరంగల్	31
నిజామాబాద్	28
జనగామ	28
మహబూబ్‌నగర్	27
మహబూబాబాద్	26
మెదక్	26
సంగారెడ్డి	24
సూర్యాపేట	24
ఆదిలాబాద్	22
భద్రాద్రి	21
జయశంకర్	19
పెద్దపల్లి	18
యాదాద్రి	16
వరంగల్	16
జగిత్యాల	13
నాగర్‌కర్నూల్	12
నిర్మల్	11
వనపర్తి	10
నల్గొండ	10
రంగారెడ్డి	9
కరీంనగర్	8
వికారాబాద్	5
మంచిర్యాల	4
గద్వాల	2
కొమురంభీం	1

మళ్లీ మాదే పవర్

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. తాను రాజకీయాల్లోకి రాకముందు ఎలా ఉన్నానో ఇప్పుడు కూడా అదే రీతిలో ఉన్నానని ఆయన అన్నారు. తెలంగాణ ఉద్యమం తీవ్రంగా ఉన్న సమయంలో అమెరికాలో ఉద్యోగం వదిలేసి ఉద్యమంలో పాల్గొన్నాను. తెలంగాణ సాధించాలన్న లక్ష్యంతో ప్రజలతో కలిసి అనేక ఉద్యమాల్లో పాల్గొన్నాను. తెలంగాణ రాష్ట్రం సాధించడంతో కొత్తగా ఏర్పడిన రాష్ట్రంలో తాను శాసనసభ్యుడిగా, మంత్రిగా పని చేసేందుకు ప్రజలు అవకాశం కల్పించారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తున్న తమపై రాజకీయ దురుద్దేశాలతో వ్యక్తిగతంగా, తప్పుడు రాజకీయ ఆరోపణలు చేస్తున్నారని కేటీఆర్ విచారం వ్యక్తంచేశారు. రాష్ట్ర మంత్రి హరీష్‌రావుకు తనకు ఎలాంటి విభేదాలు లేవని, భవిష్యత్తులో ఇలాంటి వాటికి తావు లేదని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ప్రతి అంశంలోనూ తమ మధ్య సఖ్యత ఉందని, క్లారిటీతో ఉన్నామని ఆయన చెప్పారు. హరీష్‌రావు శాసనసభసభ్యులందరికన్నా ఎక్కువగా నియోజకవర్గంలో పర్యటిస్తుంటారని, ఆదివారమైనా సెలవు తీసుకోవాలని ఆయనను కోరానని కేటీఆర్ చెప్పారు. తాము అభివృద్ధిలో పోటీ పడుతున్నామని, ఎలాంటి విభేదాలకు అవకాశం లేదని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ఆరోగ్యంగా ఉన్నారని, ఎంతటి పని ఒత్తిడినైనా ఆయన చిరునవ్వుతో ఎదుర్కొనే మనోధైర్యం ఉందన్నారు.



నేరెళ్ళ ఘటనపై పోలీసులు వ్యవహరించిన తీరుపట్ల కేటీఆర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. ఈ సంఘటనలో బాధితులను చూస్తే పోలీసులు అతిగా వ్యవహరించినట్టు కనిపిస్తోందన్నారు. థర్డ్ డిగ్రీ ప్రయోగించినట్టు తెలిస్తే పోలీసులపై చర్యలు తీసుకుంటామన్నారు. అయితే ఈ సంఘటనపై పోలీసులు తప్పు చేసినట్టు దర్యాప్తు నివేదికలో వెల్లడైతే ఎవరినీ ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ కేసుకు సంబంధించి అరెస్టు, కస్టడీ విషయమే తనకు తెలియదన్నారు. ఈ కేసులో దళిత కోణం ఏమీ లేదని, కాంగ్రెస్ హయాంలోనే దళితుల మీద మారణకాండ జరిగిందని ఆయన మండిపడ్డారు. ప్రజలపై దాడులు చేయాలని పోలీసులకు ఏ ప్రభుత్వం కూడా చెప్పదని, కొన్ని అనుకోని సంఘటనలు చోటుచేసుకుంటాయని ఆయన అన్నారు. హైదరాబాద్‌లో మెట్రోరైల్ పనులు నవంబర్ చివరి నాటికి పూర్తవుతాయని ఆయన ధీమా వ్యక్తంచేశారు. మెట్రోరైల్ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్రమోడీని ఆహ్వానించామని చెప్పారు. పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు ఒలిఫెంట బ్రిడ్జి, అమీర్‌పేటలో ట్రాఫిక్ మళ్ళించామని కేటీఆర్ చెప్పారు. తమ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందన్నారు. తెలంగాణలో రైల్వేకోచ్ ఫ్యాక్టరీ రానుందని, ఇది వస్తే వేలాది మందికి ప్రత్యక్ష, పరోక్షంగా ఉపాధి దొరుకుతుందన్నారు. బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నామన్నారు. ఇప్పటికే కేంద్రానికి లేఖ రాశామన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జిఎస్‌టిపై రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరి స్పష్టం చేసిందన్నారు. రాష్ట్రంలో చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులు అనేక దశల్లో ఉన్నాయని, జిఎస్‌టి అమలుతో ఇప్పటికే ప్రారంభమైన ప్రాజెక్టులపై ఆర్థిక భారం పడుతోందన్నారు. ఈ ప్రాజెక్టులపై 18శాతం జిఎస్‌టి విధిస్తే అది మళ్ళీ రాష్ట్ర ఖజానాపై భారం మోపుతుందని మంత్రి అన్నారు. దీనిపై ఏ రాష్ట్రం కూడా కోర్టును ఆశ్రయించలేదని, ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం ముందుగా కోర్టు తలుపు తట్టనుందని ఆయన చెప్పారు. సెప్టెంబర్ 9న జరిగే జిఎస్‌టి సమావేశంలో సానుకూలంగా నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నట్లు ఆయన చెప్పారు.

రాష్ట్రంలో ప్రజలంతా తమ పార్టీవైపే ఉన్నారని, ఈసారి హైదరాబాద్‌లో 50శాతం ఓట్లు తెరాసకే వస్తాయని ఆయన ధీమా వ్యక్తంచేశారు. రాష్ట్ర ప్రజల మద్దతు తమకే ఉన్నందున 2019 ఎన్నికల్లో మళ్ళీ తమ పార్టీ అధికారంలోకి వస్తుందని కేటీఆర్ ధీమా వ్యక్తంచేశారు. ఇదే విషయాన్ని ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీ చెప్పారని కూడా కేటీఆర్ పేర్కొన్నారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీకి ఒక్కసీటు కూడా రాదని అన్నారు. తెలంగాణలో తెదేపా, వామపక్షాల ఉనికే లేదని పేర్కొన్నారు. బిజెపిలో ఉన్న ఐదుగురు ఎమ్మెల్యేలు కూడా రానున్న ఎన్నికల్లో గెలిచే అవకాశం లేదని కేటీఆర్ జోస్యం చెప్పారు. వచ్చే ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో కూడా పోటీ చేస్తామని సరదాగా వ్యాఖ్యానించారు. ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, కానీ కొందరు కోర్టును ఆశ్రయించి నియామక ప్రక్రియను ఆపి వేయిస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. దీంతో ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వాలన్నా కోర్టు పరిధిలో ఉన్నందున వేచిచూడాల్సి వస్తోందని ఒక ప్రశ్నకు సమాధానంగా కేటీఆర్ అన్నారు. ఇసుక మాఫియాను అరికట్టిన తమ ప్రభుత్వానిదేనని, ఇసుక ద్వారా ఆదాయం పెరగడమే ఇందుకు నిదర్శమని కేటీఆర్ చెప్పారు.

విభజన చట్టం మేరకు తెలంగాణకు రావలసినవి కేంద్రం ఇవ్వలేదని, దీనిపై భాజపా నేతలు ప్రజలకు ఏం సమాధానం చెబుతారని ఆయన నిలదీశారు. ఏయిమ్స్, బయ్యారంలో ఉక్కు కర్మాగారం, రైల్వేకోచ్‌తో పాటు ఆర్థిక సహకారం ఏమాత్రం కేంద్రం నుంచి రాలేదని ఆయన ఆరోపించారు. రాష్ట్రం కోసం కేసీఆర్ రాజీలేని పోరాటం చేస్తున్నారని, ఆయన ఎవరికీ భయపడరని కేటీఆర్ అన్నారు. భాజపాతో తమ పార్టీకి శత్రుత్వంగానీ, మిత్రుత్వంగానీ లేదని, రాష్ట్రానికి రావలసిన హక్కుల విషయంలోనే కేంద్రంతో పోరాడుతున్నామని ఆయన అన్నారు.

కృష్ణా జలాల విడుదలకు

కర్ణాటక ఓకే

(మొదటిపేజీ తరువాయి)

అక్కడి ఇరిగేషన్ మంత్రి చూసించారు. నీటి విడుదలపై మంత్రి రాసిన లేఖకు , మంత్రి చేసిన వినతికి కర్ణాటక సానుకూలంగా స్పందించింది. గత ఏడాది కూడా తాగునీటి సమస్యపై మంత్రి చేసిన వినతికి స్పందించి ఒక టీఎంసీ నీటిని కర్ణాటక విడుదల చేసింది. ఇప్పుడు అవసరాలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో మంత్రి హరీష్ 15 టీఎంసీ నీటిని కోరారు.

ఆర్‌డీఎస్ ఆధునీకరణ పనులపై ...

ఆర్‌డీఎస్ ఆధునీకరణ పనులకు సహకరించాలని కోరుతూ రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి హరీష్‌రావు కర్ణాటక జల వనరుల శాఖ మంత్రి పాటిల్‌కు, ఏపీ నీటి పారుదల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుకు బుధవారం లేఖ రాశారు. ఇప్పటికే జాప్యం జరిగిన పనుల పూర్తికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

2022 నాటికి

నయా భారత్

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నాయన్నారు. పేదరికం, అవినీతి,మురికి, ఉగ్రవాదం,కులం,మతం వంటి జాడ్యాలకు రహితంగా 2022 నాటికి కొత్త భారత్‌ను ఆవిష్కరించేందుకు దేశ ప్రజలు ప్రతిన బూనాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.

చేస్తాం.. చేస్తూనే ఉంటాం

పేదరికం, నిరక్ష్యరాస్యత, ఆకలి,అంటరానితనం వంటి సవాళ్లను పూర్తిగా నిర్మూలించేందుకు రానున్న ఐదేళ్లలో ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు ప్రధాని మోడీ తెలిపారు. క్విట్ ఇండియా ఉద్యమం 75వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం లోక్ సభలో ఆయన ప్రసంగించారు. దేశాన్ని పట్టి పీడిస్తున్న ఈ రుగ్మతలపై పోరాటానికి 1942-47 మాదిరిగా 2017-22 వరకు అలాంటి ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తామని మోడీ అన్నారు. 1942లో సాధిద్దాం లేదా మరణం అన్న నినాదం ఉండగా తాజాగా ఈ సమస్యలపై పోరాటం చేస్తాం.. చేస్తూనే ఉంటామని అని ఆయన తెలిపారు. దేశాభివృద్ధికి అవినీతి ప్రధాన అవరోధంగా మారిందని మోడీ అన్నారు. మరో ఐదేళ్ళలో భారత్‌లో గణనీయమైన మార్పులు వస్తాయని, ఇతర దేశాలకు ఇవి స్ఫూర్తిగా నిలుస్తాయని ప్రధాని ఆకాంక్షించారు.

ఐక్య భారతావనికి చొరవ అవసరం:సుమిత్రా మహాజన్

ఐక్య భారతావనికి చొరవ అవసరమని లోక్‌సభస్పీకర్ సుమిత్రా మహాజన్ అన్నారు. క్విట్ ఇండియా ఉద్యమం 75వ వార్షికోత్సవం నేపథ్యంలో ఆమె ఈపిలుపునిచ్చారు. 1942లో దేశ స్వాతంత్ర్యం కోసం ప్రజలంతా ఒక్కటైనట్లుగా ప్రస్తుతం అలాంటి స్ఫూర్తికి చొరవ, నాయకత్వం అవసరమని సుమిత్రా మహాజన్ అభిప్రాయపడ్డారు. నాడు భారత్ చోడో అని పిలుపిస్తే. నేడు భారత్ జోడో ఉద్యమం ఆవశ్యకతమన్నారు. ధృఢమైన ఐక్య భారత నిర్మాణానికి కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఇలాంటి ప్రచారోద్యమం ముందుకు సాగాలని ఆమె ఆకాంక్షించారు.

స్వేచ్ఛకు సంకెళ్లా..?

(మొదటిపేజీ తరువాయి)

బీజేపీపై విమర్శలు గుప్పించారు.ప్రజాస్వామ్య వ్యవస్థను నాశనం చేస్తున్న శక్తుల వల్ల భావస్వేచ్ఛ, సమానత్వం, సాంఘిక న్యాయం వంటివి ప్రజలకు దూరమయ్యాయని దుయ్యబట్టారు. క్విట్ ఇండియా ఉద్యమం మనకు స్ఫూర్తిదాయకమన్న సోనియా.. ఆ ఉద్యమం ద్వారానే విభజన,మతమౌఢ్యం, సంకుచిత భావాలను పారద్రోలామని చెప్పారు. ప్రస్తుతం దేశ రాజకీయాలను ప్రభావితం చేస్తున్న మత శక్తుల ఆటలు కట్టించేందుకు అందరం కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవసరముందన్నారు.

ఆ సంస్థలకు స్వాతంత్రోద్యమంలో భాగంలేదు: సోనియా

క్విట్ ఇండియా ఉద్యమ సందర్భంగా నాటి బ్రిటీష్ పాలకులు స్వాతంత్రోద్యమ కారులపై ఎన్నో అకృత్యాలకు పాల్పడ్డారని సోనియాగాంధీ గుర్తు చేశారు.కొన్ని సంస్థలు క్విట్ ఇండియా ఉద్యమాన్ని వ్యతిరేకించాయన్న ఆమె..అటువంటి వారికి స్వాతంత్రోద్యమ పోరాటంలో భాగస్వామ్యంలేదని అన్నారు. బీజేపీ అమితంగా అభిమానించే వీడి సావర్కర్ క్విట్ ఇండియా ఉద్యమాన్ని తీవ్రంగా వ్యతిరేకించారని గుర్తు చేశారు. స్వతంత్ర ఉద్యమకాలంలో కాంగ్రెస్ నాయకులు ఎన్నో రకాల అవమానాలను భరించారన్న సోనియా...నెహ్రూ ఎన్నో ఏళ్లు జైలు జీవితం గడిపారని చెప్పారు. సొంత ప్రయోజనాల కోసం కొందరు వ్యక్తులు అధికారాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడం ఆందోళన కల్గిస్తోందన్నారు. వ్యక్తులు, సంస్థల స్వేచ్ఛను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. దేశంపై ప్రస్తుతం ద్వేష, విభాజిత మేఘాలు కమ్ముకున్నాయని ఆరోపించిన సోనియాగాంధీ..ప్రజాస్వామ్యంలో మితవాదుల ప్రాధాన్యం రోజురోజుకూ తగ్గిపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు.భారత స్వాతంత్ర్యాన్ని సురక్షితంగా కాపాడుకోవాలంటే చట్ట వ్యతిరేక శక్తులపై పోరాటం కొనసాగించాల్సిన అవసరముందని సోనియా పిలుపునిచ్చారు.

తెలుగు రాష్ట్రాలకు ఏం చేయాలో తెల్సు

నా మనస్సులో ఉంది!

- ప్రజలతో మమేకం అవుతా
- ఎలా అవ్వాలో చూస్తాను
- పదవి ఔన్నత్యం పెంచుతా
- సంపాదకులతో అల్పాహార విందులో వెంకయ్యనాయుడు

హైదరాబాద్ ,ఆంధ్రప్రభ: రెండు తెలుగు రాష్ట్రా లకు ఏం చేయాలో తన మనస్సు లోఉందని ఉప రాష్ట్రపతిగా పదవీ బాధ్యత లు తీసుకోబోతున్న ముప్పవరపు వెంకయ్య నాయుడు అన్నారు. ప్రజలతో మమేకం కావడమే తనకు ఇష్టమని, ఉప రాష్ట్రపతిగా వారిని కలుసుకోవడం కష్టమే అయినప్పటి కీ, అవకాశం ఉందోలేదో చూస్తానని అన్నారు. ఉప రాష్ట్రపతి పదవి ఔన్నత్యం పెంచడం...సంప్రదాయాలను గౌరవించ డం తన లక్ష్యమని చెప్పారు. బుధవారం ఇక్కడ హోటల్ కత్రియాలో ఆయన మీడి యా ప్రతినిధులతో ఇష్టాగోష్టి నిర్వహించా రు. సంపాదకులతో కలిసి అల్పాహారం తిన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ నగరంతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేశారు. ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు తీసుకుంటున్నం దున ఢిల్లీలో మీడియా ప్రతినిధులకు విందు ఏర్పాటు చేశానని, దాదాపు 650మంది జర్నలిస్టులు హాజరయ్యారని చెప్పారు. తాను ఇంత ఎత్తుకు ఎదగడానికి సహకరించిన హైదరాబాద్ మీడియా ప్రతినిధులకు ఎందుకు ఇవ్వకూడదని అనుకున్నానని, 1978 నుంచి సహకరించిన మిత్రులు ఉన్నారని అందుకే ఇక్కడ మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నా రు. తన పాత మిత్రులు కూడా సమావేశానికి రావడం సంతోషకరమ న్నారు. తనకు అహంభావం లేదు... కాకపోతే ముక్కుసూ టిగా వెళ్లడం తన తత్వం.. అన్నారు. అందుకే, కొన్ని సార్లు విమర్శలు ఎదురైనప్ప టికీ అర్థం చేసుకున్న తర్వాత వెంకయ్యనా యుడు వాస్తవాలు చెబుతా రనే అభిప్రాయా నికి వచ్చే వారన్నారు. తాను ఇంతెత్తుకు ఎద గడంలో మీడియాఇచ్చిన సహకారాన్ని ఎప్పటికీ మరవలేను. వార్తలు రాయడం కోసం ఎవరినీ ప్రాధేయపడలేదు..., ఎవరికి కూడా ఒక్క పైసా ఇవ్వలేదు... అని వ్యాఖ్యానించారు. మీడియా సంస్థల యాజమాన్యాలతో తనకు పరిచయాలు ఉన్నాయి.., విలువల కోసం నిలబడిన రామ్ నాథ్ గోయెంకా,నార్ల వెంకటేశ్వర రావు, చెరుకూరి రామోజీరావు అంటే తనకు అభిమానం... విలువలకు కట్టుబడి ధైర్యం గా వార్తలు ప్రచురిస్తారని పేర్కొన్నా రు. నమ్ముకున్న సిద్ధాంతం.., పార్టీ కోసం..., ఇప్పటివరకు కృషి చేశానని తెలిపారు. గ్రామీణ నేపథ్యం..., ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న తాను ఉప రాష్ట్రపతిగా ఎదగడం సంతోషించదగ్గ విషయమైనప్ప టికీ , పార్టీకి,ప్రజలకు దూరమవుతున్నాననే బాధ ఉందన్నారు.

నా పిల్లలను రాజకీయాల్లోకి రావాలని ఎప్పుడు కూడా వత్తిడి తేలేదన్నారు. నా కొడుకు హర్షవర్ధన్ నా కంటే అందంగా..., బాగాఉంటారు. ఆయన్నెవ రూ చూసి ఉండ రు...వ్యాపారం లోఉన్నా రు. అదే విధంగా తన కూతురు దీప కూడా వ్యాపారంలోనే ఉన్నారని తెలిపారు. కోఠి ఉమెన్స్ కళాశాలలో చదు వుకు న్నా రని,



బంగారు పతక గ్రహీత అని పేర్కొన్నారు.భారతదేశం అవిద్య, పేదరికాన్ని జయించాలని వెంక య్యనా యుడు ఆకాం క్షించారు. దేశానికి స్వాతం త్ర్యం వచ్చిన 60 ఏళ్ల తర్వాత కూడా అనేక సమస్యలుఉండడం బాధాకర మన్నా రు. అభి వృద్ధే ఎజెండా కావాలని, పేదరికం, నిరక్షరాస్యత, వివక్ష,సాంఘిక దురాచా రాలు,మహిళలపై వివక్ష లేని సమాజంగా భారత్ అవతరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు ఆయనకు సన్మానం చేశారు

విజయవాడ పునుగులు, చిత్తూరు ఇడ్లీ సాంబర్, హైదరాబాద్‌లో ఇరానీ చాయ్ ఎక్కడ బడితే అక్కడ తినడానికి ఇకపై కుదరదన్నారు. తన మనుమళ్లు, మనుమ రాళ్ల కోసం శ్రీనగర్ కాలనీలో చింతచిగురు కొనుక్కొని వెళ్లేవాడినని, మీకెవరికి తెలియదు కానీ.., తాను కూడా కుటుంబ సభ్యులతో రాఘవేందర్ రావు లేదా ప్రసాద్ ల్యాబ్స్ కు వెళ్లి సినిమా చూసేవాడినని చెప్పారు. తన సతీమణి ఉషా గారికి కూడా ఇబ్బంది ఉండబోతుందన్నారు.ఆమె స్వయంగా మార్కెట్‌కు వెళ్లి కూరగాయలు, సరకులు కొనుక్కుని వచ్చేది..,ఇకపై ఒంటరి గా వెళ్లి కొనలేని పరిస్థితి రాబోతుం దన్నారు. కింది స్థాయి కార్యకర్తగా ఉన్నప్పటి నుంచి ఎన్నో కష్టనష్టాలను చవి చూశాను. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అధ్యక్ష బాధ్యతలు,

హైదరాబాద్ ఇరానీ చాయ్... విజయవాడ పునుగులు ఎక్కడ బడితే అక్కడ తినలేను.. తాగలేను

జాతీయ ప్రధాన కార్యదర్శి, అధ్యక్ష బాధ్యతలను చేపట్టానని అన్నారు. 2019 తర్వాత రాజకీయాల నుంచి విరమించుకుం దామని అనుకున్నా నని, కానీ, ప్రధా నమంత్రి నరేంద్రమోడీ తనను ఉప రాష్ట్రప తి అభ్యర్థిత్వానికి ఎంపిక చేశారని చెప్పారు. తనను ఉప రాష్ట్రపతిగా ఎంపిక చేయడం ద్వారా పార్టీకి నష్టమని కూడా మోడీ కూడా చెప్పారని తెలిపారు. సుష్మా స్వరాజ్ అయితే ఏకంగా మీకు పర్యటనలు, ప్రెస్ అందుబాటులోఉండవని చమత్కరించారని చెప్పారు. తన ఎంపిక తర్వాత అరగంటలోనే రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశానని, పది నిమిషాల్లో పార్టీకి రాజీనామా చేశానన్నారు. ఇంత వరకు తాను సొంత వాహనాన్నే వాడానని ఇకపై ప్రభుత్వ వాహనమే ఉపయోగించాల్సి ఉంటుందన్నారు.

కాళ్లు మొక్కేవారిని నమ్మలేం

కాళ్లు మొక్కేవారంటే తనకు ఇష్టం ఉండదని, అలాంటి వారిని నమ్మలేమని వెంకయ్యానాయుడు ముక్కుసూటిగా చెప్పారు. ఒక పాత్రికేయుడు ఆయనకు శాలువ కప్పి కాళ్లు మొక్కిన తర్వాత ఆయన్ను లేపి ఇలాంటివి తనకు ఇష్టం ఉండదని కుండబద్ధలు కొట్టారు.

తెల్ల పంచె ...అంగీ మార్పును

ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన తర్వాత కూడా తన డ్రెస్‌కోడ్‌లో మార్పు ఉండదన్నారు. తనకు ఇష్టమైన తెల్లపంచె.., తెల్ల అంగీనే తొడుక్కుంటానని చెప్పారు. తన కాతురు మూడు సూట్లు కొన్నదనీ.., ఒకట్రెండు సార్లు తప్ప ఎప్పుడు కూడా వేయలేదన్నారు. ఈ సమావేశంలో సంపాదకులు వైఎస్ఆర్ శర్మ, కె శ్రీనివాసరెడ్డి, టంకశాల అశోక్, కె రామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

వెంకయ్యతో ఓ ఉదయం

ఓ అనల్పాహారం

వెంకయ్యనాయుడు.. ఉపరాష్ట్రపతి సింహాసనం అధిష్టించడానికి అతి దగ్గరలో ఉన్నారు. కొత్త పాత్రలో ఇమిడిపోయే కసరత్తుని ఆయన ఇప్పటికే ప్రారంభించినట్టు కనిపిస్తున్నారు. బుధవారం హైదరాబాద్‌లో తెల్లవారుజాము నుంచే వర్షం. ఉదయం ఎనిమిదిన్నరకు పత్రికా సంపాదకులకు అల్పాహార విందు ఏర్పాటు చేశారు. జోరు వాన.. హైదరాబాద్ అప్పటికే హడావుడిలో పడింది. వానలో తడుస్తూనే రోడ్లన్నీ బిజీ అయ్యాయి. వెంకయ్యనాయుడు ఎనిమిదింటికే చేరుకున్నారు. అదే తన నిబద్ధత అని చెప్పకనే చెప్పారు. ఎక్కడికి వెళ్లినా నిర్దేశిత సమయం కన్నా ముందే వెళ్లడం తన అలవాటని సంపాదకులతో ముచ్చటిస్తూ చెప్పారు. ఒక్కోసారి ఆ హడావుడిలో తన పీఏను వదిలి వెళ్లేవాడినన్నారు. తన భార్య విషయంలోనూ అలాగే జరుగుతుండేదన్నారు. ఏదైనా త్వరగా చేయడం.. త్వరగా హాజరు కావడం.. త్వరగా మాట్లాడటం.. త్వరగా తినడం.. ఇదే తన నైజమన్నారు. అల్పాహారం చేస్తూనే ఆశువుగా తనలోని పలు కోణాలను ఆయన ఆవిష్కరించారు. ఆయన భావాలు వింటుంటే... ప్రజాస్వామ్య దేశంలో ఎంత స్వేచ్ఛగా.. నిర్భీతితో.. నిష్కళంకమైన భావ వ్యక్తీకరణకు తావుందో అర్థమవుతుంది. భారతదేశ రాజకీయ వ్యవస్థ మీద ఆయనకున్న అవగాహన.. పట్టు ఆయన మాటల్లోనే కొలిచే అవకాశం కలిగింది.

సీనియర్ కాంగ్రెస్ నేతలైన చిదంబరం.. మణిశంకర్ అయ్యర్.. జైరాం రమేష్ తదితరులను మేధావులుగా ఆయన అభివర్ణిస్తూ.. వారు తమ భావాలను ఉన్నతస్థాయిలో విశ్లేషించి చెప్పే సామర్థ్యం ఉన్నవారని చెప్పారు. వారి భావ వ్యక్తీకరణ అద్భుతంగా ఉంటుందని.. తాను తన భావాల్ని సామాన్య ప్రజానీకానికి అర్థమయ్యే రీతిలో సరళంగా వ్యక్తీకరించడానికి ప్రయత్నిస్తుంటానని విశ్లేషించారు. అలాగే భావ వ్యక్తీకరణలో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కడునిష్ణాతుడు అని కొనియాడారు. ఆయన కూడా ప్రజలతో.. ముఖ్యంగా పల్లె ప్రజలతో మమేకమై ఉండటంతో ఆయన నోట పదబంధాలు జలజల రాలుతుంటాయన్నారు.



వెంకయ్యనాయుడుని కలిసిన ఆంధ్రప్రభ ఎడిటర్ వైఎస్ఆర్‌శర్మ

మర్రి చెన్నారెడ్డి, అంజయ్య ముఖ్యమంత్రులుగా ఉన్న కాలంలో తాను అసెంబ్లీలో చేసిన ప్రసంగాల గురించి.. ఆయా సందర్భాల్లో ఆయా ముఖ్యమంత్రుల ప్రతిస్పందనల గురించి ఆయన నిన్నమొన్నటి విషయాలుగా అలవోకగా చెప్పి గత స్మృతుల్ని నెమరువేసుకున్నారు. ఉపరాష్ట్రపతి అయ్యాక తన జీవన సరళి.. శైలి ఎలా ఉండబోతున్నదో ఓసారి సంపాదకుల ముందు ఆత్మావలోకనం చేసుకున్నారు. ఉపరాష్ట్రపతిగా డ్రెస్ కోడ్‌ని ఫాలో అయ్యే ఆలోచనేదీ తనకు లేదని చెప్పారు. ప్రస్తుతం తాను నిత్యం ఉంటున్నట్టుగానే.. పంచెకట్టులోనే ఉండాలనుకుంటున్నానని చెప్పారు. నిబంధనలు ఒప్పుకోవని ఎవరైనా అభ్యంతరం పెట్టినా తన రూల్ ప్రకారమే వెళ్లాలన్న కృతనిశ్చయం ఆయన మాటల్లో వ్యక్తమైంది. దాదాపు రెండు గంటల పాటు సాగిన సంపాదకులతో ఆత్మీయ సభ.. ఆయనలోని నిర్మోహమాటస్తుణ్ణి.. నిష్కళంక ప్రజా సేవకుణ్ణి.. విస్పష్ట భావాల పదనిర్దేశకుణ్ని.. బోళాశంకరుణ్ణి.. మరోసారి ఆవిష్కరించింది. కొత్త పాత్రలోకి పరకాయ ప్రవేశం చేయబోతున్న ఈ తరుణంలో ఆయన రాజ్యసభ సభ్యుడు కాదు.. మంత్రి కాదు.. బీజేపీ నాయకుడు కాదు. ఒక సర్వసంగ పరిత్యాగిలా కనిపించారు... ఆయన మనస్తత్వంతో పోలిస్తే నిజానికి వాటినన్నింటినీ త్యాగం చేసినట్టే. మహోన్నత పదవికి మరికొద్ది గంటల దూరంలోనే ఉన్న వెంకయ్యనాయుడు నిజానికి సర్వసంగ పరిత్యాగి కాదు.. సర్వోన్నత భావాల స్రష్ట!

వైఎస్ఆర్ శర్మ
ఎడిటర్, ఆంధ్రప్రభ

డ్రగ్స్ వాడినా, వాడమని ప్రేరేపించినా

సమాచారం అందించండి

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఓ వైపు డ్రగ్స్ మాఫియాల భరతం పడుతూనే.. మరోవైపు డ్రగ్స్ మూలాల అన్వే షణ కొనసాగిస్తున్న ఎక్సైజ్ శాఖ భావిభారత పౌరులైన విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా ఉండే విధంగా మాదక ద్రవ్యాల వ్యతిరేక సదస్సులు, ర్యాలీలు చేపడుతోంది. ఇందుకు ప్రత్యేకంగా సే నో డ్రగ్స్ అన్న పోస్టర్లను సైతం ఎక్సైజ్ శాఖ ఇటీవల విడుదల చేసింది. ఎక్సైజ్ శాఖ కమిషనర్ చంద్రవదన్, ఎక్సైజ్ ఎన్‌ఫో ర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్‌సబర్వాల్‌లు ఈ పోస్టర్లను విడుదల చేసిన సంగతి విదితమే. ఈ సందర్భంగా అకున్‌సబర్వాల్ సే నో డ్రగ్స్ అని నినదిస్తూ హాజరైన వారి చేత ఆ స్లోగన్‌ను పలికించారు. డ్రగ్స్ వాడకం వల్ల ఎన్నో అనర్థాలున్నాయని, వీటి వాడకం వల్ల బంగారు భవిష్యత్తు నాశనమవుతుందని ఆయన సూచించారు. కళాశాలలు, స్కూల్స్ యాజమాన్యాలు సైతం డ్రగ్స్‌పై అవ గాహన కల్పనతో పాటు పిల్లల పట్ల ప్రత్యేక నజర్ సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సదస్సుకు అకున్ సబ ర్వాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సూచ నలు, సలహాలను అందించారు. ఎవరైనా డ్రగ్స్‌ను వాడినా, వాడమని ప్రేరేపించినా తమకు సమాచారం అందించాలని కోరారు.

పిల్లలు పుట్టడం లేదని

నగ్నంగా క్షుద్ర పూజలు

- 5 గురు మహిళలను అరెస్టు చేసిన పోలీసులు
- పూజల్లో పాల్గొన్న కానిస్టేబుల్ భార్య?
- వివరాలు బయటికి రానివ్వని పోలీసులు



వరంగల్, కెఎన్ఎన్ : కంప్యూటర్ యుగంలో సైతం కొంతమంది మూఢనమ్మకాలతో విపరీత పోకడలకు పోతున్నారు. వరంగల్ రూరల్ జిల్లా, పరకాల ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి మంత్రి పదవి కోసం పూజలు చేశారనే... విషయంపై తీవ్ర సంచలనం సృష్టించిన ఘటన మరవక ముందే అదే జిల్లాలో మరో సంఘటన జరగడం ఈ పోకడలకు అద్దం పడుతున్నట్లు కనిపిస్తోంది. రూరల్ జిల్లా వర్ధన్నపేటలో క్షుద్ర పూజలు కలకలం రేపాయి. సంతానం కలగడం లేదనే కారణంతో కొంత మంది మహిళలను గ్రామ శివార్లకు తీసుకెళ్లి నగ్నంగా బుధవారం క్షుద్రజూజలు నిర్వహించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు క్షుద్ర పూజలను అడ్డుకుని మంత్రగాళ్లతో సహా ఐదుగురు మహిళలను అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే.. మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండల కేంద్రానికి చెందిన ఐదుగురు గర్భం దాల్చకపోవడంతో.. పర్వతగిరికి చెందిన ఓ మహిళను సంప్రదించగా... పూజలు నిర్వహించాలని చెప్పింది. దీంతో స్థానిక ఎస్సారెస్పీ కాలువ వద్దకు బాధితులను పిలిపించి ప్రత్యేక పూజల పేరిట వారిని నగ్నంగా చేసి ఏవో మంత్రాలు చదివిస్తుండగా స్థానికులు గమనించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో రంగంలోకి దిగిన వర్ధన్నపేట సీఐ ఆదినారాయణ సంఘటనా స్థలానికి చేరుకొని వారిని అదుపులోకి తీసుకున్నారు. మంత్రాలు చేస్తున్న ఇద్దరిలో ఓ మహిళతో పాటు ఓ పురుషుడు ఉన్నాడు. కాగా బాధితురాళ్లలో ఓ యువతి భర్త జైళ్ల శాఖలో కానిస్టేబుల్‌గా పని చేస్తుండడం గమనార్హం. ఇందుకు సంబంధించిన వివరాలను పోలీసులు గోప్యంగా ఉంచడం మరింత అనుమానాలకు తవిస్తోంది.

స్వల్పకాలిక రుణాల కోసం నయా యాప్

హైదరాబాద్‌లో ఆవిష్కరణ

హైదరాబాద్, ఆంధ్రప్రభ: స్వల్పకాలిక నగదు అవసరాలకు ఇబ్బందిపడే వ్యక్తులు ఆ సమస్యల నుండి బయటపడేందుకు సహాయపడే లక్ష్యంతో హైదరాబాద్ కేంద్రంగా కలిగిన ఫిన్‌టెక్ స్టార్టప్, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ (ఎన్‌బిఎఫ్‌సి), వివిఫీ ఇండియా ఫైనాన్స్ లిమిటెడ్‌లు ఆన్‌లైన్ వర్చ్యువల్ అన్‌సెక్యూర్డ్ పర్సనల్ లోన్‌లు అందించే యాప్‌ను బుధవారం ప్రారంభించారు. ఈ స్టార్టప్‌ను అనిల్‌కుమార్, శ్రీనాథ్ కొంపెల్లలు ప్రారంభించారు.

మోత్కుపల్లికి గవర్నర్ గిరి


- వెంకయ్య సూచన ప్రాయంగా వెల్లడి
- ఆనందోత్సవంలో తెదేపా శ్రేణులు



హైదరాబాద్, ఆంధ్రప్రభ: గవర్నర్ పదవి కోసం ఎంతోకాలంగా నిరీక్షిస్తున్న తెదేపా సీనియర్ నాయకుడు మోత్కుపల్లి నర్సింహులు త్వరలోనే శుభవార్తను వినబోతున్నారు. ఆయనకు ఆ పదవి వరించబోతున్నది. గవర్నర్ పదవి కోసం కొంత కాలంగా ఆయన పలు దఫాల ప్రయత్నాలు చేస్తున్నారు. ఆయనకు గవర్నర్ పదవి ఇవ్వాల్సిందిగా తెదేపా జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పలుమార్లు ప్రధానమంత్రి నరేంద్రమోదీ దృష్టికి తీసుకువెళ్ళిన విషయం తెలిసిందే. త్వరలోనే పలు రాష్ట్రా లకు కొత్త గవర్నలను నియమించాలని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కసరత్తులో భాగంగా మోత్కుపల్లి పేరును దాదాపుగా ఖాయమైంది. ఇదే విషయాన్ని వెంకయ్యనాయుడు సూచన ప్రాయంగా వెల్లడించారు. ఉప రాష్ట్రపతి అయిన వెంకయ్యనాయుడు బుధవారం హైదరాబాద్ నగరానికి వచ్చిన సందర్భంగా తెదేపా తెలంగాణ రాష్ట్ర నాయకులు పలువురు వెళ్లి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడును ఘనంగా సన్మానించారు. తెదేపా నాయకుల వెంట మోత్కుపల్లి కూడా ఉన్నారు. ఆయనను చూసిన వెంకయ్యనాయుడు తెదేపా నాయకులతో ముచ్చటిస్తూ త్వరలోనే మోత్కుపల్లి శుభవార్తను వింటారని వ్యాఖ్యానించారు. వెంకయ్యనాయుడు నోటి నుంచి ఈ మాట రావడంతో మోత్కుపల్లి ఆనందానికి, తెదేపా శ్రేణుల ఉత్సాహానికి అవధులు లేకుండా పోయింది. మొత్తానికి మోత్కుపల్లి చిరకాల వాంఛ త్వరలో నెరవేరబోతోంది.

ఆంధ్రప్రభ 1947 ఆగస్టు 15 నాటి పేపర్‌తో విద్యార్థులకు పోరాటంపై అవగాహన

దినపత్రికలో ఆనాటి మహానాయకుల సందేశాలు



జగ్గయ్యపేట రూరల్, కెఎన్ఎన్ : భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఆగస్టు 15, 1947 రోజున ఆంధ్రప్రభలో ప్రచురించిన మహానాయకుల సందేశాలతో కూడిన పేపర్‌ను పెద్దఫ్లెక్సీగా ఏర్పాటుచేసి విద్యార్థులకు వివరించారు. కృష్ణాజిల్లా జగ్గయ్యపేట మండలంలోని అన్నవరం గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో స్వాతంత్ర్య వేడుకల సన్నాహాల కార్యక్రమంలో గ్రామసర్పంచ్ బాణావత్ లక్ష్మి ఫ్లెక్సీగాచేసిన ఆనాటి ఆంధ్రప్రభపేపర్‌ను ఆవిష్కరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.రాఘవయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి మాట్లాడుతూ దినపత్రికలో నాడు ప్రచురించిన వివరాలను విద్యార్థులు తెలుసుకోవలసిన అవసరం ఉందన్నారు.

పేపర్‌లో ప్రచురించిన భారతదేశచరిత్రలోనే కాక ప్రపంచ చరిత్రలోనే మహాసుదినమంటూ ఉద్వేగంగా ప్రసంగించిన పండిట్ జవహర్‌లాల్‌నెహ్రూ సందేశం, సర్దార్ వల్లభాయ్‌పటేల్ స్పందన, మౌలానా అబ్దుల్‌కలాం ఆజాద్ తదితర నాయకులు హర్షం వ్యక్తపరిచిన వార్తలు, ఇతర దేశనాయకుల శుభాకాంక్షలు వంటి వార్తలను ఉపాధ్యాయినులు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినులు రామవర్ధిని, ఉషారాణి,రమాదేవి, ఉపాధ్యాయులు బాలకృష్ణ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



వాహనాల రిజిస్ట్రేషన్లకూ ఆధార్

- నిబంధనలకు అనుగుణంగా చట్టాల్లో మార్పులు రవాణా మంత్రి మహేందర్‌రెడ్డి

హైదరాబాద్, ఆంధ్రప్రభ: వాహనాల రిజిస్ట్రేషన్, బదిలీల్లో ఆధార్ అనుసంధానం తప్పనిసరి చేయాలని రవాణాశాఖ మంత్రి డాక్టర్. పట్నం మహేందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. యాజమాన్య హక్కుల బదిలీ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ - చలాన్ తరహాలోనే రవాణాశాఖ వెబ్‌సైట్‌లో వాహనాల క్రయ, విక్రయాల వివరాలను పొందుపర్చాలని కోరారు. ఫైనాన్షియర్ల ఆగడాల నుండి అటోవాల రక్షణకు ఇప్పటికే చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. ఆర్టీఏ, పోలీసు అధికారులతో మంత్రి బుధవారం వాహన యజమాన్య హక్కుల బదిలీ పై సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి సునిల్ శర్మ, పోలీసు కమీషనర్ మహేందర్‌రెడ్డి, ట్రాఫిక్ డీసీపీ రంగనాథ్, రవిందర్, అశోక్, జేటీసీ పాండురంగనాయక్, రఘునాథ్, డిటిసి ప్రవీణ్‌రావు సమీక్షలో పాల్గొన్నారు. రాష్ట్రంలో 95 లక్షలకు పైగా వాహనాలు ఉన్నాయని అందులో రెండవ, మూడవ సారి అమ్మకాలు జరుగుతున్న వాటి యాజమాన్య హక్కులు మారడం లేదని అన్నారు. కొనుగోలుదారులు సహకరించని కారణంగా ఉత్పన్నమవుతున్న అంశాలపై వాహనదారుల్లో అవగాహన కలిగించవలసి ఉందని అధికారులకు సూచించారు. వాహనం కొనుగోలు చేసిన వారు



వెంటనే యాజమాన్య హక్కులను బదిలీ చేయించుకొనవలసి ఉంటుందన్నారు. యాజమాన్య హక్కులు బదిలీ చేయకుంటే బీమా వర్తించదని, ప్రమాదకారకులు ఒకరైతే, జరిమానా బాధ్యులు మరొకరవుతారని మంత్రి వివరించారు. ఆటోలు, లారీలు ఇతర సరకు రవాణా వాహనాలకు ఫైనాన్స్ ఇస్తున్న వారు దమన నీతికి పాల్పడి వాహనాలను లాక్కొని ఇతరులకు ఇస్తున్నారని, అధికారికంగా యాజమాన్య హక్కులను బదిలీ చేయడం లేదన్నారు. రోడ్డు భద్రత నిబంధనలు ఉల్లంఘించే వారికి వేసే పాయింట్లలోనూ ఇబ్బందులకు ఎదురవుతున్నాయ ని మంత్రి వివరించారు. ఇలాంటి ఇబ్బందులను అధిగమించే విధంగా చట్టాల్లో మార్పులు రావలసి ఉందని అభిప్రాయపడ్డారు. ఇక మీదట వాహనాల కొనుగోలు, అమ్మకాలు, రిజిస్ట్రేషన్, బదిలీలు ఆధార్ ఆధారంగా చేయాలని అధికారులకు సూచించారు. వాహనాల కొనుగోలుదారులు, అమ్మకందారులకు అవగాహన కలిగిం చడానికి ప్రత్యేక శిబిరాలు నిర్వహించాల న్నారు. వాహనం కొనుగోలు చేసినవారు, వాటిని విక్రయిం చిన వారు యాజమాన్య హక్కులను వెంటనే బదిలీ చేసుకొనవలసి ఉంటుందన్నారు. లేని పక్షంలో బీమా ఇబ్బందులు, రిజిస్ట్రేషన్, బదిలీ, జరిమానాలు పెరుగుతాయన్నారు. వాహన సమాచారం కోసం పోలీసులు అమలు పరుస్తున్న ఈ -చాలాన్‌లో వాహనాల కొనుగోలు, అమ్మకందా రుల ఫోన్ నెంబర్లతో పాటు అన్ని వివరాలు అందుబా టులో ఉన్న తరహాలోనే రవాణా శాఖ వెబ్ సైట్‌లో వాహనాలకు సంబంధించిన అన్ని వివరాలను తప్ప నిసరిగా పొందుపర్చాలని అధికారులకు సూచించా రు. ఆర్టీఏ రూపొందించిన ఎం- వ్యాలెట్‌ను 20 లక్షల మంది వినియోగిస్తున్నారని మంత్రి తెలిపారు. హైదరాబాద్‌లో రోడ్డు ప్రమాదాలు 33 శాతం తగ్గాయని 73 శాతం మరణాలు తక్కువగా నమోదయ్యాయన్నారు.

డిగ్రీ మూడో విడత సీట్ల కేటాయింపు

- 19,238 మంది దరఖాస్తు
- 19,060 మంది వెబ్ ఆప్షన్లు

హైదరాబాద్,ఆంధ్రప్రభ: డిగ్రీ మొదటి సంవత్సరంలో చేరడం కోసం మూడో విడతలో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు నేడు సీట్ల కేటాయింపు చేయనున్నారు. వాస్తవంగా మూడు విడతలో దరఖాస్తు చేసుకున్న వారికి సోమవారమే సీట్ల కేటాయింపు చేయాల్సి ఉంది. అయితే సీజీజీలో సాంకేతిక లోపాలు తలెత్తడంతో గత రెండు రోజులుగా సీట్ల కేటాయింపు జరగలేదు. దీంతో గురువారం సీట్ల కేటాయింపును చేయనున్నారు. మూడో విడతలో 20,416 మంది టోకెన్లు తీసుకోగా అందులో 19,447 మంది ఫీజు చెల్లించారు. వారిలో 19,238 మంది తమ దరఖాస్తులను అప్‌లోడ్ చేశారు. వాటిలో 19,060 మంది విద్యార్థులు తమ వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. వీరు కాకుండా ఇప్పటికే మొదటి, రెండో విడతలో సీట్లు పొందిన వారు కూడా వేరే కాలేజీలో సీటు కోసం వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. అందరికీ కలిపి గురువారం సీట్ల కేటాయింపును చేయనున్నారు.

కొత్త రాష్ట్రంలో మెరుగైన పాలన

- అధికారులకు వినూత్న శిక్షణ
- మెరుగైన పాలన దిశగా ఆన్‌లైన్ పాఠాలు
- 15 అంశాలతో డీఓపిటీ కార్యాచరణ
- దేశంలో పైలట్‌గా 6 రాష్ట్రాల్లో
- నేడు ఎంసీహెచ్ ఆర్డీలో ప్రారంభం

హైదరాబాద్, ఆంధ్రప్రభ : కొత్త రాష్ట్రం, అందులోనూ కొత్త జిల్లాల ఏర్పాటు...అటుపై అధికారుల కొరత వెరసి పాలనాపరమైన ఇబ్బందులు...వీటన్నింటినీ ధీటుగా అధిగమించి అద్భుతంగా పురోగమించేలా రాష్ట్ర ప్రభుత్వానికి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ చేయూత నిస్తోంది. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో పాలనాపరమైన విధానాల్లో అధికారులకు 15 రకాల విభిన్న రంగాల్లో అద్భుత శిక్షణనిచ్చేందుకు సిద్ధమవుతోంది. అయితే ఈ శిక్షణ గత శిక్షణా తరగతులకంటే ఎంతో భిన్నమైనదిగా చెప్పుకోవచ్చు. ఈ శిక్షణకు అధికారులు సంస్థ వద్దకు రావాల్సిన అవసరం లేకుండానే ఎక్కడి అధికారులు అక్కడే విధులు చేసుకుంటూ వీలైనప్పుడల్లా నైపుణ్యం పెంచుకునే వెసులుబాటు కల్పించడం దీని గొప్పతనం. ఇన్‌స్ట్రక్టర్, వేదిక లేకుండా కేవలం ఆన్‌లైన్‌లో లాగిన్ పాస్‌వర్డ్, యూజర్ ఐడీ, పాస్‌వర్డ్‌లతో ప్రజలతో నేరుగా సంబంధాలు నెరిపే ప్రతీ బాధ్యతాయుత ప్రభుత్వోద్యోగి ఈ శిక్షణను పొందాల్సి ఉంటుంది. ఈ శిక్షణకోసం కేంద్రం పైలెట్‌గా ఆరు రాష్ట్రలను ఎంపిక చేసింది. నేషనల్ ట్రైనింగ్ పాలసీలో భాగంగా రూపొందించిన సాంకేతిక శిక్షణకు ఎంపికైన రాష్ట్రాల్లో కిందిస్థాయి మొదలు అత్యున్నత స్థాయిలోని ఐఏఎస్ అధికారి వరకు ఈ శిక్షణను పొందాల్సి ఉంటుంది. డీఓపిటీ ఇ లెర్నింగ్ మాడ్యూల్ కార్యక్రమంలో భాగంగా హర్యాన, మహారాష్ట్ర, తమిళనాడు, అస్సాం, పశ్చిమ బెంగాల్, తెలంగాణ రాష్ట్రాలకు తొలి దశలో చోటు దక్కింది. ఈ శిక్షణా కార్యక్రమం మొత్తం సమయం 28 గంటలుగా ఉంది. ఇందులో 12 జనరిక్, 3 డొమైన్ స్పెసిఫిక్ మోడ్యూల్స్ ఉన్నాయి. ఈ విధానాలతో జిల్లా, మండల, డివిజన్ స్థాయిలలో అధికారులు అత్యున్నత ప్రమాణాలతో సర్వీస్ చేసేందుకు వీలు కలుగుతుంది. ఇందులో భాగంగా నైపుణ్య వృద్ధి, టైం మేనేజ్‌మెంట్, స్ట్రెస్ మేనేజ్‌మెంట్, టీం బిల్డింగ్, డెసిషన్ మేకింగ్, కమ్యూనికేషన్, ఆర్‌టీఐ తదితర 15 రకాల విధానాల్లో మెరుగైన శిక్షణను పొందుతారు. కేంద్ర ప్రభుత్వ డీఓపిటి దీనిని రూపకల్పన చేసింది. ఈ కోర్సును వెబ్‌సైట్‌లో పెట్టడం ద్వారా ఉద్యోగులకు మరింత నైపుణ్యం దిశగా సామర్థ్యం మెరుగు పడనుంది. లెర్నింగ్ రిసోర్స్ సెంటర్ రూపకల్పన చేసిన ఈ కార్యక్రమం ద్వారా పల్లె ప్రగతి, ప్రభుత్వ పాలన, పథకాల అమలు వంటివి మరింత మెరుగు పడనున్నాయి. ఈ కార్యక్రమాన్ని గురువారంనాడు ఆర్థిక సలహాదారు జీఆర్ రెడ్డి, సంస్థ డైరెక్టర్ జనరల్ బిపి ఆచార్య, డీఓపిటి జాయింట్ సెక్రటరీ దేవేష్ చతుర్వేది, డీఓపిటి డైరెక్టర్ వికె సింగ్, సీమా శ్రీవాత్సవ, బూసాని వెంకటేశ్వర్లు, ఐటీజీఎం, కార్యక్రమ నోడల్ అధికారి శ్రీదేవి తదితరులు ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు.

ట్రాఫిక్ రూల్స్... కాస్త ఊరట

(మొదటిపేజీ తరువాయి)

గుర్తించిన ఉల్లం ఘనలకే పాయింట్లు విధించాలనే కీలక నిర్ణయం తీసుకున్నారు. వాహనం నడిపిన వ్యక్తికి మాత్రమే పాయింట్లు విధించేందుకు సవరణలు ప్రతిపాదించారు. దాదాపు ఏడు రకాల ఉల్లంఘనలకు పాయింట్లను కుదించబోతున్నారు. రాంగ్ పార్కింగ్, ఆటో ఫైలెట్, ఓవర్‌లోడ్, జీబ్రాలైన్ క్రాసింగ్, బీమా, కాలుష్యం, అతి వేగానికి వేస్తున్న పాయింట్లను సవరించాలని నిర్ణయించారు. ట్రాఫిక్ ఉల్లంఘనలకు సంబంధించి అమలులోకి వచ్చిన పాయింట్ల విధానం పై సర్వత్రా నిరసన వ్యక్తం కావడంతో ఆర్టీఏ, పోలీసు అధికారులు సమీక్ష నిర్వహించారు. కొత్త నిబంధనలు అమలులోకి వచ్చిన తర్వాతి పరిస్థితులను పరిగణలోకి తీసుకొని ఉల్లంఘనలకు వేస్తున్న పాయింట్లతో వాహనదారులకు కొంత ఊరటకల్పించాలని భావించారు. మరీ తీవ్రమైన ఉల్లంఘనలు కాని వాటికి పాయింట్లను తగ్గించే విధంగా నిర్ణయం తీసుకున్నారు. సవరించిన విధానాన్ని త్వరలోనే అమలులోకి తేవాలని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటికే పాయింట్లు విధించిన వారికి వాటిని సడలించే వెసులబాటు కల్పించబోతున్నారు. హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ పరిధిలో ట్రాఫిక్ ఉల్లంఘనలకు సంబంధించి పాయింట్ల విధానం అమలులోకి వచ్చిన తర్వాత సామాన్య వానహదారులతో పాటుగా ఉన్నతాధికారులు కూడా అమలు విధానంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పరిస్థితిని సమీక్షించి వాహనదారులను ఇబ్బందులకు గురి చేయకుండా ఉల్లంఘనల పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. అన్ని వర్గాల అభిప్రాయం మేరకు పాయింట్ల విధానాన్ని సంబంధిత అధికారులు సమీక్షించారు. కఠినతరమైన విధానాల్లో వెసులుబాటు కల్పించారు. చిన్న పాటి ఉల్లంఘనలకే డ్రైవింగ్ లైసెన్సు రద్దు కాబడే తీరు సహేతుకంగా లేదని అధికారులు భావించి నిబంధనలను సడలించడం జరిగిందని ఆర్టీఏ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. అతివేగానికి మూడు పాయింట్ల విధానం అమలులో ఉంది. దాన్ని సడలించబోతున్నారు. బీమా లేని వాహనానికి విధించే రెండు పాయింట్లను ఒకటికి కుదించబోతున్నారు. సిగ్నల్ జంప్‌నకు విధించే రెండు పాయింట్లను ఒకటికి తగ్గించబోతున్నారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్‌కు విధించే రెండు పాయింట్లను ఒకటికి తగ్గించే అవకాశం ఉంది. లైసెన్స్ రద్దు విషయంలోో కూడా తొందరపాటుకు తావు లేని విధంగా చర్యలు తీసుకోబోతున్నారు. ట్రాఫిక్ ఉల్లంఘనలకు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు అనే నిర్ణయం పై కూడా పునరాలోచన చేయవలసి ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. నిబంధనల పరిధిలో వాహనాలు నడిపే విధంగా సౌకర్యాలు కల్పించడం, వాహనదారుల్లో పరివర్తన తీసుకురావడం అత్యంత ప్రధానం అని అధికారులు అభిప్రాయపడుతున్నారు. లైసెన్సులు రద్దు చేసుకుంటూ పోతే అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయనే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రాజీవ్‌కి పరిణతి లేదు: సీఐఏ

వాషింగ్టన్: మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీపై ఎనభైవ దశకంలో అమెరికా రహస్య గూఢచారసంస్థ -సిఐఏ తీవ్రమైన వ్యాఖ్యలు చేసింది. ఆ సంస్థ ఆనాడు రూపొందించిన నివేదిక ఇప్పుడు వెలుగు చూసింది. ఇందిరాగాంధీ తన అంగరక్షకుల కాల్పుల్లో నేలకొరగడానికి రెండేళ్ళ ముందు సిఐఏ రూపొందించిన నివేదికలో ఈ వ్యాఖ్యలు చేసింది. రాజీవ్‌గాంధీ ప్రజలతో సంబంధాలను మెరుగుపర్చుకోవడంలో ,ప్రజలను ఉత్తేజ పర్చడంలో విఫలమయ్యారని పేర్కొంది.1983 జనవరి 13న ఈ నివేదికను సిఐఏ సమర్పించింది. 1984 అక్టోబర్ 31వ తేదీన ఇందిర హత్యకు గురి కావడం,ఆమె స్థానే రాజీవ్ పగ్గాలు చేపట్టడం తెలిసిందే.రాజీవ్ అధికారాన్ని చేపట్టిన కొద్ది నెలలకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 400 స్థానాలు కైవసం చేసుకుంది.ఇందిర పదవీ కాలపరిమితి పూర్తి అయిన తర్వాత జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ బలహీనపడుతుందనీ,ఆమె వారసత్వాన్ని స్వీకరించే స్థాయి,శక్తి రాజీవ్‌కి లేవని 1983లో సమర్పించిన నివేదికలో సిఐఏ పేర్కొంది.

రిక్షాలోనే ప్రసవం



మీరట్: కాన్షీరావ రెసిడెన్షియల్ కాలనీకి చెందిన 28 ఏళ్ల మహిళ రిక్షాలో ప్రసవించింది. తన సోదరి పురిటి నొప్పులతో బాధ పడుతుండగా అంబులెన్స్‌కు సురేష్ సమాచారమిచ్చాడు. అంబులెన్స్ సిబ్బంది స్పందించకపోవడంతో ప్రైవేట్ వాహనంలో తీసుకెళ్లే ఆర్థిక స్థోమత లేక లాలాలజపతిరాయ్ మెడికల్ కాలేజి ఆస్పత్రికి రిక్షాలో తీసుకెళ్లాడు. వారు ఆస్పత్రికి వచ్చిన అరగంటకు కూడా ఆస్పత్రి సిబ్బంది పట్టించుకోకపోవడంతో రిక్షాలోనే ప్రసవించింది. అయితే ఈ ఘటనను మెడికల్ కాలేజి అధికారులు ఖండించారు. దీనిపై స్పందించిన ఆస్పత్రి సూపరింటెండ్ అజితా చౌదరి ప్రసూతి వార్డులోనే శిశువు జన్మించిందని తెలిపారు. రక్షా బంధన్ రోజున జన్మించిన కారణంగా శిశువుకు రక్ష అని పేరు పెట్టారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు దర్యాప్తు ప్రారంభించారు. ప్రస్తుతం తల్లీ, బిడ్డ క్షేమంగా ఉన్నారని వైద్యులు తెలిపారు.

ఎలాంటి సవాళ్ళకైనా సైన్యం సిద్ధం




- భారత బలగాలు అత్యంత శక్తిమంతం • 1962 యుద్ధం నుంచి పాఠాలు నేర్చుకున్నాం • రాజ్యసభలో అరుణ్ జైట్లీ స్పష్టం • డోక్లామ్ ఉద్రిక్తతపై చైనాకు హెచ్చరిక సంకేతం • క్విట్ ఇండియా ఉద్యమం 75వ వార్షికోత్సవ ప్రసంగంలో జైట్లీ

న్యూఢిల్లీ: దేశ రక్షణలో ఎలాంటి సవాళ్లైనా ఎదుర్కొనేందుకు భారత్ బలగాలు ధృఢంగా ఉన్నాయని కేంద్ర రక్షణ శాఖ మంత్రి అరుణ్‌జైట్లీ అన్నారు. సిక్కిం సరిహద్దులోని డోక్లామ్ ప్రాంతంలో రెండు నెలలుగా ఉద్రిక్తతలు నెలకొన్న తరుణంగా చైనాను పరోక్షంగా హెచ్చరించారు. 1962 చైనా యుద్ధం నుంచి భారత్ పాఠాలు నేర్చుకుందని ఆయన తెలిపారు. క్విట్ ఇండియా ఉద్యమం 75వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం రాజ్యసభలో ప్రత్యేక చర్చను అరుణ్ జైట్లీ ప్రారంభించారు. 1948లో పాకిస్థాన్ ఆక్రమించిన జమ్మూకశ్మీర్ ప్రాంతాలను తిరిగి స్వాధీనం చేసుకోవాలన్న బలమైన కోరిక భారత్ ప్రజల్లో ఉందని ఆయన అన్నారు. 1962తో పోల్చితే 1965,1971 యుద్ధాల్లో భారత్ సైన్యం మరింత శక్తిమంతగా తయారైందని అరుణ్ జైట్లీ కొనియాడారు. ఇప్పటికి పొరుగు దేశాల నుంచి భారత్ సవాళ్ళను ఎదుర్కొంటోందని ఆయన అన్నారు. క్విట్ ఇండియా ఉద్యమం 75వ వార్షికోత్సవం నేపథ్యంలో భారత్‌ను మరింత శక్తిమంతంగా , ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అరుణ్ జైట్లీ ఆకాక్షించారు. ఉగ్రవాదం, మావోయిజంతో దేశం అతి పెద్ద సవాళ్లను ఎదుర్కొంటోందని అన్నారు. అయితే దేశం, సరిహద్దులోని బలగాలు వీటిని సమర్థవంతంగా తిప్పి కొడుతున్నాయని ఆయన అన్నారు. రాజకీయం, మతం, ఉగ్రవాదం పేరుతో దేశంలో హింసకు ఎలాంటి తావులేదన్నారు.

డోక్లామ్ తీవ్రమైన అంశం కాదు

భారత్, చైనా మధ్య ఉద్రిక్తతలకు కారణమైన డోక్లామ్ అంత తీవ్రమైన అంశం కాదని టిబెట్‌కు చెందిన ఆధ్యాత్మిక గురువు దలైలామా అన్నారు. హిందీ చీనీ భాయ్ భాయ్ మాదిరిగా రెండు పొరుగు దేశాలు కలిసిమెలిసి ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఢిల్లీలోని ఎడిటర్స్ గిల్డ్ నిర్వహించిన కార్యక్రమంలో ప్రసంగించిన దలైలామా; ప్రచారం పరిస్థితులను సంక్లిష్టం చేస్తుందని అన్నారు. డోక్లామ్‌లో సాధారణ పరిస్థితులు నెలకొనాలని ఆయన ఆకాంక్షించారు.



దేనికీ భయపడం :ఆజాద్

రాజ్యసభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గులాం నబి ఆజాద్ బీజేపీపై మండి పడ్డారు. గుజరాత్ రాజ్యసభ ఎన్నిక కౌంటింగ్ సందర్భంగా మంగళవారం రాత్రి జరిగిన ఘటనలను ఆయన ప్రస్తావించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న, పాల్గొలేని పార్టీలను ఇంటర్‌నెట్‌లో సర్చ్ చేయవచ్చని ఆయన అన్నారు. దీనికి స్పందించిన సీపీఎం సభ్యుడు సీతారామ్ ఏచూరి ఇంటర్‌నెట్ పనిచేయడంలేదన్నారు. దేశం గొప్ప శక్తులను ఎదుర్కొందని, ఇలాంటి చిన్న విషయాలకు భయపడాల్సిన అవసరం లేదని ఆజాద్ అన్నారు. చరిత్ర నుంచి పాఠాలు నేర్చుకోవాలని, దాన్ని వక్రీకరించ కూడదని జేడీయూ నేత శరద్ పవార్ బీజేపీకి చురకలంటించారు.

8 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై వేటు

- రాజ్యసభ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌కు పాల్పడ్డారని బహిష్కరణ
- త్వరలో మరో ఆరుగురిపై?

గాంధీనగర్: ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ పాల్పడ్డారన్న ఆరోపణలతో ఎనిమిది మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై ఆ పార్టీ హైకమాండ్ బహిష్కరణ వేటేసింది. ఈ మేరకు కాంగ్రెస్ గుజరాత్ వ్యవహారాల బాధ్యులు, రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ బుధవారం పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగిన సీనియర్ నేత అహ్మద్ పటేల్ గెలిచిన కొద్ది గంటల తర్వాత ఈ నిర్ణయం వెలువడటం సర్వత్రా చర్చనీ యాంశమైంది. కాగా, బహిష్కరణకు గురైన వారిలో మాజీ ముఖ్యమంత్రి శంకర్‌సింగ్ వాగేలా కూడా ఉన్నారు. రాజ్యసభ ఎన్నిక సందర్భంగా వీరంతా పార్టీ ఆదేశాలను ఉల్లంఘించారని అశోక్ గెహ్లాట్ వ్యాఖ్యానించారు. ఇంకో ఆరుగురు ఎమ్మెల్యేలను త్వరలో సస్పెండ్ చేయనున్నట్లు ఆయన ప్రకటించారు.

పార్టీ బహిష్కరించిన శాసనసభ్యుల్లో... శంకర్‌సింగ్ వాగేలా, అతడి కుమారుడు మహేంద్రసిన్హా,రాఘవాజీ పటేల్, భోలా గహిల్, ధర్మేంద్ర జడేజా, పీకే రౌల్జీ, అమిత్ చౌదరి, కరణ్ పటేల్ తదితరులున్నారు. అధికార భారతీయ జనతా పార్టీ రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించేందుకు ఎన్నో ఎత్తుగడలు వేసిందని గెహ్లాట్ ఆరోపించారు.

కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన అహ్మద్ పటేల్ గెలుపుకు సహకరించిన ఎమ్మెల్యేలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ అభ్యర్థి బల్వంత్‌సింగ్ రాజ్‌పుత్‌పై ఆరు ఓట్ల తేడా అహ్మద్ పటేల్ గెలుపొందిన విషయం తెలిసిందే.

గోవా ఆర్ఆర్ఎస్ కార్యకర్తలు బీజేపీని వ్యతిరేకిస్తారట!

పనాజీ: భారతీయ జనతా పార్టీకి సైద్ధాంతిక గురువు ఆర్ఎస్ఎస్ అన్న విషయం అందరికీ తెలిసిందే. సాధారణంగా బీజేపీలోకి ఆర్ఎస్ఎస్ నుంచే నాయకులు సరఫరా అవుతారన్నది బహిరంగ రహస్యం. ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడీ, బీజేపీ అధ్యక్షుడు అమిత్ షా, పార్టీ సీనియర్ నాయకులు వెంకయ్య నాయుడు, అద్వానీ, మురళీ మనోహర్‌జోషీ తదితరులు ఆర్ఎస్ఎస్‌లో పాఠాలు నేర్చుకున్న వారేనని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అయితే, గోవాలో పరిస్థితి మాత్రం ఇందుకు భిన్నంగా ఉందంటున్నారు ఆ రాష్ట్ర ఆర్ఎస్ఎస్ శాఖ మాజీ అధ్యక్షుడు సుభాష్ వెలింగకర్. గోవాలో 95 శాతం సంఘీయులు ఆర్ఎస్ఎస్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని చెపుతున్నారు. వారంతా ఆర్ఎస్ఎస్‌కు బదులు గోవా సురక్షా మంచ్‌కు మద్దతు తెలియజేస్తున్నారన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందే ఆయన ఈ విషయాన్ని బహిరంగంగా వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. అప్పటి ముఖ్యమంత్రి లక్ష్మీకాంత్ పర్సేకర్ ప్రభుత్వ విధానాలపై కూడా ఆయన మాటల తుటాలు పేల్చారు. అటుతర్వాత, బీజేపీ నాయకత్వంతో వచ్చిన అభిప్రాయబేధాల కారణంగా ప్రత్యేక సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు.

పటేల్‌దే పైచేయి...



అహ్మదాబాద్: కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అహ్మద్ పటేల్ ను పెద్దల సభలో అడుగుపెట్టనీయకుండా బీజేపీ చేసిన ప్రయత్నాలన్నీ బెడిసికొట్టాయి. గుజరాత్ రాజ్యసభ ఎన్నికల్లో అహ్మద్ పటేల్ విజయ ఢంకా మోగించి..కమలనాథులకు కంటిమీద కునుకు లేకుండా చేశారు. మంగళవారం ఉదయం నుంచి అర్ధరాత్రి

- గుజరాత్ రాజ్యసభ ఎన్నికల్లో అనూహ్య విజయం
- బీజేపీ అగ్రనేతలకూ షాకిచ్చిన కాంగ్రెస్
- చివరి నిమిషంలో మారిన మేజిక్ ఫిగర్
- పటేల్‌కు కలిసొచ్చిన ఈసీ నిర్ణయం
- 2 స్థానాల్లో బీజేపీ, ఒక స్థానంలో కాంగ్రెస్ గెలుపు


దాటేంత వరకు నడిచిన హైడ్రామాలో పాత్రదారులు ఎవరైనప్పటికీ అంతిమవిజయం మాత్రం అహ్మద్ పటేల్‌ను వరించడం కాంగ్రెస్‌కు ఒకింత ఉత్సాహాన్నిచ్చింది. గుజరాత్ రాజ్యసభ ఎన్నికల్లో పటేల్ ను ఓడించేందుకు బీజేపీ చేసిన ప్రయత్నాలన్నీ విఫలమవడంతోరంగంలోకి దిగిన హేమా హేమీలు సైతం ఏం చేయలేక ఢిల్లీకి పయనమయ్యారు.

కాంగ్రెస్ పార్టీపై అంతిమ విజయం కోసం బీజేపీ నేతలు వేసిన ఆపరేషన్ ఆకర్ష్ మంత్రాన్ని హస్తం పార్టీ నేతలు తిప్పికొట్టడంతో కమల నాథులను చివరి క్షణాల్లో నిశ్చేష్టులయ్యారు. ఎన్నికల కమిషన్ కీలక నిర్ణయంతో ఇద్దరు కాంగ్రెస్ సభ్యుల ఓట్లు రద్దవడం పటేల్‌కు కలిసొచ్చింది. అంతకు ముందున్న 45 ఓట్ల మేజిక్ ఫిగర్ కాస్త 44 కు చేరడంతో పటేల్‌కు కాలం కలిసొచ్చింది. ఈ ఎన్నికల్లో అహ్మద్ పటేల్ 44 ఓట్లతో గెలుపొందగా..ఆయనకు ప్రత్యర్థిగా నిలిచిన బల్వంత్ సిన్హాకు 38 ఓట్లు వచ్చాయి. ఇక మొదటి నుంచి గెలుపుపై ధీమాగా ఉన్న బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా, కేంద్రమంత్రి స్మృతి ఇరానీలకు ఫలితాలుఅనుకున్నట్లుగా వచ్చాయి.ని ఈ ఇద్దరు నాయకులకు 46 ఓట్లు రావడంతో విజయం సులువైంది.

షా, ఇరానీలకు మోదీ శుభాకాంక్షలు

గుజరాత్ రాజ్యసభ ఎన్నికల్లో గెలుపొందిన బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షాకు, కేంద్రమంత్రి స్మృతి ఇరానీలకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ శుభాకాంక్షలు తెలిపారు. షా బీజేపీ ఫర్ ఇండియా అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని మోడీ కొనియాడారు. రాజ్యసభకు నూతనోత్సాహంతో వస్తున్న అమిత్ షా ఇక మీదట కూడా అన్ని అంశాలపై దూకుడుగా వ్యవహరించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. బీజేపీ జాతీయాధ్యక్షుడిగా మూడేళ్ల పూర్తి చేసుకున్న షా..పార్టీని విస్తృత పరచడంలో కీ రోల్ పోషించార న్నారు. రాజ్యసభకు మరోసారి ఎన్నికైన స్మృతి ఇరానీ కూడా మరింత ఉత్సాహంగా పనిచేయాలని ఆకాంక్షించారు.

బీజేపీని ఎదుర్కోవాలంటే వ్యూహం మారాలి



గుజరాత్ రాజ్యసభ ఎన్నికల్లో ఎదురైన అనుభవాలను 2019 సాధారణ ఎన్నికల్లో పాఠాలుగా స్వీకరించాలని జమ్ము కశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా విపక్షాలకు సూచించారు. 2019 ఎన్నికల్లో బీజేపీని ఎదుర్కోవాలంటే ఇప్పటి నుంచే వ్యూహాలకు పదును పెంచాలని సూచించారు. పెద్దల సభకు మరోసారి ఎన్నికైన పటేల్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఒమర్...మరోసారి ఇలాంటి పరిణామాలు ఎదురవ్వకుండా ప్రతిపక్షాలన్నీ ఇప్పటినుంచే ఏకతాటిపైకి వచ్చి వ్యూహాలు రచించాలని సూచించారు. ప్రతిపక్షాలన్నీ బీజేపీకి వ్యతిరేకంగా పోరాడాల్సిన సమయంలోనూ కొందరు కమల నాథుల గేమ్ ప్లాన్‌లో చిక్కుకోవ డంపై ఆందోళన వ్యక్తం చేశారు. గుజరాత్ రాజ్యసభ ఎన్నికల్లో అహ్మద్ పటేల్ ఓడించేందుకు ఐదుగురు సీనియర్ మంత్రులు రంగంలోకి దిగినప్పటికీ ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయం వారికి చెప్పుపెట్టులా మారిందన్నారు. లోపాలను సవరించుకుని ముందుకు కదిలినప్పుడే ప్రతిపక్షాలు 2019 ఎన్నికల్లో జయానికి దగ్గరౌతాయని తెలిపారు.

నితీష్‌కు అలా ఝులకిచ్చిన శరద్ యాదవ్



బీహార్ సీఎం నితీష్ కుమార్‌కు జేడీయూ నాయకుడు శరద్ యాదవ్ మరోసారి జలకిచ్చారు. బీహార్‌లో కాంగ్రెస్‌ను వీడి బీజేపీతో జతకట్టి మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నితీష్‌పై గుర్రుగా ఉన్న శరద్ యాదవ్..తాజాగా గుజరాత్ రాజ్యసభ ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ నేత అహ్మద్ పటేల్‌కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపి.. నితీష్ కు వ్యతిరేకంగా నడుచుకున్నారు. బీహార్‌లో కాంగ్రెస్ కు కటీఫ్ చెప్పి ..బీజేపీతో జతకట్టిన నితీష్..కమలనాథులతో దోస్తీకి ఆసక్తి చూపుతుంటే.. శరద్ యాదవ్ మాత్రం కాంగ్రెస్‌కు జై కొడుతున్నారు. అహ్మద్ పటేల్ విజయంలో కీలక భూమిక పోషించడంలోనూ శరద్ యాదవ్ ముమ్మర కసరత్తు చేశారని ప్రచారం జరుగుతోంది. దీంతో ఒకేపార్టీలోని ఇద్దరు కీలక నేతల వైరం మరోసారి బహిర్గతమైంది.

మాది 'బీజేపీ క్విట్ ఇండియా' నినాదం

- 2019లో బీజేపీని ఓడించడమే లక్ష్యం: మమత



కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో...2019 ఎన్నికల్లో బీజేపీ క్విట్ ఇండి యా అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రజల హక్కులను హరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి 2019 ఎన్నికల్లో ప్రజలు ధీటైన సమాధానమిస్తారని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని బీజేపీ ఖూనీ చేస్తోందని ఆరోపించిన ఆమె..ప్రభుత్వం లౌకిక వాదం ప్రమాదపుటంచున ఉందని ఆందోళనవ్యక్తం చేశారు. బీజేపీ దేశాన్ని విభజించేందుకు ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించిన మమత...ఆపార్టీ ప్రయత్నాలను తిప్పికొట్టేందుకు తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. బీజేపీ క్విట్ ఇండియా కోసం తమ పార్టీ ప్రతిపక్షాలతో కలిసి పనిచేస్తుందని మమత..ఈ విషయంలో ఎన్డీయేతర పార్టీలన్నింటినీ ఏకం చేస్తామన్నారు.
2019 ఎన్నికల్లో బీజేపీని ఓటించడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. బీజేపీ నాయకులు ఓవైపు ఆదివాసీలు,వెనకబడిన వర్గాల ప్రజలను హింసిస్తూనే మరోవైపు ఆయా వర్గాలకు మేలు చేస్తున్నట్లు ఫోటోలకు ఫోజులిస్తున్నారనిమమత విమర్శించారు.

ఇండియాలో యూకే సోలార్


- ఐదు గ్రామాల్లో సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు • 7 మిలియన్ పౌండ్లు మంజూరు



లండన్: భారతదేశంలోని ఐదు గ్రామాల్లో సోలార్ ఎనర్జీ ఉత్పత్తులను తయారు చేసేందుకు యూకే ప్రభుత్వం 7 మిలియన్‌ల పౌండ్లను మంజూరు చేసింది. వీటి తయారీకీ ఉపయోగించేప్రింటెండ్ ఫొటో ఓల్టాయిక్ కణాలు మరియు నూతన ఉత్పాదక ప్రక్రియలను అభివృద్ధి చేయడానికి సౌర ప్రాజెక్టును మంజూరు చేసింది. ఇవి భారతదేశంలోని ఐదు గ్రామాల్లో నిర్మించేందుకు యూకే ప్రభుత్వం నిధులను మంజూరు చేసింది. సాంకేతికపరిజ్ఞానంను ఉపయోగించి భవనాలను పవర్ స్టేషన్లుగా మార్చి సౌర శక్తిని పెంపొందించేందుకు దోహదపడుతుందని స్వాన్సీ యూనివర్శిటీ ప్రొఫెసర్ డేవ్ వార్నే తెలిపారు. సౌర ప్రాజెక్టు ద్వారా ఇంటిగ్రేటెడ్ సౌర ఫలకాలతో రూఫ్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి అవుతుందని యూనివర్శిటీ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్ బ్రూనెల్ మరియు ఇంపీరియల్ కాలేజీ లండన్‌లలో కన్సార్టియంలో భాగంగా ఇతర విశ్వ విద్యాలయాలున్నాయి.

చైనాతో వాణిజ్యాన్ని రద్దు చేయించగలరా?

- ఆర్ఎస్ఎస్‌కు ఒవైసీ సవాల్



హైదరాబాద్: చైనా ఉత్పాత్తులు నిషేధించాలని పిలుపునిచ్చిన ఆర్ఎస్ఎస్ నాయకుడు ఇంద్రేష్‌కుమార్ వ్యాఖ్యలకు హైదరాబాద్ ఎంపీ అసదద్దీన్ ఒవైసీ బుధవారం దీటుగా బదులిచ్చారు. ఇటువంటి వ్యాఖ్యలు ఆర్ఎస్ఎస్-బీజేపీ కపట నీతికి నిదర్శనమని విమర్శించారు. చైనా వస్తువుల నిషేధంపై ఆర్ఎస్ఎస్‌కు నిజంగా చిత్తశుద్ధి ఉంటే, కేంద్ర ప్రభుత్వానికి ఈ విషయంపై విజ్ఞప్తి చేయాలని సవాల్ విసిరారు. చైనాతో భారత్ పూర్తిగా వాణిజ్య ఒప్పందాలను రద్దు చేసుకోనే విధంగా సూచించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా చైనా వస్తువుల ఉత్పత్తికి సంబంధించిన అన్ని ఒప్పందాలను తక్షణమే రద్దు చేసుకోవాలని బీజేపీని డిమాండ్ చేశారు. చైనా దేశం నుంచి ఎన్నో స్మార్ట్‌ఫోన్‌లు దేశానికి దిగుమతి అవుతున్నాయని ఒవైసీ గుర్తు చేశారు. ఇరు దేశాల దౌత్య సంబంధాలపై బీజేపీ, ఆర్ఎస్ఎస్ నాయకులు రాజకీయం చేయాలని ప్రయత్నిస్తున్నారన్నారు. దేశంలో యుద్ధోన్మాద వాతావరణం నెలకొల్పి రాజకీయ లబ్ధి పొందేందుకు సంఘీయులు యత్నిస్తున్నారని ఆరోపిస్తున్నారు. డొక్లామ్ వద్ద చైనా బలగా లను ఉపసంహరించుకుంటామని ప్రకటించినప్పటికీ, భారత్ మాత్రం ఏ విధంగా స్పందించకపోవడం వెనక ఆంతర్యం ఏంటని ఒవైసీ ప్రశ్నించారు.

బీజేపీ ఎంపీ సన్వార్ లాల్ జాట్ కన్నుమూత

- ప్రధాని మోడీ, స్పీకర్ మహాజన్ సంతాపం



న్యూ ఢిల్లీ: అధికార భారతీయ జనతా పార్టీకి చెందిన పార్లమెంట్ సభ్యుడు, మాజీ కేంద్రమంత్రి సన్వార్ లాల్ జాట్ అకాల మరణానికి గురయ్యారు. ఈ విషయాన్ని బుధవారం మధ్యాహ్నం ఎయిమ్స్ వైద్యులు ప్రకటించారు. ఆయన అకాల మరణంపై ప్రధాని నరేంద్ర మోడీ సంతాపాన్ని ట్విట్టర్ ద్వారా వ్యక్తం చేశారు. బీజేపీకి జాట్ మృతి తీరని లోటని మోడీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. పార్టీ అభ్యున్నతి కోసం ఆయన ఎంతగానో కృషి చేసినట్లు ప్రధాని చెప్పారు. గత నెల రాజ్‌స్థాన్‌లో బీజేపీ అధ్యక్షుడు అమిత్ షా హాజరైన సమావేశంలో పాల్గొన్న సన్వార్ అస్వస్థతకు గురై ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. దీంతో, ఆయనను బీజేపీ శ్రేణులు స్థానిక ఆసుపత్రికి తరలించారు. అటు తర్వాత అక్కడి వైద్యుల సూచన మేరకు సన్వార్‌ను ఢిల్లీలోని ఎయిమ్స్‌కు తరలించి వెంటిలేటర్‌పై చికిత్స అందించారు. అయితే, బుధవారం మాత్రం ఆయనకు పలుమార్లు హర్ట్ ఎటాక్ రావడంతో రక్త సరఫర ఆగిపోయిందని వైద్యులు తెలిపారు. దీంతో సన్వార్ మృతి చెందారని వైద్యులు తెలిపారు. కాగా, నరేంద్ర మోడీ మంత్రివర్గం(2014-16)లో సన్వార్ జల వనరుల శాఖ మంత్రిగా విధులు నిర్వహించిన విషయం తెలిసిందే.

సన్వార్ మృతికి లోక్‌సభ సంతాపం

సిట్టింగ్ ఎంపీ సన్వార్ లాల్ జాట్ అకాల మరణానికి బుధవారం లోక్ సభ సంతాపం ప్రకటించింది. సన్వార్ మరణంతో తామెంతో మనోవేధనకు గురవుతున్నట్లు లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ సంతాప ప్రకటనను సభకు చదివి వినిపించారు. సన్వార్ ఆత్మకు శాంతి కలిగేందుకు సభ్యులంతా ఒక్క నిమిషం మౌనం పాటించి నివాళి అర్పించారు.

జమ్మూ కశ్మీర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

- తొమ్మిది మంది మృతి, ఆరుగురికి తీవ్ర గాయాలు



శ్రీనగర్: జమ్మూ కశ్మీర్ రోడ్లు మరోసారి రక్తమోడ్డాయి. మొన్నటి బస్సు ప్రమాదం ఘటన మరకముందే మరో టెంపో లోయలో పడింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... బుధాన్ నుంచి మహోర్ వెళుతున్న ప్రయాణికుల టెంపో అదుపుతప్పి లోయలో పడింది. ఈ ఘోర రోడ్డు ప్రమాదంలో తొమ్మిదిమంది అక్కడికక్కడే మృతి చెందారు. ఈ దుర్ఘటన బుధవారం రాష్ట్రంలోని రియాసీ జిల్లా జామ్‌సలాం గ్రామంలో చోటు చేసుకుందని స్థానిక అధికారులు పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే చుట్టపక్క గ్రామస్థులు సంఘటనాస్థలికి చేరుకొని పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన పోలీసులు సహాయక చర్యలు ముమ్మరంగా చేపట్టారు. ప్రమాదంలో ఏడుగురు అక్కడికక్కడే మృతి చెందగా, మిగతా ఇద్దరు మాత్రం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయారు. తీవ్రంగా గాయపడ్డ మరో ఆరుగురు ప్రయాణికులను ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కాగా, గత కొద్ది రోజుల క్రితం కూడా అమర్‌నాథ్ యాత్రికుల బస్సు లోయలో పడి ఆరుగురు మృతి చెందిన విషయం తెలిసిందే.

ఐటీబీపీ శిక్షణా కేంద్రంలో అక్షయ్



న్యూఢిల్లీ: సైనో - ఇండియా సరిహద్దు ప్రాంతం లోని ఐటీబీపీ శిక్షణా కేంద్రాన్ని నటుడు అక్షయకుమార్ మంగళవారం సందర్శించారు. పర్వత ప్రాంతాల్లో శిక్షణ పొందుతున్న ఆర్మీ బలగాలను కలుసుకున్నారు. వారు ఎదుర్కొంటున్న కష్టాలను, ఇత ర సమస్యలను గురించి అడిగి తెలుసు కున్నారు. అన్ని విధాలుగా మెరుగైన సహాయం చేయడానికి కావలసిన చర్యలు తీసుకొంటారని సీనియర్ ఐటీబీపీ అధికారి తెలిపారు. విధి నిర్వహణలో మరణించిన ఇండో-టిబిటెన్ ఫోర్స్ సిబ్బంది యొక్క ఆత్మకు ఏమాత్రం గౌరవం లభించడం లేదని నటుడు అక్షయ్ కుమార్ ట్విట్టర్‌లో పేర్కొన్నారు. సిబ్బంది ఉపయోగించే గాడ్జెట్లను, ఇతర పరికరాలను ప్రదర్శించి, పారామిలటరీపోస్టులను సందర్శించినట్లు తెలిపారు. ఐటీబీపీ డైరక్టర్ జనరల్ ఆర్కే పచండా, ఇతర సీనియర్ అధికారులు అధిక ఎత్తు ప్రాంతాలలో జరిగే హాని, పనితీరు గురించి అక్షయ్ కుమార్‌కు వివరించారు. విధి నిర్వహణలో మరణించిన సీఏఎస్ కుటుంబాలకు సాయం చేసేందుకు భారేత్కర్ పేరుతో భారత ప్రభుత్వం ఈ ఏడాది మొదట్లో కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ పోర్టల్‌ను ప్రారంభించారు.


ముగ్గురు ముష్కరులు హతం



శ్రీ నగర్: జమ్మూ కశ్మీర్‌కు సరిహద్దు ప్రాంతమైన పులా మా జిల్లాలోని గులాబ్ బాగ్‌లో భారత భద్రతా బలగాలు, తీవ్రవా దులకు మధ్య బుధవారం ఎదు రు కాల్పులు జరిగాయి. ఈ కా ల్పుల్లో ముగ్గురు ముష్కరులు మృత్యువాతపడ్డారు. ఇటీవల కాలంలో సైన్యంపై వ్యూహా త్మాకంగా దాడులు నిర్వహిస్తున్న తీవ్రవాదులను ఏరివేసే చర్యల్లో భాగంగా భద్రతా దళాలు బుధవారం తెల్లవారుజామున కూంబింగ్ ప్రారంభించాయి. కూంబింగ్ నిర్వహిస్తున్న భారత సైనికులపై ఒక్కసారిగా తీవ్రవాదులు కాల్పులు జరిపారు. కాగా, తీవ్రవాదుల కాల్పులను భద్రతా బలగాలు గట్టిగా తిప్పికొట్టాయి. ఈ కాల్పుల్లో ముగ్గురు తీవ్రవాదులు హతమైనట్లు సైన్యాధికారులు తెలిపారు. మిగిలిన ఉగ్రవాదులను ఏరివేసేందుకు సరిహద్దు ప్రాంతాలను మరింత అప్రమత్తంచేసినట్లు భారత సైన్యం పేర్కొంది. కాగా, ఇటీవల జరిగిన కాల్పుల్లో కూడా ముగ్గురు లష్కరే తొయిబా తీవ్రవాదులు మృతి చెందిన విషయం తెలిసిందే.

పాక్‌లో ఉగ్రదాడి

- నలుగురు సైనికులు మృతి



ఇస్లామాబాద్: పాకిస్తాన్‌లోని వాయువ్య గిరి జన ప్రాతంలో ఉగ్రవాదులు దాడి జరిపారు. ఈ ఘటనలో నలుగురు సైనికులు మరణించారు. ఖైబర్ పఖ్తునక్వా ప్రావెన్సీ ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఆత్మాహుతి దళాలు సైన్యం దుస్తుల్లో వచ్చి ఆర్మీ సిబ్బందిపై కాల్పులు జరిపారు. మేజర్ అలీ సల్మాన్ తో సహా నలుగురు మరణించినట్లు నిఘా వర్గాలు తెలిపాయి. ఆర్మీ సిబ్బంది కూడా కాల్పులు జరపడంతో తీవ్రవాది ఒకరు మరణించగా మరో అనుమానిత తీవ్రవాదిని అదుపులోకి తీసుకున్నారు. రాడ్ - ఉల్ - ఫసాద్‌లో భాగంగా ఈ దాడి జరిగింది. ఫిబ్రవరిలో పాకిస్తాన్ తీవ్రవాద నెట్ వర్క్ ను తొలగించేందుకు దీనిని ప్రారంభించారు.



'తెలుగు'.. మేలుకో..!

ప్రో కబడ్డీ.. గ్రామీణ ప్రాంతాల వారినే కాదు... నగర వాసుల్ని సైతం ఉర్రూతలూగిస్తోంది. కబడ్డీ అంటే తెలుగు వారి నాడి. అందుకే మన జట్టు 'తెలుగు టైటాన్స్' అయింది. కానీ ఐదో సీజన్లో ఇప్పటి వరకు సరైన ప్రదర్శన ఇవ్వని టైటాన్స్... తెలుగు వారిని తీవ్ర నిరాశకు గురి చేసింది. ఐదో సీజన్‌ను సొంతగడ్డపై విజయంతో ఆరంభించిన టైటాన్స్.. తర్వాత వరుసగా ఐదు పరాజయాలు చవిచూసి అభిమానుల్ని తీవ్ర నిరాశలో ముంచేసింది. టైటాన్స్‌ను గెలుపు పలకరించడం మాని వేసింది. లీగ్‌లోని తక్కిన 11 జట్లకు ఏమాత్రం తీసిపోని టైటాన్స్‌కే ఎందుకిలా జరుగుతుతోంది?

ఆంధ్రప్రభ క్రీడావిభాగం

టైటాన్స్ ఇప్పటివరకు అన్ని జట్ల కంటే ఎక్కువగా ఏడు మ్యాచ్‌లాడి కేవలం ఒకే విజయాన్ని నమోదు చేసింది. మంగళవారం బెంగళూరు బుల్స్‌తో పోరును కష్టం మీద డ్రా చేసుకోవగిలిగింది. హైదరాబాద్‌లో గతనెల 28న జరిగిన లీగ్ ఆరంభ పోరులో టైటాన్స్ 32-27 తేడాతో తమిళ తలైవాస్‌ను ఓడించింది. అనంతరం సొంతగడ్డపై వరుసగా 5 మ్యాచ్‌ల్లో ఓడి పరాభవ భారంతో రెండో దశ కోసం నాగ్‌పూర్ పయనమైంది. లీగ్ ఫార్మాట్ ప్రకారం 12 జట్లు ఏ, బీ గ్రూప్‌లుగా విడిపోయి తలపడుతున్నాయి. ప్రతి జట్టు లీగ్ దశలో 22 మ్యాచ్‌లాడుతుంది. తొలుత ఆయా గ్రూప్‌లోని ఒక్కో జట్టు మరో జట్టుతో మూడేసి మ్యాచ్‌లు చొప్పున 15 మ్యాచ్‌లలో తలపడుతుంది. తర్వాత ఇతర గ్రూపులోని జట్లతో 6 మ్యాచ్‌లాడుతుంది. చివరిగా ప్రతి జట్టు ఓ వైల్డ్‌కార్డ్ పోరులో తలపడుతుంది. లీగ్‌లో ఒక్కో గ్రూప్ నుంచి తొలి మూడు స్థానాలలో నిలిచిన జట్లు సూపర్ ప్లేఆఫ్స్‌లో టైటిల్ కోసం తలపడతాయి. లీగ్ దశలో విజయానికి ఐదు పాయింట్లు, డ్రాకు 3 పాయింట్లు, 7 అంతకంటే తక్కువ తేడాతో ఓడిన జట్టుకు ఒక పాయింటు కేటాయిస్తారు. బి గ్రూపులో ఉన్న తెలుగు టైటాన్స్ ఇప్పటివరకు 7 మ్యాచ్‌లలో ఒక గెలుపు, ఓ డ్రా, మూడు బోనస్‌లతో11 పాయింట్లు దక్కించుకుంది. టైటాన్స్ మూడు మ్యాచ్‌ల్లో 7 అంతకంటే తక్కువ స్కోంతో ఓటమి చవిచూసింది. మరి కాస్త పోరాట పటిమను ప్రదర్శించి వుంటే ఈ మ్యాచ్‌లలో టైటాన్స్ గెలుపును దక్కించుకోగలిగివుండేది.

కెప్టెన్‌పైనే భారం: తొలి పోరులో కొత్త జట్టు తమిళ తలైవాస్‌పై గెలవగానే టైటాన్స్‌కు ఈ సీజన్ నల్లేరుపై నడకే అనుకున్నారు అభిమానులు. కానీ తర్వాత పరిస్థితి ఒక్కసారిగా తారుమారైంది. వరుసగా ఐదు మ్యాచ్‌ల్లో ఓటమి చవిచూసింది. తెలుగు టైటాన్స్ ఓటమికి ప్రధాన కారణాలలో ఒకటి... కెప్టెన్ రాహుల్ చౌదరిపై ఎక్కువగా ఆధాపడివుండడం. ఊపిరితీసుకునే అవకాశం లేని షెడ్యూలు కూడా టైటాన్స్‌కు కలిసి రాలేదు. లీగ్‌లో ఇంతవరకు రాహుల్ 41 పాయింట్ల సాధించి అగ్రస్థానంలో ఉన్నాడు. తర్వాతి స్థానంలో టైటాన్స్‌కే చెందిన నీలేశ్ 27 పాయింట్లతో నిలవడం విశేషం.

లీగ్ దశలో 15 మ్యాచ్‌లలో ఇప్పటికే దాదాపు సగం ముగిసిపోయాయి. ఆరు మ్యాచ్‌లాడిన బి గ్రూప్‌లోని మరో దక్షిణాది జట్టు బెంగళూరు బుల్స్ ఖాతాలో 19 పాయింట్లు చేరిపోయాయి. ఇదే గ్రూప్‌లోని ఇతర జట్లు మనకంటే తక్కువ మ్యాచ్‌లాడి అధిక విజయాలతో ఎక్కువ పాయింట్లు జేబులో వేసుకున్నాయి. తెలుగు టైటాన్స్ తన తదుపరి పోరులో ఈనెల 12న యూపీ యోధాతో తలపడుతుంది. యోధా 3 మ్యాచ్‌లలో రెండు విజయాలతో 10 పాయింట్లు తన ఖాతాలో జమచేసుకుంది. గత పోరులో టైటాన్స్‌ను 31-18తో చిత్తు చేసి ఆ జట్టుతో పోరు తీవ్రంగా ఉండబోతుందన్న సంగతి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇప్పటికే దాదాపుగా అన్ని జట్ల చేతిలోనూ ఓడిన టైటాన్స్ ఆటగాళ్లు ఇప్పటికైనా కళ్లు తెరిచి సమష్టిగా రాణించి వరుస విజయాలను దక్కించుకోకుంటే తెలుగు జట్టు లీగ్ దశలోనే ఇంటిముఖం పట్టాల్సివస్తుంది.

విరాట్.. యంత్రమా

42 అంతర్జాతీయ మ్యాచ్‌లు... వాటిలో 18 టెస్టులు. ఇవి కాకుండా ఐపీఎల్ 10వ సీజన్లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు తరఫున 10 మ్యాచ్‌లు.. ఇవీ భారత జట్టు కెప్టెన్ విరాట్ కోహ్లి 2016 జులై నుంచి విశ్రాంతి అనేదే ఎరుగకుండా ఆడిన మ్యాచ్‌లు. నాడు వెస్టిండీస్ పర్యటనతో మొదలైన విరాట్ అవిశ్రాంత 'పరుగు'.. ప్రస్తుత లంక పర్యటన వరకు కొనసాగుతూనే ఉంది. ఈ కాలంలో భారత్ అన్ని ఫార్మాట్లలోనూ కలిపి ఆడిన 43 అంతర్జాతీయ మ్యాచ్‌లలో కేవలం ఒకే ఒక టెస్టుకు దూరమయ్యాడు. భుజం గాయం కారణంగా ధర్మశాలలో ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టులో అతను ఆడలేదు. లంక కొత్త స్టార్ కుశాల్ మెండిస్ (46) మాత్రమే కోహ్లి కంటే ఎక్కువ అంతర్జాతీయ మ్యాచ్‌లాడాడు. ఐతే అతను ఈ కాలంలో ఆడిన టెస్టులు 13 మాత్రమే.



లంక పర్యటన తర్వాత భారత జట్టుకు స్వదేశంలో తీరికలేని షెడ్యూలు ఉంది. సెప్టెంబరు-డిసెంబరు మధ్య కాలంలో టీమ్ఇండియా 3 టెస్టులు, 13 వన్డేలు, 11 టీ20లు ఆడుతుంది. అనంతరం జనవరిలో కోహ్లిసేన దక్షిణాఫ్రికా బయలుదేరుతుంది. భారత్ వచ్చే మూడు జట్లలో మొదటిదైన ఆసీస్‌తో సిరీస్‌లో కోహ్లికి విశ్రాంతిని ఎవరూ ఊహించరు. ఏ ఫార్మాటైనా స్వదేశంలో జరిగే సిరీస్‌లలో విరాట్‌కు విశ్రాంతి ఇస్తారనేది కల్ల.

ఇదే మంచి తరుణం: టెస్టుల్లో భారత్ చేతిలో చిత్తుగా ఓడి.. ప్రపంచకప్‌కు ఇంకా నేరుగా అర్హత సాధించని బలహీనమైన లంక జట్టుతో జరిగే వన్డే సిరీస్.. విరాట్ కోహ్లికి విశ్రాంతినిచ్చేం దుకు సరైన తరుణం. వన్డే సిరీస్, ఒకే ఒక టీ20 కోసం జట్టును ఎంపిక చేసేందుకు జాతీయ చీఫ్ సెలెక్టర్ ఎంఎస్‌కే ప్రసాద్ నేతృత్వంలోని కమిటీ ఒకట్రెండు రోజుల్లో సమావేశం కానుంది. కోహ్లికి విశ్రాంతినివ్వాలని సెలెక్టర్లు నిర్ణయిస్తే భారత జట్టుకు కొత్త కెప్టెన్‌ను చూస్తాం. గతంలో భారత్‌కు మూడు వన్డేల్లో నాయకత్వం వహించిన అజింక్య రహానే పగ్గాలు చేపట్టే అవకాశం ఉంది. ఐతే విండీస్‌లో గత నెల మ్యాన్ ఆఫ్ ద సిరీస్ అవార్డు దక్కినప్పటికీ వన్డేల్లో రహానే స్థానం సుస్థిరంగా లేదు. వన్డేల్లో చాలా కాలంగా కుదురుకోవడంతో పాటు ఐపీఎల్‌లో విజయవంతమైన కెప్టెన్‌గా పేరుతెచ్చుకున్న రోహిత్‌కు సెలెక్టర్లు సారథ్య బాధ్యతలు అప్పగించే అవకాశాన్ని కొట్టిపడేయలేం.

కోహ్లి.. సైబీరియా కొంగ

సైబీరియా కొంగ వలసలకు పెట్టింది పేరు. ఆ పక్షి తన జీవిత కాలంలో 78 వేల కిలోమీటర్లు ప్రయాణం చేస్తుంది. కానీ విరాట్ కోహ్లి గత ఏడాది జులైలో కరీబియన్ దీవులకు బయలుదేరిన నాటినుంచి లంక పర్యటన వరకు విమానాల్లో ప్రయాణించిన దూరం వింటే సంభ్రమాశ్చర్యాలకు గురి కావలసిందే. ఆ దూరం అక్షరాలా 89 వేల కిలోమీటర్లకు పైనే. అంటే ఈ లెక్క ప్రకారం అతను భూగోళాన్ని రెండుసార్లు చుట్టి వచ్చినట్లు. చంద్రుని వద్దకు చేరాలంటే 3.84 లక్షల కిలోమీటర్ల దూరం పయనించాలి. ఆ లెక్కన కోహ్లి ఆ దూరంలో నాలుగో వంతు పయనించినట్లే. సముద్రయానంలో విజయవంతంగా ప్రపంచాన్ని చుట్టివచ్చిన తొలి వ్యక్తి ఫెర్డినాండ్ మాజెలన్‌కు 69,800 కిలోమీటర్ల దూరాన్ని పూర్తిచేయడానికి మూడేళ్లు పట్టింది. కానీ విరాట్ మాత్రం ఏడాదిలోనే అంతకుమించి దూరం పయనించాడు.

డిప్యూటీ కలెక్టర్‌గా సింధు బాధ్యతలు



అమరావతి, ఆంధ్రప్రభ; ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి, ఒలంపిక్స్ రజత పతక విజేత పివి.సింధు డిప్యూటీ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. బుధవారం విజయవాడ సమీపంలోని గొల్లపూడి సిసిఎల్‌ఏ కార్యాలయంలో ఆ శాఖ అదనపు కార్యదర్శి జగన్నాధం సమక్షంలో విధుల్లో చేరారు. అనంతరం ఆమెను కృష్ణాజిల్లాకు కేటాయించారు. ఈ సందర్భంగా సిసిఎల్‌ఏ ఉద్యోగులు సింధుకు ఘన స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ డిప్యూటీ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తనకు ఇంత గౌరవ ప్రదమైన ఉద్యోగాన్ని ఇచ్చిన ముఖ్య మంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, కేసిఆర్‌లు తనకు ఎంతో మద్దతుగా నిలిచారన్నారు. రానున్న వరల్డ్ చాంపియన్ షిప్‌లో భాగంగా గోపిచంద్ అకాడమిలో ఖ ఠిన శిక్షణ పొందుతున్నానని ఈ టోర్నీలో తప్పనిసరిగా రాణించి విజయం సాధిస్తాననే ధీమాను పివి.సింధు వ్యక్తం చేశారు. అనంతరం పి.వి.సింధు కృష్ణా జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతంను కలిసి తన జాయినింగ్ రిపోర్టును ఇచ్చారు.

పీవీ సింధు సైనాలకు బై

న్యూఢిల్లీ: ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో తెలుగు తేజాలు పీవీ సింధు, సైనా నెహ్వాకు తొలి రౌండ్లో బై లభించింది. ఈ ఛాంపియన్‌షిప్ స్కాట్లాండ్‌లోని గ్లాస్గోలో ఈనెల 21న ఆరంభమవుతాయి. సింధు తన తొలి పోరులో (రెండో రౌండ్) కొరియాకు చెందిన కిమ్ హూ మిన్ లేదా ఈజిప్ట్ షట్లర్ హడియా హూస్నితో తలపడుతుంది. క్వార్టర్‌ఫైనల్లో చైనాకు చెందిన సున్ యును సింధు ఎదుర్కొనే అవకాశముంది. సైనా తన తొలి పోరులో సబ్రినా జాక్వెట్ (స్విస్), నటాలియా (ఉక్రెయిన్) మధ్య జరిగే పోరు విజేతతో తలపడుతుంది. ప్రిక్వార్టర్స్‌లో ఆమె కొరియా క్రీడాకారిణి రెండో సీడ్ సంగ్ జి హ్యూన్‌తో పోరాడే అవకాశముంది. పురుషుల సింగిల్స్‌లో సాయిప్రణీత్ హాంకాంగ్ షట్లర్ వీ నాన్‌తో తలపడతాడు.



400 మీ. స్వర్ణం వేడ్‌దే

ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్‌లో మంగళవారం రాత్రి 400 మీటర్ల పరుగును 43.98 సెకన్లలో పూర్తిచేసి స్వర్ణం గెలిచిన దక్షిణాఫ్రికా వేడ్ వాన్ నీకెర్క్ . వేడ్ గతంలో తానే నెలకొల్పిన ప్రపంచ రికార్డును (43.03 సె.) మాత్రం అందుకోలేకపోయాడు. స్టీవెన్ గార్డినర్ (బహమాస్), అబ్దెలెలా హరూన్ (ఖతార్) రజత, కాంస్యాలు గెలిచారు

బెంగాల్‌పై బెంగళూరు విజయం



నాగ్‌పూర్: ప్రో కబడ్డీ లీగ్ పోరులో బుధవారం బెంగుళూరు బుల్స్ 31-25 తేడాతో బెంగాల్ వారియర్స్‌పై జయకేతనం ఎగురవేసింది. ఈ బి గ్రూప్ పోరులో విజయంతో బెంగళూరు 19 పాయింట్లతో అగ్రస్థానానికి చేరింది. గత మ్యాచ్‌లో తెలుగు టైటాన్స్‌తో పోరును డ్రా చేసుకున్న బుల్స్ ఈ సారి ఉదాసీనతకు తావివ్వలేదు.

నెంబర్ వన్ ఘనత ఆ ఇద్దరిది: జడ్డూ

కొలంబో: కెప్టెన్ విరాట్ కోహ్లి, మాజీ సారథి ధోని వల్లే తాను ఐసీసీ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానానికి చేరుకోగలిగానని ఆల్‌రౌండర్ జడేజా అన్నాడు. బ్యాటింగ్ చేయగల తాను బౌలింగ్ కూడా చేయగలనన్న విశ్వాసాన్ని ధోనీ తనపై ఉంచగా, కోహ్లి తనకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చాడని చెప్పాడు.

జడేజా స్థానంలో అక్షర్

ఐసీసీ నిషేదానికి గురైన ఆల్‌రౌండర్ జడేజా స్థానాన్ని ఎడమచేతి వాటం స్పిన్నర్ అక్షర్ పటేల్ భర్తీ చేయబోతున్నాడు. ఆ మేరకు అతనికి భారత జట్టునుంచి పిలుపు వచ్చింది. లంకతో జరిగే మూడో టెస్టు కోసం అక్షర్ జట్టులో చేరతాడు. ఈ వ్యాచ్ శనివారం పల్లెకెలెలో ఆరంభమవుతుంది.

ధన బలం వల్లే టీమిండియాలో సుస్థిరత



కొలంబో: బీసీసీఐకున్న ధన బలం వల్లే భారత జట్టుకు సుస్థిరత ఏర్పడిందని లంక మాజీ కెప్టెన్ అరవింద డిసిల్వ అభిప్రాయపడ్డాడు. ఆర్థిక శక్తిగా ఎదిగిన బోర్డు ఐపీఎల్ కోసం ప్రపంచంలోని అత్యుత్తమ ఆటగాళ్లను తేగలుగు తోందని, దీనివల్ల భారత ఆట గాళ్లకు వారితో తలపడే అవకాశం కలుగుతోందని చెప్పాడు. బీసీసీఐ ధనబలం వల్లే బారత జట్టు అంతర్జాతీయ క్రికెట్‌లో విజయాలు సాధించగలుగుతోందని అన్నాడు. "ప్రపంచంలోని అత్యుత్తమ ఆటగాళ్లతో కలిసి ఆడే అవకాశం ఐపీఎల్ వల్ల భారత క్రికెటర్లకు కలగడంతో వారిలో విశ్వాసం ఇనుమడించింది. డబ్బు వల్లే విదేశీ ఆటగాళ్లను బోర్డు తేగలుగుతోంది. ఇది క్రికెట్‌కు, ఆటగాళ్లకు ఎంతో మంచిది" అని డిసిల్వ చెప్పాడు.

కోహ్లి, ధావన్ కంటే పుజారాలోనే నిలకడెక్కువ



న్యూఢిల్లీ: టెస్టుల్లో కెప్టెన్ విరాట్ కోహ్లి, ధావన్ కంటే చతేశ్వర్ పుజారాలోనే నిలకడ ఎక్కువని మాజీ ఓపెనర్ గౌతం గంభీర్ అన్నాడు. ఐతే ఒకే ఫార్మాట్లో ఆడడం వల్ల పుజారా కౌంటీల్లో ఆడగలుగుతున్నాడని.. అదే అతని నిలకడకు కారణం కావచ్చన్నాడు. "టెస్టు క్రికెట్‌కు మనం ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వబోం. వన్డేలు, టీ20లు ఆడతాం. అందుకే నిలకడ తక్కువగా ఉంటుంది. కానీ కేవలం టెస్టులు మాత్రమే ఆడే పుజారాలో ఆ ఫార్మాట్లో నిలకడ ఎక్కువగా ఉంది" అని గంభీర్ చెప్పాడు.

మా బోర్డు అధ్యక్షునిపై విచారణ జరపండి

● ఐసీసీకి రణతుంగ విన్నపం



కొలంబో: భారత్ చేతిలో తమ జట్టు ఘోరపరాజయానికి ఆటగాళ్లతో పాటు క్రికెట్ బోర్డు అధ్యక్షుడు కూడా కారణమని శ్రీలంక మాజీ కెప్టెన్ అర్జున రణతుంగ ఆరోపించాడు. తమ బోర్డు అధ్యక్షునిపై విచారణ జరిపించాలని కూడా అతను ఐసీసీని కోరాడు. అధ్యక్షుని జోక్యం వల్ల ఆటగాళ్లలో క్రమశిక్షణ లోపించిందని దుయ్యబట్టాడు.



ఏం చేస్తున్నారో చెప్పాల్సిందే

కామెంటేటర్లకు బీసీసీఐ నిబంధన

న్యూఢిల్లీ: సునీల్ గవాస్కర్, సౌరభ్ గంగూలీ తదితరులు ఇకపై బీసీసీఐ కామెంటేటర్లుగా ఒప్పందంపై సంతకాలు చేసేటపుడు తాము ఏ ఏ పదవుల్లో ఉన్నామో వెల్లడించాలని బోర్డు కొత్త నిబంధన పెట్టింది. వీరిద్దరు వివిధ పదవుల్లో ఉంటూనే కామెంటేటర్లుగా కొనసాగుతున్నారని బోర్డు సీఓఏ సభ్యుడు రామచంద్ర గుహ గతంలో ఆరోపించిన సంగతి తెలిసిందే. కామెంటేటర్లు ఇకపై తాము ఏ ఏ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారో వెల్లడించాల్సిందేనని బోర్డు అధికారి ఒకరు చెప్పారు. పురుష, మహిళా సీనియర్ క్రికెట్ జట్ల సెలెక్టర్లకు ఒక్కొక్కరికి రూ.15 లక్షలు చొప్పున ఇవ్వనున్నట్లు తెలిపారు. ఒలింపిక్స్‌లో భారత జట్టు ఆడడంపై, అజహర్ బకాయిల గురించి బోర్డు సర్వసభ్య సమావేశంలో చర్చిస్తారని సీఓఏ సభ్యురాలు డయానా ఎడుల్జీ తెలిపారు.

Printed & Published by MOOTHA GOUTAM on behalf of Andhra Prabha Publications Ltd., and printed at Andhra Prabha Publications Ltd., 13-6-445/a/b1, Konejeti Enclave, Mehdhipatnam, Hyderabad-500028. Published from Andhra Prabha Publications Ltd., 8-2-293/82/A/75, Plot No.75, Road No.9, Jubilee Hills, Hyderabad-500033. Phones: 23559940/41/42/45, Fax No.23558812. Editor: Y S R Sarma, Responsible for News selection under PRB ACT. RNI Regd.No.32178/1977.